తెలంగాణ కెరటం

TELANGANA KERATAM

తెలుగు దిన పత్రిక

TELUGU DAILY

కామారెడ్డి
సంపుటి: 2 సంచిక: 261

శుక్రవారం,
జూలై 26, 2024

పేజీలు: 8
వెల: రూ.3/-

PUBLISHED FROM HYDERABAD, NALGONDA, KARIMNAGAR, WARANGAL, KHAMMAM, VIJAYAWADA, VISHAKHAPATNAM, TIRUPATI

మా బడ్జెట్ రాష్ట్ర ప్రజల

కలల సాకారానికి ప్రతీక

- వాస్తవానికి దగ్గరగా పద్దును ప్రవేశ పెడుతున్నాం
- బడ్జెట్ ప్రతిపాదన సందర్భంగా డిప్యూటీ సీఎం భట
- రెవెన్యూ వ్యయం: రూ. 2, 20, 945 కోట్లు
- మూలధన వ్యయం: రూ.33,487 కోట్లు
- వ్యవసాయానికి : రూ.72,659 కోట్లు
- ఎస్‌సి సంక్షేమం: రూ.33,124 కోట్లు
- ఎస్‌టి సంక్షేమం: రూ.17056 కోట్లు
- బిసి సంక్షేమం: రూ.9200 కోట్లు
- హైదరాబాద్ నగర అభివృద్ధికి: రూ.10000 కోటు

శాసనసభలో ప్రవేశపెట్టనున్న 2024- 25 వార్షిక సంవత్సరం బడ్జెట్ ప్రతులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందజేసిన ఉపముఖ్యమంత్రి ఆర్థిక శాఖ మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు

హైదరాబాద్ :

తెలంగాణ ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క గురువారం అసెంబ్లీలో రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. తెలంగాణ పూర్తి స్థాయి బడ్జెట్ రూ. 2,91,191 కోట్లు. బడ్జెట్ ప్రసంగంలో భాగంగా రాష్ట్ర తలసరి ఆదాయం, అప్పులు, రెవెన్యూ వ్యయం, మూలధన వ్యయం వంటి వివరాలను వెల్లడించారు. అలాగే, బడ్జెట్‌లో ఏ పథకానికి ఎంత నిధులు కేటాయించారు.. ఈ శాఖకు ఎన్ని నిధులు కేటాయించారనే వివరాలను బడ్జెట్ ప్రసంగంలో వివరించారు ఆర్థిక మంత్రి భట్టి.

తెలంగాణ బడ్జెట్ 2024-25 పూర్తి వివరాలివే..

తెలంగాణ పూర్తిస్థాయి బడ్జెట్ : రూ.2,91,191 కోట్లు.
రెవెన్యూ వ్యయం - రూ.2,20,945 కోట్లు
మూలధన వ్యయం - రూ.33,487 కోట్లు
తెలంగాణ తలసరి ఆదాయం - రూ.3,47,299
తెలంగాణ ఏర్పాటు నాటికి అప్పు - రూ. 75,577 కోట్లు.
ఈ ఏడాది డిసెంబర్ నాటికి అప్పు - రూ. 6.71 లక్షల కోట్లు
వివిధ రంగాలకు కేటాయింపులు కోట్లలో..
వ్యవసాయం, అనుబంధ రంగాలకు- రూ. 72,659
హార్టికల్చర్ - రూ. 737
పశుసంవర్ధక శాఖ - రూ. 19,080
మహాలక్ష్మి ఉచిర రవాణా - రూ. 723
గృహజ్యోతి - రూ. 2,418
ప్రజాపంపిణీ వ్యవస్థ - రూ. 3,836
పంచాయతీ రాజ్ - రూ. 29,816
మహిళా శక్తి క్యాంటిన్ - రూ. 50
హైదరాబాద్ అభివృద్ధి- రూ. 10,000
జీహెచ్ఎంసీ - రూ. 3,000
హెచ్ఎండీఏ - రూ. 500
మెట్రో వాటర్ - రూ. 3,385
హైడ్రా - రూ. 200
ఏయిర్పోర్ట్‌కు మెట్రో - రూ. 100
ఓఆర్ఆర్ - రూ. 200
హైదరాబాద్ మెట్రో - రూ. 500
ఓల్డ్ సిటీ మెట్రో - రూ. 500
మూసీ అభివృద్ధి - రూ. 1,500
రీజినల్ రింగ్ రోడ్డు - రూ. 1,500
స్త్రీ, శిశు సంక్షేమం - రూ. 2,736
ఎస్సీ, ఎస్టీ సంక్షేమం - రూ. 17,000
మైనారిటీ సంక్షేమం - రూ. 3,000
బీసీ సంక్షేమం - రూ. 9,200
వైద్య ఆరోగ్యం - రూ. 11,468
విద్యుత్ - రూ. 16,410
అడవులు, పర్యావరణం - రూ. 1,064
ఐటి - రూ. 774
నీటి పారుదల - రూ. 22,301
విద్య - రూ. 21,292
హెూంశాఖ - రూ. 9,564
ఆర్ అండ్ బి - రూ. 5,790

ఉచిత పథకాల పేరిట

భావితరాలపై భారం మోపొద్దు..

- కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్ జూలై 25 : వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ఉచిత పథకాలపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. వివిధ వర్గాల ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేస్తున్న ఉచిత పథకాల్లో స్థిరత్వం తేవాల్సిన అవసరం ఉందని ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. ఉచిత పథకాల అమలుతో భవిష్యత్ తరాలపై భారం మోపవద్దని తెలిపారు. 'మీరు (రాజకీయ పార్టీలు) ప్రకటించే ఉచిత పథకాలను ఈనాడు సమర్థించుకోవచ్చు. కానీ ప్రజాభిప్రాయం ప్రకారం పన్నుచెల్లింపుదారులకు జవాబుదారీగా ఉండాలి. మీరు కొందరు వ్యక్తుల నుంచి పన్ను వసూలు చేసి మరికొందరికి ఇస్తున్నారు. ఉచిత పథకాలకు అర్హులై ఉండాలి' అని పార్లమెంటులో కేంద్ర బడ్జెట్ సమర్పించిన మరుసటి రోజు టైమ్స్ ఆఫ్ ఇండియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారు.ఏది ఏమైనా, ప్రభుత్వానికి వస్తున్న ఆదాయం నుంచి తాగునీరు, విద్యుత్, ప్రాథమిక ఆరోగ్యం, విద్యారంగాలకు సరిపడా నిధులు కేటాయించాలని నిర్మలా సీతారామన్ తెలిపారు.

ప్రభుత్వం ఇచ్చే ఉచిత పథకాల నుంచి ఎవరైనా లబ్ధి పొందొచ్చు, కానీ ఇతర పన్ను చెల్లింపు దారులపై ప్రతికూల ప్రభావం ఏర్పడకుండా ప్రభుత్వం బాధ్యత వహించాలన్నారు. నగదు బదిలీ పథకం, ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తదితర ఐదు హామీలతో గతేడాది కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్న సంగతిని ఆమె గుర్తుచేశారు.

'కర్ణాటకలో ఏం జరుగుతుందో చూడండి. అభివృద్ధి పనులు చేపట్టేందుకు నిధుల్లేవని చెప్పకుండా ఎన్నికల హామీలను తప్పనిసరిగా గౌరవించాలి' అని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించి, పురుషులపై బస్సు ప్రయాణ చార్జీలు రెట్టింపు చేయడం వల్ల కుటుంబాలపైనే భారం పడుతుందని నిర్మలా సీతారామన్ గుర్తు చేశారు. ఉచిత పథకాలపై నిజాయితీతో కూడిన చర్చ జరుగాలన్నారు. 'ఉచితాలపై మీరు నిజాయితీగా చర్చ పెట్టండి. మీరు ఇచ్చే ఉచిత పథకం ఆమోద యోగ్యం కాదని అంత తేలిక్కాదు. నేను అమలు చేసే సంక్షేమ పథకాన్ని సమర్థించుకోవాలి' అని పేర్కొన్నారు. సుప్రీంకోర్టుతోపాటు వివిధ విధాన నిర్ణేతలు తరుచుగా ఉచిత పథకాలు, సంక్షేమ పథకాల మధ్య తేడాలు చెప్పడం చాలా కష్టం అని చెబుతున్నారు.

ప్రతిపక్ష నేత కేసిఆర్ కు కనువిప్పు కలిగే బడ్జెట్

-ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునే బడ్జెట్

- రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.

హైదరాబాద్: ఏ ప్రజలు అయితే కాంగ్రెస్ పార్టీ విధానాలను విశ్వసించి అధికారం అప్పగించారో ఆ ప్రజల నమ్మకాన్ని చురగొనే విధంగా, వారి విశ్వాసాన్ని నిలబెట్టుకునే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్తిస్థాయిలో తొలిసారి ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ ఉంది. ప్రజాపాలనకు అద్దం పట్టేలా బడ్జెట్ ఉంది. ఈ రాష్ట్ర ప్రజలు ఏదైతే కావాలని కోరుకున్నారో ఏదైతే ఆశించారో వారి అభిలాషకు అనుగుణంగా వాటన్నిటిని సంతృప్తి పరచుకుంటూ ఎవరు ప్రవేశపెట్టనటువంటి అమలు పరచలేనటువంటి పథకాలను ఈ ప్రభుత్వం చొరవ తీసుకొని అమలుపరుస్తుంది. మా ముఖ్యమంత్రి గారు మా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రకటించిన హామీలను ముఖ్యంగా ఆరు గ్యారెంటీలను అమలు చేసే విధంగా బడ్జెట్ రూపొందించి నిధులు కేటాయించడం జరిగింది. బడ్జెట్ ను చీల్చి చెండాడుతామని ప్రతిపక్ష నేత కేసిఆర్ చేసిన వ్యాఖ్యలను మంత్రి శ్రీనివాస్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ బడ్జెట్ గతపది సంవత్సరాలు ఈ రాష్ట్రాన్ని పాలించిన కేసిఆర్ కు ఒక కనువిప్పు. తొలిసారి అసెంబ్లీ సమావేశాలకు హాజరు అయిన ప్రతిపక్ష నేత కేసిఆర్ ఈ బడ్జెట్ ను విమర్శించడానికి కూడా ఏమి లేదు. మొదటిసారి వచ్చారు కాబట్టి, ఏదో ఒకటి మాట్లాడాలని తన సహజ ధోరణిలో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరం. ఈ రాష్ట్రాన్ని వారు ఆర్థికంగా ఎంతో చిన్నాభిన్నం చేసి, తెలంగాణ సమాజం కోలుకోలేని దెబ్బ తీశారు. ముఖ్యమంత్రిగా చీల్చి చెండాడి ఆర్థిక వ్యవస్థను సర్వనాశనం చేశారని ఎద్దేవా చేశారు. ఇప్పుడు మళ్లీ అదే ధోరణిలో మాట్లాడడంలో ఆంతర్యం ఏమిటి అని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలు ఎనిమిది నెలల క్రితమే చీల్చి చెండాడి ప్రతిపక్షంలో కూర్చోబెట్టారు. ఎన్నో అన్యాయాలతో అక్రమాలతో అవినీతితో ఖాళీ ఖజానాను మా ప్రభుత్వానికి అప్పగించారు. ఎంతో సమర్థవంతంగా ప్రజాభిష్టానికి అనుగుణంగా ప్రతిపక్షంలోని కొంతమంది పెద్దలు నోరు మెదపడానికి కూడా రాని విధంగా బడ్జెట్ ను ప్రవేశ పెడితే ఇటువంటి ప్రజారంజక బడ్జెట్ ను చీల్చి చెండాడుతారా అని ప్రశించారు.

సచివాలయంలో ఘనంగా బోనాల పండగ

- హాజరైన మంత్రులు పొన్నం, కొండా సురేఖ, సి.ఎస్ శాంతి కుమారి

హైదరాబాద్, జూలై 25 : డా.బీఆర్ అంబేద్కర్ తెలంగాణా సచివాలయంలో బోనాల పండగ అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ బోనాల ఉత్సవాల సందర్భంగా సచివాలయంలోని నల్ల పోచమ్మ కు రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి లు పూజలు నిర్వహించారు. నల్ల పోచమ్మ అమ్మవారికి మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ , సీ.ఎస్ శాంతి కుమారి బోనం సమర్పించారు . సచివాలయంలోని నల్ల పోచమ్మ దేవస్థానం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ బోనాల పండగలో సచివాలయంలోని అధికారుల స్థాయి నుండి అన్ని స్థాయిల సిబ్బంది అత్యంత ఉత్సాహంగా పాల్గొన్నారు. డప్పు విన్యాసాలు, పోతరాజుల ప్రదర్శనల మధ్య పెద్ద ఎత్తున నిర్వహించిన ఊరేగింపులో పలు కళారూపాలకు చెందిన కళాకారులు పాల్గొన్నారు. వీరితోపాటు, నగరంలోని పలు పాఠశాలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు శ్రీనివాస రావు, మహిళా ఉపాధ్యక్షులు ఉమా నాగలక్ష్మి, చంద్రకళ, ప్రధాన కార్యదర్శి జయహరి గౌడ్, రామ్ సింగ్, యోగానంద్,జీ.ఎల్.ఎన్ రాజు తదితరులు హాజరయ్యారు.

రాష్ట్ర బడ్జెట్లో పై మండిపడ్డ "డా.శిల్పా రెడ్డి"

- రాష్ట్ర బడ్జెట్లో మహిళలకు జరిగిన అన్యాయం పై మండిపడ్డ తెలంగాణ రాష్ట్ర బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు "డా.శిల్పా రెడ్డి"

హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు అసెంబ్లీలో ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ "అబద్ధాల పుట్ట"18 ఏండ్లు నిండిన అమ్మాయిలకు ఉచితంగా స్కూటీలేవి ? రూ. 5 లక్షల విద్యాభరోసా కార్డు అన్నరు ఆ సంగతేంది? రాష్ట్రంలోని ప్రతీ మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్ అంటిరి మరి వాటి ప్రతిపాదనలేవి? నిధులెక్కడ? మహిళలకు ప్రతి నెలా రూ. 2,500 సాయం చేస్తామని చెప్పిన మీరు బడ్జెట్ లో నిధులెందుకు కేటాయించలేదు? పింఛనుదారులకు నెలకు రూ. 4,000 పింఛను అని ఎన్నికల ముందు చెప్పిన్రు బడ్జెట్ లో ఆ ఊసేలేదు.. ఎన్నికల మేనిఫెస్టోలో, వివిధ సందర్భాల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన గ్యారంటీలను ఈ ఏడాదైనా నెరవేరుస్తారని ఆశించిన ప్రజలకు మొండి చేయే చూపిన్రు. అంతన్నారు. ఇంతన్నారు.

. ఏవో అంకెలు6 చూపించి, జనానికి గొప్పగా చూపించారుబడ్జెట్ తో గతి తప్పి ప్రగతి మునకేయడమే తప్ప ఏం కనపడ్తలేదు.. అంగడికి పోయి గొంగడి తెచ్చినట్లు ప్రగతి తెచ్చే బడ్జెట్ ప్రకటిస్తామని అసెంబ్లీలో తెలంగాణ ప్రజలపై మరో గాడిద గుడ్డు మోపించ్రు.. రాష్ట్ర ఆదాయానికి కేటాయింపులకు ఖర్చులకు పొంతనలేదు బడ్జెట్ పేరుతో చేస్తున్న అంకెల గారడివి జనం చూసి నవ్వుకుంటున్నారు. బట్టి మాటలన్నీ శుష్క వాగ్దానాలు శూన్య హస్తాలే ఏమో అంకెలు పేరు జనానికి గొప్పగా చూపిస్తామని రీతిలో అసెంబ్లీలో సినిమా చూపించిండ్రు తప్ప ఒరిగింది ఏమి లేదుముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కేంద్ర ప్రభుత్వ పెద్దలను విమర్శించడం అధికారం కోసం వేరే పార్టీ ఎమ్మెల్యేలను లాక్కోవడం బుడిబుక్క మాటలు మాట్లాడడం తప్పా తెలంగాణ ప్రజల క్షేమం తెలంగాణ అభివృద్ధి కోసం ఆలోచించే విధానం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలో ఏమాత్రం లేదు అని అనిపిస్తుంది

పంతులమ్మ అవతారమెత్తిన ద్రౌపది ముర్ము

న్యూఢిల్లీ: రాష్ట్రపతి పదవిలో ఉన్నా ఉపాధ్యాయ వృత్తిపై ద్రౌపది ముర్ముకు మక్కువ తగ్గలేదు. ఆమె ఒకప్పుడు 199497 మధ్య కాలంలో రాయ్‌రంగ్‌పూర్ లోని శ్రీ అరబిందో ఇంటిగ్రెల్ ఎడ్యుకేషన్ సెంటర్‌లో గౌరవ అసిస్టెంట్ టీచర్‌గా వ్యవహరించారు. తాను రాష్ట్రపతి పదవీ బాధ్యతలు చేపట్టి గురువారం నాటికి రెండేళ్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా ఆమె ప్రెసిడెంట్ ఎస్టేట్ లోని డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ కేంద్రీయ విద్యాలయ పాఠశాలకు వెళ్లి తొమ్మిదో తరగతి విద్యార్థులకు పాఠాలు బోధించడం ప్రత్యేకంగా ఆకట్టుకుంది. సాక్షాత్తు రాష్ట్రపతియే వచ్చి తమకు పాఠాలు చెప్పడం విద్యార్థులకు చక్కని అనుభూతిని కలిగించింది. మొదట ఆమె విద్యార్థులను వారి పేర్లతో సహా వారి వ్యక్తిగత లక్ష్యాలు, అభిరుచులు అడిగి తెలుసుకున్నారు. గ్లోబల్ వార్మింగ్‌పై బోధించి పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యతను వివరించారు.

వీలైనన్ని మొక్కలు నాటితే పర్యావరణ మార్పు ప్రభావం మనపై ఉండబోదని సూచించారు. ఏక్ పేడ్ మా కే నామ్ (అమ్మ పేరుతో ఒక మొక్క నాటండి) అని ప్రధాని మోడీ సూచించడాన్ని ఈ సందర్భంగా పిల్లలకు గుర్తు చేశారు. ప్రతి విద్యార్థి తమ పుట్టిన రోజునాడు మొక్క నాటాలని సూచించారు. ఒడిశా ఆదివాసీకి చెందిన ద్రౌపది ముర్ము రాష్ట్రపతిగా 2022 జులై 25న ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రపతిగా అత్యున్నత పదవిని పొందిన తొలి ఆదివాసీగా ఆమె చరిత్రకెక్కారు. రాష్ట్రపతి కాకముందు ఝార?ండ్ గవర్నర్‌గా ద్రౌపదీ ముర్ము బాధ్యతలు నిర్వహించారు.

ప్రతిపక్ష నేత హెూదాలో అసెంబ్లీకి హాజరయిన కెసిఆర్

హైదరాబాద్ జూలై 25 :మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నేడు అసెంబ్లీకి వచ్చారు. ప్రతిపక్ష నేత హెూదాలో ఆయన హాజరయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆయన అసెంబ్లీకి రావడం ఇదే తొలిసారి. దాదాపు ఏడు నెలల తర్వాత ఆయన అసెంబ్లీలో కాలు పెట్టారు. ఆయన అధికారం కోల్పోయాక అసెంబ్లీకి రావడం ఇదే మొదటిసారి. రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టిన నేపథ్యంలో ఆయన అసెంబ్లీకి రావడం ప్రత్యేకతను సంతరించుకుంది.

ఆయన కాసేపు తన ఛాంబర్ లో ఎంఎల్ఏలతో మాటామంతీ నెరిపారు. ప్రతిపక్షంగా ఎలా మాట్లాడాలి అన్న వ్యూహాన్ని వారికి తెలిపారు. ఆయన ప్రతిపక్ష నాయకుడిగా అసెంబ్లీలో కూర్చున్నారు.

జిల్లా కలెక్టర్ చైర్మన్ ఆదిలాబాద్ జిల్లా కి నమస్కరించి వ్రాయునది



PROCEEDINGS OF THE STATE PROJECT DIRECTOR (SCHOOL EDUCATION DEPARTMENT), SAMAGRASHIKSHA, TELANGANA, HYD.

Present:: Dr. Mallaiah Battu M.A.,Ph.D.

Rc.No.526/SS/T9/KGBV/2020 Date:22-03-2024

Sub: Samagra Shiksha – KGBVs – Filling up of vacant posts of Non- Teaching staff in KGBVs on Outsourcing basis – Deviation of the instructions – Fixing the responsibility for recovery of Rs.15,08,690/- – Reg.

Ref: Lr.Rc.No.B6/B2/2458/KGBV/2018 dt: 03.02.2021 of District Educational Officers & Ex-Officio Project Officer, Samagra Shiksha, Kumurambheem Asifabad District.

&&&

The Regional Joint Director, School Education Warangal is informed that the DEO & EO DPO SS Kumurambheem Asifabad district has engaged (23) non-teaching staff in KGBVs on outsourcing basis through the Sri Sai Youth Outsourcing Agency, Kumurambheem instead of contract basis by deviating the procedure stipulated in Commissioner School Education & Ex-Officio State Project Director Proc.Rc.No.2458/SSA/T9/KGBV/2017, dt:25.07.2019 and he has requested to sanction an amount of Rs.15,08,690/- (Rupees Fifteen Lakhs Eight Thousand Six Hundred and Ninety only) towards payment to the outsourcing employees for the working period, i.e., (6) month from August, 2019 to January, 2020 vide his letter Lr.No.B6/B2/2458/KGBV/2018, Dated:27.01.2020

In the above context, instructions were issued to the DEO & EO DPO SS Kumurambheem Asifabad District vide this office Proc.Rc.No.526/SS/T9/ KGBV/2020, Dt:09.11.2020 to identify and fix up responsibility for the above irregularities noticed in engaging the services of Non-Teaching Staff in KGBVs through outsourcing agency. Further, directed to recover an amount of Rs.15,08,690/- from the persons responsible and terminate the services of the individuals who were engaged vide Proc.Rc.No.B2/2458/ KGBV/2018, Dated:27.07.2019 of the DEO & EO DPO SS Kumurambheem Asifabad District and submit compliance to this office.

In this regard, the DEO & EO DPO SS Kumurambheem Asifabad District vide his Lr.Rc.No.B6/B2/2458/KGBV/2018 dt: 03.02.2021 informed that as per orders of the State Project Director dated.09.11.2020, the services of non-teaching staff engaged through Sri Sai Youth Outsourcing Agency was terminated vide his Lr.Rc.No.B6/B2/2458/KGBV/2018 dt:12.11.2020. Further he has informed that, on verification of connected available records, the connected file was processed during the tenure of following officers and requested to



issue appropriate orders to recover an amount of Rs.15,08,690/- (Rupees Fifteen Lakhs Eight thousand Six Hundred and Ninety only) from the persons responsible to avoid further complications.

1. Sri. B. Bixapathi, District Educational Officer
2. Sri Tushar Sarkar, Sr.Asst & I/c Supdt.
3. Sri.Nripen Sikdar, Section Incharge
4. Sri M. Jaganmohanrao, Section Incharge
5. Sri.P Shankarao, Section Incharge

In view of the above, the Regional Joint Director, School Education Warangal is requested to enquire in the matter and furnish a detailed report on the following

- Engaging non-teaching staff in KGBVs in Kumurambheem Asifabad district on outsourcing basis through outsourcing agency instead of contract basis in deviation of the instructions issued vide State Project Directors orders Proc.Rc.No.2458/SSA/T9/KGBV/2017, dt:25.07.2019
- The persons responsible for the above said irregularities and their major of involvement while engaging services of non-teaching staff in KGBVs through outsourcing agency.
- Whether an amount of Rs.15,08,690/- (Rupees Fifteen Lakhs Eight thousand Six Hundred and Ninety only) was paid towards honorarium to the non-teaching staff of KGBVs engaged through Sri Sai Youth Association (SSYA) out sourcing Agency, Asifabad.

Encl: As above.

State Project Director

To
The Regional Joint Director, School Education Warangal.

తెలంగాణ కెరటం స్టేట్ బ్యూరో జూలై 25: ఆర్యా ! మనవి ఏమనగా నేను అనగా నోముల రాజేందర్ గౌడ్ యస్/o రమేష్ గౌడ్ , ఆర్/o మందమర్రి ,మంచిర్యాల జిల్లా నివాసిని ,ఆదిలాబాద్ జిల్లా ఎం ప్యానల్ లో శ్రీ సాయి యూత్ ఔట్సోర్సింగ్ (ఎస్ ఎస్ వై ఎ)ఏజెన్సీ సమగార శిక్ష-కేజీబీవీఎస్ 2021 లో 15,08,690/- పదిహేను లక్షల ఎనిమిది వేల ఆరు వందల తొంభై రూపాయలు అదనంగా తీసుకొని చీట్ చేసింది , ఎల్ ఆర్ సి నంబర్.బి 6/బి 2//2458/ కేజీబీవీ/2018 తేదీ:03.02.2021 ఆర్ సి నంబర్.526/ఎస్ ఎస్/టీ 9/ కేజీబీవీ/2020 తేదీ:22-03-2024 ,కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని టీవీ విపి లో 5 % కమిషన్ తీసుకొని సుమారు 70 లక్షల వరకు చీట్ చేసారు గతంలో అధికారులు రికవరీ కోసం నోటీసు లు ఇచ్చిన తిరిగి చెల్లించకుండా కొనసాగుతున్నారు , నోటీస్ నోటీస్ నంబర్: ఎ/ఓయస్ /18/2023, తేదీ:09.08.2023 డిస్టిక్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ కొమురం భీం ఆసిఫాబాద్ డిస్ట్రిక్ట్ .ఆదిలాబాద్ జిల్లాలోనూ ఎంప్లాయిస్ కు సంబంధించి ఈఎస్ఐ , ఈపీఎఫ్ ఓ సక్రమంగా చెల్లించడం లేదు.కావున జిల్లాలో జరిగే ఎం ప్యానల్ లో శ్రీ సాయి యూత్ ఔట్సోర్సింగ్ (ఎస్ ఎస్ వై ఎ)ఏజెన్సీ కి అవకాశం కల్పించకుండా బ్లాక్ లిస్ట్ లో పెట్టాలని కోరుతున్నాను .

జర్నలిజాన్ని ప్రజలు విశ్వసించాలి

తెలంగాణ కెరటం రంగారెడ్డి జిల్లా (జులై 25)షాద్ నగర్ మీడియాపై ఉన్న అపోహలు తొలగిపోవాలి షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్" సూచన మీడియా విలువలు దిగజార్చేలా ఉండకూడదు వివాదాలకు స్వస్తి చెప్పడం శుభ పరిణామం జర్నలిజం అంటే పదిమందికి ఉపయోగపడే రీతిలో ఉండాలే తప్ప ప్రజలకు ఇబ్బందులు సృష్టించే ఆయుధం కారాదని, జర్నలిస్టు తన విలువలను కాపాడుకుంటూ ఇతరులకు విలువ తెచ్చే ప్రయత్నాన్ని చేయాలని.. సమాజంలో స్వార్థ ప్రయోజనాల కోసం మీడియా విలువలు దిగజార్చే ప్రయత్నం ఎవరూ చేయకూడదని రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హితవు పలికారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రింట్ మీడియా సమావేశానికి పలువురు స్థానిక మీడియా ప్రతినిధులు హాజరయ్యారు. నూతనంగా ఎన్నుకున్న మెయిన్ స్ట్రీమ్ మీడియా కమిటీకి నూతన అధ్యక్షుడు సత్యనారాయణకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఇష్టా గోష్టిగా మీడియా ప్రతినిధులతో కాసేపు ముచ్చటించారు. జర్నలిజం ఎంతో గొప్ప ఆయుధమని దానిని సరిగ్గా వాడకపోతే సమాజానికి నష్టమని ఎమ్మెల్యే శంకర్ స్పష్టం చేశారు. నియోజకవర్గంలో గతంలో మీడియా అంటే ఓ రెస్పెక్ట్ ఉండేదని, కానీ మారుతున్న కాలానుగుణంగా మీడియాలో కొందరి ప్రవర్తన వల్ల విలువలు దిగజార్చే విధంగా కొందరు ప్రవర్తించడం జరిగిందని, దీనిని ఆసరా చేసుకొని ఎంతోమంది రాజకీయ నాయకులు కూడా తమ పబ్బం గడుపుకున్నారని చెప్పారు. మీడియాలో తగాదాలు, వివాదాలు, కేసులతో గతం ఎంతో భయంకరంగా ఉండేదని ఇప్పుడు భిన్న పరిస్థితుల మధ్య స్థానిక ప్రింట్ మీడియా జర్నలిస్టులు నూతన ఒరవడికి శ్రీకారం చుట్టడం సంతోషించదగ్గ పరిణామం అని అన్నారు. సమాజంలో అన్ని వర్గాలు సంతోషంతో ఉండాలని, అనవసర వివాదాలు తగువులు మంచివి కావని సూచించారు. జర్నలిజానికి విశ్వాసాలు ప్రధానమని.. విశ్వాసం పోయాక ఎంత చేసినా అది గాడిలో పడదని అన్నారు. గత స్మృతులు మరిచిపోయి అందరూ హాయిగా ఉండాలని తప్పు ఒప్పులు తెలుసుకొని పశ్చాతాపంతో ముందుకు సాగిన వారే నిజమైన వ్యక్తిత్వం గల వారని ఎమ్మెల్యే అన్నారు. జర్నలిస్టులను ప్రలోభాలకు గురి చేయడం వారి మధ్య రాజకీయ నాయకులు తగవులు సృష్టించడం వాటి ద్వారా తమ పబ్బం గడుపుకోవడం లాంటివి తాను ప్రోత్సహించబోనని ఎమ్మెల్యే అన్నారు. జర్నలిజం నిఖార్సుగా ఉండాలని ఎవరిని తప్పు చేసినా ప్రజలకు సమాచారం అందించాలని చెప్పారు. గతంలో ఎంతో మంది జర్నలిస్టులు తప్పుడు కేసుల వల్ల వారి కుటుంబాలు ఎంతో మానసిక క్షోభకు గురయ్యాయని, అన్ని విధాలుగా వారు నష్టపోయారని ఎమ్మెల్యే సానుభూతి వ్యక్తం చేశారు. గతం గతః అని కొత్త జీవితాన్ని ప్రారంభించి సరికొత్త మలుపుకు దిక్సూచి కావాలని అన్నారు. మీడియాకు ప్రభుత్వం అండ ఉంటుందని వారికి ఏ కష్టం వచ్చినా తాను ముందుండి తీర్చుతానని చెప్పారు. మీడియా సమస్యలు తనకు మొత్తం తెలుసని వాటిపై ఎలా స్పందించాలో కూడా తనకు తెలుసని పేర్కొన్నారు. మీడియా కూడా ప్రజల విశ్వాసాన్ని చూరగొనాలని చెప్పారు. సమాజంలో నాలుగో స్తంభంగా ఉన్న మీడియా విలువలను కాపాడడానికి జర్నలిస్టు కంకణ బద్ధులై ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో తనకున్న కొన్ని చేదు అనుభవాలను కూడా నెమరు వేసుకున్నారు. ఒకప్పుడు మీడియా అంటే ఈ ప్రాంతానికి ఎంతో గొప్ప పేరు ఉండేదని ఆ పరిస్థితి దిగజారిపోయిందని రాష్ట్ర వ్యాప్తంగా మీడియాకు ఎవరో చేసిన వ్యవహారాల వల్ల చెడ్డ పేరు వచ్చిందని ఈ సందర్భంగా ఇష్టాగోష్టిలో ఎమ్మెల్యే మనసు విప్పి స్పష్టం చేశారు..

కార్మిక నగర్ చెరువులో మహిళ మృతదేహం లభ్యం

కాప్రా / జవహర్ నగర్, జూలై 25 (తెలంగాణ కెరటం) కాప్రా మండలం కార్మిక నగర్ చెరువులో మహిళ మృతదేహం లభ్యం అయినట్లు సీఐ నాగరాజు తెలిపారు. స్టేషన్ హౌస్ ఆఫీసర్ తెలిపిన వివరాల ప్రకారం మృతురాలు బుడప నాగమ్మ భర్త రంగస్వామి (45) బోయ కులం కు చెందినవారుగా తెలిపారు. స్థానికంగా దమ్మాయిగూడ కార్మిక నగర్ లో నివాసముంటున్నట్లు పేర్కొన్నారు. మృతురాలికి ఆధ్యాత్మిక చింతన రిత్యా ఒక్కోసారి తన మీదికి దేవుడు వచ్చినట్లు ప్రవర్తిస్తుందని కుటుంబ సభ్యులు తెలిపారు. తరచుగా తను దేవాలయముకు సందర్శించి వచ్చేవారని కానీ జులై 25 వ రోజున తను ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు చుట్టుపక్కల వెతికినా కూడా ఎలాంటి సమాచారం అందలేదని, జూలై 25న సుమారు 9 గంటల ప్రాంతంలో కార్మిక నగర్ చెరువులో మహిళ శవం లభించడంతో అది బుడప నాగమ్మ గా గుర్తించారని తెలిపారు. దీనిపై గుడుప నరసింహ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ నాగరాజు తెలిపారు.

పరవళ్ళు తొక్కుతున్న లెండి వాగు

తెలంగాణ కెరీటం పిట్లం ప్రతినిధి జులై 25 కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలం గోజే గావ్ గ్రామ వద్ద గల బ్రిడ్జి పైనుండి లెండి వాగు ఉధృతంగా ప్రవహిస్తుందని గ్రామస్తులు తెలిపారు. మహారాష్ట్రలో గత మూడు రోజుల నుండి భారీ వర్షాలు కురవడంతో వరద నీరు భారీగా ప్రవహిస్తుంది. మండలంలోని తడి ఇప్పటిక వద్ద గల బ్రిడ్జిపై నుండి వరద నీరు ప్రవహిస్తుందని ఆ గ్రామ ప్రజలు పేర్కొన్నారు. గురువారం సాయంత్రం అకస్మాత్తుగా వరద ఉధృతి పెరిగిందని ఆయా గ్రామాల ప్రజలు పేర్కొన్నారు.

గిరిజన బిడ్డపట్ల మానవత్వం చాటుకున్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు: డాక్టర్. పీటర్ నాయక్ లకావత్

తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా ప్రతినిధి 25 వివరాల్లోకి వెళ్ళితే సాధించి, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలం గోనేనాయక్ తండాకు చెందిన విద్యార్థిని బాదావత్ మధులత అనే విద్యార్థిని జేఈఈలో ర్యాంకు ద్వారా పాట్నా ఐఐటీలో సీటు సాధించి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆమెకు ప్రజా ప్రభుత్వం అండగా నిలిచింది. ఈ నేపథ్యంలో 'ఐఐటీకి వెళ్లలేక....మేకల కాపరిగా' అనే శీర్షికతో వార్తాపత్రికల్లో వచ్చిన కథనంపై స్పందించిన ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు ఆ పేదింటి చదువులతల్లికి తక్షణమే సహాయం అందించాల్సిందిగా అధికారులను జరిగింది.

సీఎం ఆదేశాల మేరకు గిరిజన శాఖ అధికారులు విద్యార్థిని మధులత వివరాలు తెలుసుకొని మాట్లాడి, వారి కుటుంబాన్ని బుధవారం హైదరాబాద్ కు తీసుకువచ్చారు. సచివాలయంలో గిరిజన శాఖ కార్యదర్శి శరత్ ద్వారా విద్యార్థిని మధులతకు రూ 1,51,831 చెక్కును అందజేశారని తెలుసుకున్న ప్రపంచ మానవ హక్కుల పరిరక్షణ సమితి డాక్టరేట్ అవార్డు గ్రహీత పీటర్ నాయక్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ %ఌ% ఫౌండర్ మరియు నేషనల్ నింబుల్ హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ సీనియర్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ పీటర్ నాయక్ లకావత్, తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ అనుముల రేవంత్ రెడ్డి,కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ క్రమములో డాక్టర్ పీటర్ నాయక్ మాట్లాడుతూ, ఇదే తరహాలో ఆణిముత్యంల అన్ని తెలివితేటలు ఉండియుకూడా కేవలం ఆర్థిక సహాయంలేక ఎందరో గిరిజన యువతీ యువకులు తెలంగాణ రాష్ట్రములో బాధపడుతున్న అభాగ్యులు ఎందరో ఉన్నారు. కాబట్టి తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు తమ ప్రభుత్వంలో అణగారిన నిరుపేద విద్యార్థులపట్ల ప్రత్యేకంగా దృష్టి సారించాలని డాక్టర్ పీటర్ నాయక్ లకావత్ సూచించారు.అనంతరం షెడ్యూల్ ట్రైబల్ కో-ఆపరేటివ్ ఫైనాన్షియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ట్రైకార్) చైర్మన్ తేజావత్ బెల్లయ్య నాయక్, మరియు గిరిజన శాఖ అధికారులకు డాక్టర్ పీటర్ నాయక్ ధన్యవాదములు తెలిపారు...

మున్సిపల్ సమస్యలపైన కౌన్సిలర్ కు మెమొరండం భారతీయ జనతా పార్టీ నాయకులు

తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 25 పరిగి మున్సిపల్ పరిధిలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు పరిగి లోని పలు కాలనీలలో మురికి నీరు చేరి దుర్వాసన వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.ఈ వర్షాభావం వల్ల ప్రజలు అనారోగ్యానికి గురయ్యే అవకాశాలు ఉన్నాయి కాబట్టి దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని. అదేవిధంగా పలు కాలనీలా రోడ్లు అస్తవ్యస్తంగా మారడంతో వాహనదారులు పాదచారులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు కాబట్టి వెంటనే ఆ యొక్క రోడ్ల మరమ్మతులు కూడా చేపట్టాలని పరిగి భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పై మున్సిపల్ కమిషనర్ కి మెమోరండం ఇవ్వడం జరిగింది గమనిక పరిగి మునిసిపాలిటీ కి ఎన్ని నిధులు వచ్చినా అభివృద్ధికి మాత్రం నోచుకోవడం లేదు...

రాష్ట్రంలో ఐటీ రంగాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన గొప్ప నాయకుడు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కల్వకుంట్ల తారక రామారావు

తెలంగాణ కెరటం రంగారెడ్డి జిల్లా షాద్నగర్ (జూలై 25)షాద్ నగర్ లో ఘనంగా జూలై 24 జరిగిన మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ తెలంగాణ రాష్ట్రాన్ని ఐటి రంగంలో అభివృద్ధి పథంలో నడిపించిన గొప్ప నాయకుడు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కల్వకుంట్ల తారక రామారావు అని మాజీ ఎమ్మెల్యే ఆంజయ్య యాదవ్ అన్నారు.

పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలల్లో ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులతో కలిసి కేకను కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం మొక్కలు నాటి నీళ్ళు పోశారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించడం జరిగిందని కొనియాడారు. షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు. అదే విధంగా కొత్తూర్ కస్తూర్బా బాలికల పాఠశాలలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటడం జరిగింది. షాద్ నగర్ బై పాస్ లో గల ఎఫ్.సి.యన్ అనాథ ఆశ్రమంలో బీఆర్ఎస్ ఎన్.ఆర్.ఐ నాయకులు పొట్టి శ్రీనివాస్ ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు పాల్గొన్నారు.

ప్రమాద రహిత వారోత్సవాలు

ప్రమాద రహిత వారోత్సవాలు
ప్రమాద రహిత వారోత్సవాలు

తెలంగాణ కెరటం రంగారెడ్డి జిల్లా, షాద్నగర్ (జూలై 25) షాద్నగర్ డిపోలో ప్రమాద రహిత వారోత్సవాలు కార్యక్రమం జరిగింది. తేదీ 24 జులై 2024 నుండి 30 జులై 20 24 వరకు ఈ కార్యక్రమాలు నిర్వహించబడతాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా షాద్నగర్ పట్టణ ట్రాఫిక్ సిఐ గారిని పిలవడం జరిగింది.ట్రాఫిక్ సిఐ చంద్రశేఖర్ గారు డ్రైవర్లకు ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమం డిపో మేనేజర్ ఉష గారి అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమంలో డిఐ అర్జున్ కుమార్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్,ఎస్ ఎం అలీ,సూపర్వైజర్లు గ్యారేజీ సూపర్వైజర్లు సిబ్బంది డ్రైవర్లు కండక్టర్లు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మిద్దె మీద విరాజిల్లుతున్న పచ్చదనం

తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి కమిషనర్ ప్రసన్న రాణి పట్టణంలోని ప్రముఖ దంత వైద్య నిపుణులు డాక్టర్ స్వామి ఇంటి మిద్దెపై పెంచుతున్న మిద్దె తోటను సందర్శించారు. మిద్దె మీద వచ్చదనం విరాజిల్లుతున్నట్లుందన్నారు. ఉద్యానవనాలను నేలపై కాక భవనాలపై, ఇళ్ళ పైకప్పు పై పెంచే విధానమే మిద్దె తోట అని దీన్నే టెర్రేస్ గార్డెన్ లేదా డాబా ఉద్యాన వనం అని కూడా అంటారని ఈ విధానంలో సాధారణంగా పూల మొక్కలను, పంటలను పెంచుతారన్నారు.ఒక వైపు దంత వైద్యుడిగా సమయం దొరకనప్పటికీ స్వచ్ఛ బడిలో స్వచ్ఛందంగా మొక్కలను పెంచడం మరియు ఇంటి మిద్దె పైన మొక్కలను పెంచడం పట్ల కమిషనర్ వారిని అభినందించారు. నాణ్యమైన , ఆరోగ్యకరమైన కూరగాయలు, పండ్ల మొక్కలకు ఎటువంటి రసాయన ఎరువులు వాడకుండా మంచి ఫలసాయాన్ని పొందొచ్చన్నారు. మిద్దె పై సుమారు 250 కి పైగా పూలు,పండ్ల మొక్కలు,కాకర,ఉసిరి,కేశవర్ధిని,మహబలోం, ఏకబిల్వం గంధ కర్పూరం వంటి ఇతర రకం మొక్కలను పెంచడం బాగుందన్నారు. అంతేకాకుండా వినూత్న రకమైన కుండీలను ఏర్పాటు చేసి అందులో మొక్కలను పెంచటం మరియు ఇంట్లో వెలువడే తడి చెత్త ద్వారా ఎరువును ఇంట్లోనే తయారు చేయటం తయారైన ఎరువును మిద్దె తోటలోని మొక్కలకు వాడటాన్ని అభినందించారు. మిద్దె తోటను సందర్శించడం వలన మమ్మల్ని కూడా ఎంకరేజ్ చేసినట్టుందని కమిషనర్ సందర్శించడం పట్ల డాక్టర్ స్వామి హర్షం వ్యక్తం చేశారు. కమిషనర్ వెంట మాధవి (సానిటరీ ఇన్స్పెక్టర్) పాల్గొన్నారు.

రాష్ట్ర బడ్జెట్ లో విద్యారంగానికి 7.31% నిధులు కేటాయించడం సిగ్గుచేటు

- ఏఐఎస్బి రాష్ట్ర కార్యదర్శి పుల్లని వేణు

తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి జులై 25: తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలలో ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ 2.91,159 లో విద్యా రంగానికి 21,292 (7.31%) కోట్లు మాత్రమే నిధులు కేటాయించడాన్ని అఖిల భారత విద్యార్థి బ్లాక్ ఏఐఎస్బి గా ఖండిస్తున్నాం అని రాష్ట్ర కార్యదర్శి పుల్లని వేణు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్లో 30% నిధులు కేటాయించాలని ఇప్పటికే విద్యార్థులతో కలిసి మంత్రులకు, ఎమ్మెల్యేలకు ఎన్ని వినతి పత్రాలు ఇచ్చిన వాటిని పట్టించుకోకుండా విద్యారంగానికి తక్కువ నిధులు కేటాయించడం సిగ్గుచేటన్నారు. రాష్ట్రంలో ఉన్న అన్ని యూనివర్సిటీలకు కలిపి వాటి అభివృద్ధి పేరిట కేటాయించిన 500 కోట్లు ఏ మూలకు సరిపోతాయో సీఎం రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఇలానే వ్యవహరిస్తే విద్యార్థి నిరుద్యోగులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోకపోతే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజాప్రతినిధులను ఎక్కడికక్కడ అడ్డుకుంటామని స్పష్టం చేశారు. తక్షణమే రాష్ట్ర బడ్జెట్ ను సవరించి విద్యకు 30% నిధులు కేటాయించాలని వేణు డిమాండ్ చేశారు.

కళాశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలి.

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఎండి సయ్యద్.

తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి, (జూలై 25): నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఎస్ఎఫ్ఐ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు ఎండి సయ్యద్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాలలో నెలకొన్న సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ వేలకు బస్సులు నడవడం లేదని, వసతి గృహాల్లో సమస్యలు ఉన్నాయని, కళాశాలలో విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం పథకం ఏర్పాటు చేయాలని, జూనియర్ కళాశాల విద్యార్థులకు హాస్టల్ కల్పించాలని పలు డిమాండ్లను ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు తెచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కళాశాల విద్యార్థులకు హాస్టల్ కల్పించాలని, అదేవిధంగా జూనియర్ కళాశాల ఎస్ఎఫ్ఐ కమిటీని వేయడం జరిగిందని, విద్యార్థుల సమస్యలపై ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాడుతూ ముందంజలో ఉందని వారు అన్నారు.

అచ్చంపేట పట్టణంలోని ఏడో వార్డు పరిధిలో గల మహేంద్ర నగర్ లో పారిశుద్ధ్యం కొరవడింది.

– అభివృద్ధికి నోచుకొని మహేంద్ర నగర్.

తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూలై 25): నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని మహేంద్ర నగర్ కాలనీ ఏడవ వార్డులో పేదల నివసిస్తున్న కాలనీలో పారిశుధ్యం కురవడి నానా ఇబ్బందులు పడుతున్నారని గురువారం సిపిఎం నేతలు కాలనీని సందర్శించి కాలనీవాసుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీలో సమస్యలను పరిష్కరించాలంటూ సిపిఎం పార్టీ డిమాండ్ చేసింది. సిపిఐ ఎం పార్టీ ఆధ్వర్యంలో అచ్చంపేట పట్టణంలోని మహేంద్ర నగర్ కాలనీ ఏడవ వార్డు చిలుక శాస్త్రం వీధి లో ఉన్న సమస్యలను పరిష్కారం చేయాలని సిపిఎం బృందం అధికారులకు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎస్ మల్లేష్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వర్ధన్ సైదులు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో కూడా స్థానికంగా ఉన్న మున్సిపల్ చైర్మన్ ఏడో వార్డు కౌన్సిలర్ దృష్టికి ఈ వీధి లో ఉన్న సమస్యలను తీసుకపోయినా వారు పరిష్కారం చేయలేదని, కాలనీలో 2013లో నీళ్ల ట్యాంకు నిర్మాణం చేసి 15 సంవత్సరాలు కావస్తున్న నేటికీ ఆ ట్యాంకిని పూర్తి చేయలేదని, నీళ్లకు కాలనీవాసులు ఇబ్బంది పడుతున్నారు. వెంటనే ట్యాంక్ నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. కాలనీలో మురుగునీరు ప్రవహిస్తున్న ప్రధానమైన మురికి కాలువకు 50 ఫీట్లు ఉన్న కాలువను కలపడానికి ఎన్నోసార్లు విజ్ఞప్తి చేసినామని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మురుగు పారుతుండడంతో దోమలు, ఈగలు, పందులు, స్వైర విహారం చేస్తున్నాయని వాటితో కాలనీ ప్రజలకు రోగాల బారిన పడే అవకాశం ఉందని కాబట్టి పరిష్కారం చేయాలని అన్నారు. మెయిన్ రోడ్ నుండి సిసి రోడ్డు సాంక్షన్ అయిన నేటికీ చేయలేదని అన్నారు వెంటనే సిసి రోడ్ నిర్మాణం చేయాలని కోరారు. ఇళ్ల స్థలాలు లేని పేదలు చాలామంది ఉన్నారని వారికి ఇంటి స్థలాలు ఇవ్వాలని, అరులైన వారికి పింఛన్లు ఇవ్వాలని, కార్డులు లేని వారికి రేషన్ కార్డు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 18 వ వార్డు అంగన్వాడి సెంటర్ ముందు మురుగు పారుతుందని చిన్నపిల్లలు అంగన్వాడి సెంటర్ కు వస్తున్నారని, రోడ్డు గుంతల మయంగా తయారయ్యి చిన్నపిల్లలు సెంటర్కు పోరాకుండా ఉందని కాబట్టి ఆ రోడ్డును మరమతు చేయాలని అన్నారు. తేదీ 26.07.2024 శుక్రవారం రోజున అచ్చంపేట మున్సిపాలిటీ ఆఫీసు ముందు జరిగే ధర్నాను కాలనీ ప్రజలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు బుడుబుక్కల శంకర్,యు కురుమూర్తి, నరసింహ, చంద్రయ్య,వెంకటమ్మ, పద్మ, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

సిర్గాపూర్ మండల కేంద్రంలో కుక్కల నుండి కాపాడండి అంటూ గ్రామస్తుల ఆవేదన

తెలంగాణ కెరటం నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి జులై 25 సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం ఇంచార్జి శ్రీనివాస్ నాయక్ సిర్గాపూర్ మండల కేంద్రంలో కుక్కల నుండి కాపాడండి గ్రామస్తుల ఆవేదన సిర్గాపూర్ మండల కేంద్రంలో కుక్కల బెడద విపరీతంగా ఉండడంతో గతంలో కుక్కలకు పిచ్చిలేసి చాలామందికి గాయపరిచాయి గాయపడిన వారు దగ్గరలో ఉన్న ఆస్పత్రిలో సౌకర్యాలు లేక నారాయణఖేడ్ లేదా హైదరాబాద్ వెళ్ళవలసి వచ్చింది,గ్రామంలో 50 నుంచి 100 కుక్కల వరకు తిరుగుతున్నాయి ఎక్కడ తిరిగినా గుంపులు గుంపులుగా వీధులలో సైరవి వారం చేస్తున్నాయి పిల్లలు పెద్దలు ఇంట్లో నుంచి బయటికి వెళ్లాలంటే భయపడుతున్నారు చిన్నపిల్లలు షాప్ కి వెళ్లి తిరిగి రావాలంటే వాళ్ల తీసుకొస్తున్న వస్తువులను చూసి వాళ్లపై కుక్కలు ఎక్కడ దాడి చేస్తాయో తెలియని పరిస్థితి ఏర్పడిందన్నారు రాత్రి సమయంలో కుక్కల అరుపులతో నిద్ర పోవడం లేదని, ఇండ్లలో వచ్చి వస్తువులు ఏవి దొరికితే అవి తీసుకువెళ్తున్నాయి అలాగే రోడ్డు పక్కన ఉన్నటువంటి చిన్నకారు షాప్ లలో వెళ్లి పగటి సమయంలో నిద్ర పోతున్నాయి, బ్రతుకు దేవుడా అంటూ ఆటో రిక్షా తో కాలం గడుపుతున్న రాత్రి సమయంలో ఇంటి పక్కన ఆగి ఉన్న కొత్త పాత ఆటోలాలో వెళ్లి మనుషులు కూర్చునే సీట్లు వాటి పై హస్తరులను చింపి వేస్తున్నాయి ఆటో యాజమానులకు తోచేదేమి లేక చింపేసినటువంటి వాటిలో ఇంట్లో ఉన్న వస్తువులతో సర్దుకొని చేసుకొని జీవనం కొనసాగిస్తున్నారు.రోడ్లపై వెళ్తున్న టు వీలర్ వాహనాలకు అకస్మాత్తుగా వీధులలో నుంచి రోడ్డుపైకి రావడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని ఇకనైనా గ్రామ మండల జిల్లా అధికారులు పట్టించుకోని కుక్కల చేతిలో నుంచి కాపాడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఈనెల 28న కల్వకుర్తికి సీఎం రాక

– ముఖ్యమంత్రి పర్యటనకు అన్ని ఏర్పాట్లను అత్యంత పకడ్బందీగా పూర్తి చేయాలి

– నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్.

తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జులై 25): ఈనెల 28న కల్వకుర్తి పట్టణానికి రానున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పర్యటనకు అత్యంత పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు.వెల్దండ మండలం కొట్ర గేటు వద్ద ఏర్పాటు చేసిన కేంద్ర మాజీ మంత్రి, దివంగత సూదిని జైపాల్ రెడ్డి విగ్రహ ఆవిష్కరణ ఏర్పాట్లను గురువారం నాగర్కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, సంబంధిత శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు.వెల్దండ మండలం కొట్ర గేటు వద్ద ఏర్పాటు చేసిన కేంద్ర మాజీ మంత్రి, దివంగత సూదిని జైపాల్ రెడ్డి, విగ్రహ పరిసరాలను పూల మొక్కలతో సుందరంగా తీర్చిదిద్దాలని, పనులను వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అనంతరం కల్వకుర్తి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద నిర్వహించే బహిరంగ ప్రదేశాన్ని కలెక్టర్ పరిశీలించారు. వివిపి గ్యాలరీ, ముఖ్యమంత్రి సభ స్థలం, ప్రజలకు కావలసిన ఏర్పాట్లు తదితర అంశాలను అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు.

ముఖ్యమంత్రి సభ వేదికను రానున్న మూడు రోజులపాటు వాతావరణాన్ని దృష్టిలో ఉంచుకొని అందుకు అనుకూలమైన సభా స్థలాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. కలెక్టర్ వెంట కల్వకుర్తి ఆర్డీవో శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్, వెల్దండ తాహసిల్దార్ రవికుమార్, కల్వకుర్తి తాహసిల్దార్ ఇబ్రహీం తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

చిన్న చిన్న గొడవలతో జీవితాలను నాశనం చేసుకోవద్దు

- ❍ తల్లిదండ్రులను విద్యను నేర్పిన గురువులను ఎప్పటికీ మర్చిపోవద్దు
- ❍ చదువుకునే సమయంలో ఎలాంటి చెడు ఆలోచనలకు తావియ్యకూడదు
- ❍ నూతన చట్టాలు మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరిగింది
- ❍ గంజాయి ఇతర మత్తు పదార్థాల జోలికి వెళ్ళవద్దు
- ❍ అడిషనల్ డీసీపీ ఎస్ మల్లారెడ్డి

తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి: కేజీబీవీ మిట్టపల్లి విద్యార్థినిలకు మహిళల రక్షణకు ఉన్న చట్టాలు, సైబర్ నేరాలు, గుడ్ టచ్ బాడ్ టచ్, గంజాయి ఇతర మత్తు పదార్థాలు , సీసీ కెమెరాలు, ఈవిటీజింగ్ సైబర్ నేరాలు, నూతన చట్టాల గురించి అవగాహన కల్పించిన అడిషనల్ డీసీపీ యస్. మల్లారెడ్డి, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ దుర్గ, మరియు సిద్దిపేట షీటీమ్ బృందం అడిషనల్ డీసీపీ యస్. మల్లారెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా మహిళల రక్షణకు పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం ప్రత్యేక షెడ్యూల్లో భాగంగా ఈరోజు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. సోషల్ మీడియా, సైబర్ నేరాలతో జాగ్రత్తగా ఉండాలి సైబర్ నేరాలు మన తప్పిదాల వల్లే జరుగుతున్నాయి గుర్తుతెలియని వ్యక్తులు పంపించే లింకులు ఓపెన్ చేయవద్దు, గూగుల్ పే ఫోన్ పే ద్వారా డబ్బులు పంపించేటప్పుడు తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలనీ, బ్యాంకు అధికారులు ఎవరూ మన వివరాలు ఎప్పుడు కూడా అడగరు, బ్యాంకు ఖాతా ఓకే ఓపెన్ చేసేటప్పుడే మన ఆధార్ కార్డు పాన్ కార్డు అన్ని వివరాలు ఐడి ప్రూఫ్ తీసుకొని మనకు అకౌంట్ ఇస్తారు, వాళ్లు ఎప్పుడు కూడా ఆ వివరాలు అడగరు, ప్రతి ఒక్కరూ ఇది గమనించాలనీ. ఇలా అడిగి ఎవరైనా ఫోన్ చేస్తే తప్పకుండా సైబర్ నేరమని వెంటనే ఆ ఫోన్ కట్ చేసి వచ్చిన నెంబర్ ను బ్లాక్ చేయాలనీ. ఫైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలి తెలిపారు. షీటీమ్ దాని యొక్క ప్రాముఖ్యత నిర్వహించే విధుల గురించి, ఫోక్సో చట్టాలు మరియు బాల్య వివాహాలు దాని యొక్క పరిణామాలు, ఈవ్ టీజింగ్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ తదితర అంశాలు, సోషల్ మీడియా దాని యొక్క పరిణామాలు, సైబర్ సెక్యూరిటీ, మైనర్ డ్రైవింగ్, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుండి ఎలా రక్షణ పొందాలి అనే అంశాల మీద సెల్ఫ్ కాన్ఫిడెన్స్, సెల్ఫ్ డిఫెన్స్, మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాలు, సోషల్ మీడియా వల్ల జరుగు నష్టాలు లాభాలు. గతంలో జరిగిన నేరాల నేరాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి. భరోసా సెంటర్లో ఫోక్సో కేసులలో 18 సంవత్సరాలు లోపు ఉన్న బాలికలకు అందిస్తున్న సేవలు.

మహిళలు గృహహింసకు వరకట్నం శారీరకంగా మానసికంగా హింసించే తదితర అంశాల గురించి స్నేహిత మహిళా సెంటర్లో నిర్వహించే కౌన్సిలింగ్ గురించి వివరించారు. విద్యార్థులయొక్క గోల్ . అపరిచిత వ్యక్తులతో ఎలా ప్రవర్తించాలనే అంశాలు. యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్, మరియు తదితర చట్టాలు విద్యార్థినిలకు వివరించారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యార్థి దశ చాలా కీలకమని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ప్రవర్తించి క్రమశిక్షణతో ముందుకు వెళ్లాలని సూచించారు. జులై 1 నుండి అమలైన నూతన చట్టాల గురించి అవగాహన కల్పించడం జరిగిందనీ. మరియు ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే డయల్ 100, లేదా సిద్దిపేట షీ టీమ్ నెంబర్ 8712667434 కాల్ చేసి సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ దుర్గ, త్రీటౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్, స్కూల్ స్పెషల్ ఆఫీసర్ అర్షియా, మరియు అధ్యాపకులు, సిద్దిపేట షీటీమ్ బృందం కిషన్, ఏఎస్ఐ, మహిళా కానిస్టేబుళు మమత, వీణకుమారి, కానిస్టేబుళ్లు ప్రవీణ్, లక్ష్మీనారాయణ. మరియు తదితరులు పాల్గొన్నారు.

రైతు భీమా దరఖాస్తుల స్వీకరణ

తెలంగాణ కెరటం :కంగ్టి నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి జులై 25 సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం గాజుల్పాడ్ క్లస్టర్ నందు రైతు భీమ స్వీకరణ లో భాగంగా దామర్గిద్ధ గ్రామం నందు రైతూ భీమ కార్యక్రమం లొ రైతు ల దరఖాస్తులు తీసుకోవడం జరిగింది ఈ కార్యక్రమం లో ఏ ఈ ఓ హన్మండ్లు మాట్లాడుతూ రైతులు ఈ భీమా అవకాశాన్ని వినియోగించుకుని భీమ ద్వారా ధైర్యంగా ఉండాలి అని తెలియచేశారు ఆగష్టు 5 లోపు ఈ స్వీకరణ పూర్తవుతుంది అని తెలియచేశారు

కామారెడ్డి జిల్లా కేంద్రం సమీపంలో గల టెక్రియాల్ (అడ్లూర్ ఎల్లారెడ్డి) పెద్ద చెరువును పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ..

తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 25: కామారెడ్డి జిల్లా కేంద్రం సమీపంలో అడ్లూర్ ఎల్లారెడ్డి పెద్ద చెరువును మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ సందర్శించారు. మున్సిపల్ కమిషనర్, కౌన్సిలర్స్ తో కలిసి మున్సిపల్ చైర్మన్ పరిశీలించారు. కామారెడ్డి పట్టణ ప్రజలు తాగునీటి సమస్యను దృష్టిలో పెట్టుకొని టెక్రియల్ సమీపంలో గల పెద్ద చెరువును నీటి లభ్యత గురించి చర్చించారు. కామారెడ్డి పట్టణం రోజు రోజుకు విస్తరిస్తుండగా పట్టణవాసులు త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని మున్సిపల్ చైర్మన్ గడ్డం ఇందప్రియ తెలిపారు. కామారెడ్డి పట్టణంకు తాగు నీటి అవసరం కోసం అడ్లూర్ ఎల్లారెడ్డి పెద్ద చెరువు నుంచి 30 శాతం మంచినీటి సప్లై కోసం ప్రతిపాదనలు పంపినట్టు తెలిపారు. తాగు నీటి అవసరం కోసం 30%నీటిని వినియోగించుకోవడం కోసం ఇప్పటికే అధికారుల ద్రుష్టికి తీసుకెళ్లామని తెలిపారు. కామారెడ్డి పట్టణంలో మంచినీటి సమస్య తలెత్తకుండా ఉండేందుకు ప్రతిపాదనలు చేస్తునట్టు తెలిపారు. తాగు నీటి అవ

ఎందుందు వెతికినా అందందు కలరు స్వయం సహాయక సభ్యులు

– మహిళా శక్తి ని చాటుదాం

– మున్సిపల్ కమిషనర్ ప్రసన్నారని

తెలంగాణ కెరీటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి పురపాలక సంఘ కార్యాలయంలో చైర్ పర్సన్ కడవేర్గు మంజుల రాజనర్సు ,కమిషనర్ ప్రసన్న రాణి ,వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు మెప్మా సిబ్బందితో మహిళా శక్తి, సీజనల్ వ్యాధులు,కుక్కల బెడద పైన సమావేశం నిర్వహించారు. ఎందెందు వెతికినా అందందు కలరు ఎస్ హెచ్ జి సభ్యులు అన్నట్లుగా ప్రభుత్వం ఎలాంటి కార్యమాలు చేపట్టిన వాటిలో వారి భాగస్వామ్యం తప్పనిసరిగా ఉంటుందని మహిళా ఉన్నతికై వారు ఆర్థికంగా బలపడాలన్న ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం మహిళా శక్తి పథకం తీసుకువచ్చిందని దీంట్లో భాగంగా మహిళలకు ఆర్థికంగా అభివృద్ధి చెందుటకై పలు ఉపాధి అవకాశాలు నర్సరీ, కిరానం %డ% జనరల్ స్టోర్స్, బట్టల దుకాణాలు, ఫ్యాన్స్ %డ% బ్యాంగిల్ స్టోర్స్, కూరగాయలు , పూలు ,పండ్ల విక్రయాలు, స్టేషనరీ దుకాణాలు , స్టీల్ వంట గది వస్తువుల వ్యాపారం , ఫుట్ వేర్, టీ స్టాల్ /టిఫిన్ సెంటర్ / హోటల్/ క్యాంటీన్ , బేకరి దుకాణాలు , బియ్యం పప్పులు వ్యాపారం , జ్యూస్/ కూల్ డ్రింక్స్ , స్క్రాప్ వ్యాపారం , పచ్చడి తయారీ,పేపర్ ప్లేట్ లు తయారీ,మిర్చీ,టైలరింగ్ ,బ్యూటీ పార్లర్ , జిరాక్స్ షాప్, కంప్యూటర్/ డాటా ఎంట్రీ/ఇంటర్నెట్, టెంట్ %డ% సరఫరా సేవా , మైక్ సెట్ / సౌండ్ సిస్టం , పూల అలంకరణ %డ% లైటింగ్ , పాల ఉత్పత్తి దుకాణాలు వంటి ద్వారా ఆదాయం కోసం ఉపాధి కల్పించటం జరుగుతుందన్నారు. ఇందిరా మహిళా శక్తి కుట్టు కేంద్రాలు ఎస్ హెచ్ జి మహిళ సభ్యుల కొరకై ఇందిరా మహిళా శక్తి కుట్టు కేంద్రాల ద్వారా పాఠశాలల యూనిఫారం లను కుట్టడం కొరకు కొన్ని కేంద్రాలను ఏర్పాటు చేయటం సంవత్సర పొడవునా ఎస్ హెచ్ జి సభ్యులు కుట్టు పనిలో నిమగ్నమై ఉండటంవల్ల ఆదాయం పొందవచ్చన్నారు.

వీధి వ్యాపారుల చేయూత

వీధి వ్యాపారులు పట్టణ అనధికారిక ఆర్థిక వ్యవస్థలో చాలా ముఖ్యమైన భాగాన్ని సూచిస్తారు మరియు నగరవాసుల ఇంటి వద్ద సరసమైన ధరలకు వస్తువులు మరియు సేవల లభ్యతను నిర్ధారించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తారన్నారు. ఈ వీధి వ్యాపారుల చేయూత ద్వారా వీధి వ్యాపారులకు పండ్లు కూరగాయలు నిల్వ చేసుకునేందుకు కోల్డ్ స్టోరేజ్ సౌకర్యం కల్పిస్తారన్నారు. స్టోరేజీలో ఏర్పాటుకు బ్యాంకు లింకేజీలు / శ్రీనిధి రుణాలను సులభతరం చేసేందుకు వీధి వ్యాపారుల ఉమ్మడి వడ్డీ సమూహాలు ఏర్పాటు చేయబడతాయన్నారు. గేటెడ్ కమ్యూనిటీలలో పండ్లు మరియు కూరగాయలను విక్రయించే వీధి వ్యాపారులకు సౌకర్యాన్ని కల్పించడం జరుగుతుందన్నారు.

గృహ సేవకి

గృహ సేవకి ద్వారా పట్టణ ప్రాంతాలలో అగ్రిగేటర్ గా టౌన్ లెవెల్ ఫెడరేషన్ ఇంటి పనిమనిషి, నర్సులు, నాని / బేబీ సీటర్, వృద్ధుల సంరక్షణ మరియు జుట్టు %డ% అందం నిపుణులు మొదలైన గృహ సేవలను అందిస్తుందన్నారు. అగ్రిగేటర్లు నమోదు చేసుకోవడానికి వీలుగా స్వీయ నమోదు చేసుకునే మొబైల్ యాప్ రూపొందించబడడం జరుగుతుందన్నారు.

లేబర్ అడ్డా నుండి వ్యవస్థాపక అడ్డాగా

అనేకమంది ఎస్ హెచ్ జి సభ్యులు మరియు వారి జీవిత భాగస్వాములు నిర్మాణ కార్మికులుగా పనిచేస్తున్నారు. ఈ చొరవ వారిని నిర్మాణ వ్యవస్థాపకులుగా తీర్చిదిద్దడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. బిల్డింగ్ మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు నుండి నైపుణ్యం లేని కార్మికులకు శిక్షణ ఇవ్వబడుతుందన్నారు.

వీధి కుక్కలతో జాగ్రత్తగా ఉండండి

రాష్ట్ర ప్రభుత్వం మరియు కోర్టు నిబంధనలను పాటిస్తూ వీధి కుక్కలను ఎలా అదుపు చేయాలో నిన్నటి రోజున సమావేశ నిర్వహించామని మరో వారం రోజుల్లో చర్యలు ప్రారంభిస్తామని ఆర్ పి లు సైతం ప్రతి ఇంటికి వెళుతూ వారికి వీధి కుక్కలతో ఎలా ప్రవర్తించాలో అవగాహన కల్పించాలన్నారు. ఇంట్లో చిన్న పిల్లలను వీధుల్లోకి ఒంటరిగా వెళ్లనివ్వొద్దని , వీధి కుక్కలు గుంపులుగా ఉన్న ఒంటరిగా ఉన్న కుక్క అనుమానాస్పదంగా కనిపించిన వాటి జోలికి వెళ్లకుండా దూరంగా వెళ్ళాలని మరియు వీధి కుక్కల కళ్ళలో కళ్ళు పెట్టి చూడకూడదని అలా చేస్తే వాటిని రెచ్చగొట్టినట్లవుతుందని అలాంటి సమయంలో లో అది దాడికి పాల్పడుతుందని ఇలాంటి విషయాలు మీరు ప్రతి ఇంటికి పర్యటిస్తున్న సమయంలో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కుక్కలు మనకు సమీపంలో వచ్చినప్పుడు వాటిని చూసి పరిగెత్తకుండా ఉండాలని అవి వెళ్ళిపోయాక వెళ్ళాలని మరియు ఇంట్లో గానీ దుకాణాలలో కానీ మిగిలిన అన్నం , చికెన్,మటన్ వంటి మాంసాలను బయట వేయటం వలన వీధి కుక్కలు వాటికోసం వచ్చి ఒక సమూహంగా ఏర్పడి ఆహారం దొరకని పరిస్తితులలో మనం ఏవైనా ఆహారం చేతిలో పట్టుకుని వెళ్తున్న సమయం లో దాడి చేసే అవకాశం ఉందన్నారు. అందువలన బహిరంగ ప్రాంతాల్లో చెత్త వేయకుండా అవగాహన కల్పించాలన్నారు. అంతేకాకుండా ఇళ్లలో పెంచే పెంపుడు కుక్కలను సైతం పెంచుకుంటునట్లు మున్సిపల్ లో ఆన్లైన్ దరఖాస్తు చేసుకోవాలని త్వరలోనే దానికి సంబంధించిన పోర్టల్ ని సైతం అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. తద్వారా పెంపుడు కుక్కలు ఉన్నవారు లైసెన్స్ వారి వద్ద తప్పనిసరిగా ఉండాలన్నారు. వాటికి తప్పనిసరిగా బెల్ట్ ని మెడలో వేయాలని బహిరంగ వాడకూడదని తెలిపారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని దోమల వల్ల మలేరియా వ్యాపిస్తుందని , ఆడ అనాఫిలిస్ దోమ కాటు ద్వారా వ్యాపిస్తుందన్నారు. మన నివాసాలలో ఉండే నీటి హౌజ్ లు,పూల కుండీలలో , బహిరంగ ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని ప్రతి ఇంటికి వెళుతూ అవగాహన కల్పించాలన్నారు. ఇప్పటికే పట్టణ ప్రజల ఆరోగ్య దృష్ట్యా ప్రతి వార్డులో కూడా మురికి కాలువలలో దోమల లార్వా నియంత్రణ కొరకు మాలాతిన్ పిచికారి చేపిస్తున్నమని,బ్లీచింగ్ వేపిస్తున్నమన్నరు. సమావేశంలో హనుమంత్ రెడ్డి (డి ఎం సి), సాయి కృష్ణ (టిఎంసి),రమ్య,జ్యోతి(సి ఓ లు), ఆర్ పి లు తదితరులు పాల్గొన్నారు.

సర్సావా ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లో కార్గిల్ విజయ్ దివాస్ వేడుకలు

కార్గిల్ విజయం యొక్క 25 సంవత్సరాల జ్ఞాపకార్థం, భారత వైమానిక దళం 'కార్గిల్ విజయ్ దివస్ రజత్ జయంతి'ని 12 జూలై నుండి 26 జూలై 2024 వరకు వైమానిక దళ స్టేషన్ సర్సాలో జరుపుకుంటుంది. దేశం కోసం అత్యున్నత త్యాగం చేసిన ధైర్య హృదయాలను గౌరవిస్తుంది. 152 హెలికాప్టర్ యూనిట్, 'ది మైటీ ఆర్మర్', ఎయిర్ ఫోర్స్ స్టేషన్ సర్సావా ఆప్ సఫేద్ సాగర్ సమయంలో కీలక పాత్ర పోషించింది. సర్సావా ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లో కార్గిల్ విజయ్ దివాస్ రజత్ జయంతి 2024 వేడుకలు నిర్వహించారు.

రామకోటి రామరాజును సన్మానించిన లయన్స్ క్లబ్ సభ్యులు

- 25 సంవత్సరాల సేవకు దక్కినదే భక్తిరత్న జాతీయ అవార్డు
- లయన్స్ క్లబ్ అధ్యక్షులు అన్నేబోయిన మల్లేశం గౌడ్

తెలంగాణ కెరటం గజ్వేల్ డివిజన్ ప్రతినిధి జూలై 25: సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక అధ్యక్షులు రామకోటి రామరాజుకు ఇటీవల భక్తిరత్న జాతీయ గౌరవ పురస్కారం వచ్చిన సందర్భంగా గురువారం లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షులు అన్నేబోయిన మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో రామకోటి రామరాజును శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు అన్నేబోయిన మల్లేశం గౌడ్ మాట్లాడుతూ రామకోటి రామరాజు ప్రజలను భక్తిమార్గం వైపు మల్లె విధంగా కృషి చేస్తూ, ప్రతి వ్యక్తిచే రామనామాన్ని లిఖింపజేపిస్తూ ఆంధ్ర,తెలంగాణ రాష్ట్రల వ్యాప్తంగా మరో భక్త రామదాసుగా మంచి గుర్తింపు తెచ్చుకున్న రామకోటి రామరాజుకు భక్తిరత్న జాతీయ అవార్డు రావడం ఎంతో గర్వకారణం అన్నారు. 25సంవత్సరాల నిర్విరామ కృషి,పట్టుదల అమోఘం అన్నారు.

ఈ కార్యక్రమంలో లయన్ నంగునూరి సత్యనారాయణ, లయన్ రావికంటి చంద్రశేఖర్, లయన్ దొంతుల సత్యనారాయణ, లయన్ గుడాల శేఖర్ గుప్త,తదితరులు పాల్గొన్నారు.

త్వరలోనే డబుల్ బెడ్ రూం కాలనీలో సిసి రోడ్డు నిర్మాణం

- అకామ్ సంస్థ ద్వారా మంచినీటిని అందించడం సంతోషం.
- డబుల్ బెడ్ రూంలలో నివసించే వారందరి సమస్యలను పరిష్కరిస్తా.
- మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ రావు.

తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి జులై 25: త్వరలోనే మెదక్ పట్టణంలోని పిల్లికొట్టాల్ డబుల్ బెడ్ రూం కాలనీ యందు సిసి రోడ్డు నిర్మాణం చేపడ్తానని నియోజక వర్గ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. గురువారం ఆటో మెటిక్ క్లోరినేషన్ ఆన్ లైన్ మానటరింగ్,మున్సిపల్ సంస్థ ద్వారా ఏర్పాటు చేసిన సురక్షితమైన త్రాగునీటి కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డబుల్ బెడ్ రూం నందు త్వరలోనే సిసి రోడ్డు నిర్మాణ పనులు చేపడ్తామని ఆయన హామినిచ్చారు.డబుల్ బెడ్ రూం లలో నివసించే వారి సమస్యలను త్వరలోనే తీర్చుతానని ఆయనఅన్నారు. ప్రజలకు స్వచ్ఛమైన నీరు అందిస్తున్న అకామ్ సంస్థ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ తొడుపునూరి చంద్రపాల్, కౌన్సిలర్ లు ఆవారి శేఖర్, దాయర లింగం, వేడి మధుసూదన్,లక్ష్మినారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొజ్జ పవన్, ఉప్పల రాజేష్,జీవన్ రావు,మందుగుల గంగాధర్, పరుశురాం, బాని, సంతోష్, రాగి అశోక్, గోదల సాయి, నరేష్, సమీ, ఎస్.డి. క్రిష్ణ, లక్ష్మణ్, నాగరాజు, అమీర్, మన్నె సుదర్శన్, దుర్గప్రసాద్, పోచేందర్, సంగమేశ్వర్, అశోక్, ఆన్ మోల్ సంస్థ ప్రతినిధులతో పాటు మున్సిపల్ కమీషనర్ జాకనీశ్రీరాం తో పాటు తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి జులై 25: మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మికంగా రామాయంపేటలోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస బ్యాంక్ ను సందర్శించి రుణమాఫీ ప్రక్రియ అమలు విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా గౌరవ జిల్లా కలెక్టర్ రుణమాఫీ ప్రక్రియలో భాగంగా ఎంత మందికి రుణాలు మంజూరైనవి, మంజూరైన రుణాలలో మళ్ళీ ఎంతమంది రెన్యువల్ చేసుకున్నారు, ఎంతమందికి రుణాలు తిరిగి మంజూరు చేశారు. వంటి విషయాలను బ్యాంకు అధికారులను అడిగి తెలుసుకున్నారు .అదేవిధంగా రుణమాఫీ కి సంబంధించి రైతులకు కలిగేటువంటి సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేయాలని రైతులకు రుణమాఫీ సంబంధించిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు స్వీకరించి పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా రుణమాఫీ ప్రక్రియలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా, సకాలంలో రుణాలు అందుతున్నయ, బ్యాంకు అధికారుల నుండి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా, వరి నాట్లు పడుతున్నాయా రైతులకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉన్నాయా వంటి విషయాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గౌరవ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి రుణమాఫీ ప్రక్రియ సజావుగా సాగేందుకు అన్ని చర్యలు చేపడుతున్నామని వ్యవసాయ శాఖ సహకార శాఖ బ్యాంకు అధికారులతో కలిసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వేగవంతంగా రుణమాఫీ ప్రక్రియ జరిగేందుకు పంట రుణాలను త్వరితగతిన రెన్యువల్ చేసేందుకు పటిష్ట చర్యలు చేపడుతున్నామని రైతులకు రుణమాఫీ సంబంధించి ఎలాంటి సందేహాలు సమస్యలు ఉన్న నేరుగా వ్యవసాయ శాఖ బ్యాంకు అధికారులను సంప్రదించాలని అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీకి సంబంధించిన డబ్బులు వారి అకౌంట్లో జమ చేయబడుతాయని రైతుకు ఎలాంటి సందేహాలు ఉన్న వారి ఆధార్ వివరాలు తెలియజేసి వ్యవసాయ శాఖ ద్వారా రూపొందించినటువంటి రుణమాఫీ వెబ్సైట్ నందు వ్యవసాయ శాఖ అధికారుల ద్వారా తెలుసుకోవచ్చని రైతులకు సూచించారు. రామయంపేట మండల వ్యాప్తంగా మొదటి విడతగా లక్ష రూపాయలు లోపు పంట రుణం కలిగిన రైతులు మండల వ్యాప్తంగా 2613 మంది రైతులకు గాను వివిధ బ్యాంకుల ద్వారా 13.61కోట్ల రూపాయలు విడుదల చేయగా అందులో 2599 మంది రైతుల ఖాతాల్లో 13.57 కోట్ల రూపాయలు జమ చేయబడినవి వివిధ సాంకేతిక కారణాలవల్ల 14 మంది రైతులకు సంబంధించి 0.04కోట్ల రూపాయలు జమ కావాల్సి ఉంది. జిల్లావ్యాప్తంగా మొదటి విడతగా లక్ష రూపాయలు లోపు పంట రుణం కలిగిన రైతులు జిల్లా వ్యాప్తంగా 47 978 మంది రైతులకు గాను వివిధ బ్యాంకుల ద్వారా 238.81 కోట్ల రూపాయలు విడుదల చేయగా అందులో 47611 మంది రైతుల ఖాతాల్లో 237.5 కోట్ల రూపాయలు జమ చేయబడినవి వివిధ సాంకేతిక కారణాలవల్ల 362 మంది రైతులకు సంబంధించి 1.3 కోట్ల రూపాయలు జమ కావాల్సి ఉంది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాజ నారాయణ బ్యాంకు మేనేజర్ నందకిషోర్ తో పాటుగా వ్యవసాయ విస్తరణ అధికారి రాజు మరియు బ్యాంకు సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

సన్ రిచ్ పిల్లల హాస్పిటల్ ఆధ్వర్యంలో వివేకానంద విద్యాలయంలోని విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది.

తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి జులై 25: మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలోని సన్ రిచ్ పిల్లల హాస్పిటల్ ఆధ్వర్యంలో స్థానిక వివేకానంద విద్యాలయంలోని విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా నవజాత శిశువు, పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ పి.చరణ్ మరియు రవితేజ గౌడ్, మొదటి విడతగా దాదాపు 500 మంది కి పైగా విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. అంతేగాక ఉచితంగా మందులు పంపిణీ చేశారు. పిల్లల ఎదుగుదల, దృష్టి లోపాలు, వాక్సినేషన్, పోషకాహార లోపం,సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు సూచనలు చేశారు. ఇటువంటి ఆరోగ్యకరమైన కార్యక్రమాన్ని నిర్వహించినందుకు ఆసుపత్రి యాజమాన్యం, వైద్య సిబ్బందిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అమ్మనగారి రామ్ కుమార్, మేకమ్మ గారి రవీందర్, ప్రత్యేకంగా అభినందించారు.

జల్సాలకు అలవాటు పడి దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుడి అరెస్ట్: జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్

తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి నారాయణపేట జిల్లాలోని మక్తల్, మరికల్, నారాయణపేట లో దొంగతనాలకు పాల్పడిన నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని లిజిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ తెలిపారు రాత్రి సమయంలో ప్రజలు గాఢ నిద్రలో ఉన్న సమయంలో ఒంటిగంట నుండి నాలుగు గంటల మధ్యలో దొంగతనాలు చేసి దొరికిన సొమ్ముతో జల్సాలు చేస్తూ, పేకాట ఆడుతూ, షార్ట్ ఫిలిం తీస్తూ, డబ్బులు అయిపోయాక మళ్ళీ దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుడు పోలాకి అప్పలనాయుడు అలియాస్ నాయుడు లేట్ అమ్మన్న నాయుడు వయస్సు 43 సంవత్సరాలు వృత్తి కారు డ్రైవింగ్, చేపనపేట గ్రామం, పొందూరు మండలం, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన నిందితుని వివరాలు గురువారం జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ గారు పత్రికా సమావేశం ఏర్పాటు చేసి నిందితుని వివరాలు వెల్లడించారు. నిందితుడు తేది:04.05.2024 తేదీన మరికల్లో, నారాయణపేటలో 7.07.2024, 8.07.2024 తేదీన మక్తల్లో మండలంలోని సంఘం బండ ద్వారకా నగర్ లో అర్ధరాత్రి చొరికి పాల్పడ్డాడు. నిందితుడు దొంగతనాలు చేయడానికి ఇంట్లోని చిన్న చిన్న వస్తువులను ఉపయోగిస్తూ తాళాలను సులువుగా ఓపెన్ చేస్తూ చోరీలకు పాల్పడేవాడు. ఈరోజు ఉదయం మక్తల్ శివారులో వాహనాల తనిఖీల్లో నిందితుని పట్టుకోవడం జరిగిందని ఎస్పీ తెలిపారు. నిందితుడు దొంగతనాలు మరియు చోరీలకు పేరు మోసిన నేరస్థుడు అతడు గతంలో హైదరాబాదు, రాచకొండ, సైబరాబాద్ ప్రాంతాల్లో వలు దొంగతనాల కేసుల్లో నిందితుడిగా జైల్లో శిక్ష అనుభవించి 2021లో జైల్ నుండి బయటికి వచ్చిన తర్వాత మళ్లీ చోరీలకు పాల్పడుతూ ఐదు నెలల వ్యవధిలో మక్తల్, మరికల్, నారాయణపేటలో పట్టణాల్లో 06 చోరీలు చేసి భారీగా బంగారం, వెండి ఆభరణాలు, కొంత నగదు దోచుకెళ్లినట్లు నిందితుడు అంగీకరించాడు ఈ 06 కేసులలో 75.1 తులాల బంగారం, 35 తులాల వెండి వస్తులు, (4,00,000/-) నాలుగు లక్షల నగదు రికవరీ చేసి బాధితులకు అప్పగించడం జరుగుతుందని ఎస్పీ గారు తెలిపారు. డి.ఎస్.పి ఎన్ లింగయ్య పర్యవేక్షణలో దొంగతనాల కేసుల్లో నేరస్తుని పట్టుకోవడంలో బాగా పనిచేసిన మక్తల్, మరికల్ సిఐలు చంద్రశేఖర్, రాజేందర్ రెడ్డి, ఎస్సైలు భాగ్యలక్ష్మి రెడ్డి, మురలి, కానిస్టేబుల్స్ రవీంద్రనాథ్, తిరుపతి రెడ్డి నరేష్ యాదవ్, అశోక్ కుమార్, శ్రీకాంత్ ఐటికోర్ శ్రీనివాసులు లను ఎస్పీ అభినందించి రివార్డు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్బిసిఐ రామ్ లాల్, ఎస్ఐ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- సమాచార రక్షణ చట్టం రాష్ట్ర ఉపాధ్యక్షులు కమలాకర్

సమాచార హక్కు రక్షణ చట్టం 2005 రాష్ట్ర ఉపాధ్యక్షుడు కమలాకర్

తెలంగాణ కెరటం,జులై 25గొటాల : సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సమాచార హక్కు రక్షణ చట్టం 2005 తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు కమలాకర్ అన్నారు. ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని సైబర్ నేరగాళ్ల మోసాలు చేసి లక్షలాది రూపాయలు దండుకుంటున్నారన్నారు. తమకు తెలియని అజ్ఞాత వ్యక్తులు ఫోన్ చేసి వివరాలు అడుగుతే ఎలాంటి వ్యక్తి గత వివరాలు, బ్యాంకు వివరాలు, ఆధార్ వివరాలు, ఏటీఎం కార్డు వివరాలు చెప్పవద్దని ప్రజలకు సూచించారు. ఫోన్లకు వచ్చే లింకులు ఓపెన్ చేయవద్దని, ఫోన్ కు వచ్చే ఓటీపీ నెంబర్లు ఎవరికి చెప్పవద్దని తెలిపారు. సైబర్ నేరగాళు ఎపికె ఫైల్స్ తో, ఎలక్ట్రిసిటీ బిల్ పేరుతో, బ్యాంకు అధికారులమంటూ మీ బ్యాంక్ అకౌంట్ కు లోన్ మంజూరు అయిందనీ, నీ ఫోన్ నెంబర్ కు బహుమతి గెలుపొందిందని ఆశలు చూపించి, బ్యాంకు యాప్ లతో, లింకులతో, వాట్సాప్ గ్రూప్ లలో ఫ్రెండ్స్ రిక్వెస్ట్ లతో, క్రెడిట్ కార్డుల పేరుతో, పోలీస్ అధికారుల ఫోటోలను ఫోన్ నెంబర్లకు లింక్ చేసి పోలీసు అధికారుల అంటూ ఫోన్ చేయడం, రుణమాఫీ కి సంబంధించి కాల్ చేసి వివరాలు అడగడం, మొబైల్ ఫోన్లలో పలు మోసాలకు సంబంధించిన యాప్ లు, పలు ఆన్లైన్ యాడ్స్ ద్వారా సైబర్ నేరగాళ్లు అకౌంట్లో నుండి డబ్బులు ఖాళీ చేస్తున్నారన్నారు. ఎప్పటికప్పుడు కొత్త పద్ధతులతో సైబర్ నేరాలకు పాల్పడుతున్నారన్నారు. డిజిటల్ పేమెంట్ల విషయంలో ప్రజలు జాగ్రత్త వహించాలని సూచించారు. పిల్లలకు ఫోన్లు ఇచ్చినప్పుడు తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని అన్నారు. సైబర్ మోసాలకు సంబంధించి ఎలాంటి అనుమానం వచ్చిన సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930కు సంప్రదించాలని లేదా స్థానిక పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేయాలని సూచించారు. బ్యాంక్ అధికారుల సూచనలు పాటించాలన్నారు. ప్రజలు అవగాహన పెంచుకోవడం ద్వారానే సైబర్ మోసాలకు అడ్డుకట్ట వేయచ్చని అన్నారు.

భారీ వర్షాలకు నాలాల పరిశీలన..

- నాగారం మున్సిపల్ కమిషనర్ రాజేంద్ర కుమార్..

నాగారం మున్సిపల్, జులై 25 (తెలంగాణ కెరటం) గురువారం రోజున నాగారం పురపాలక సంఘ పరిధిలోని బిఎంఆర్ ఇన్క్లేవ్, రాంపల్లి, చర్లపల్లి రోడ్ నందు గల నాలాలను మున్సిపల్ కమిషనర్ రాజేంద్రకుమార్ పరిశీలించారు. ఈ పరిశీలనలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

నాలాలను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ రాజేంద్ర..

రాయల చంద్రశేఖర్ అన్న అడుగుజాడల్లో నడుద్దాం

తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి: నారాయణపేట జిల్లా కేంద్రంలో భగత్ సింగ్ భవన్ లో కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ అన్న సంతాప సభ నిర్వహించడం జరిగింది. రాయల చంద్రశేఖర్ అన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు పార్టీ జిల్లా కార్యదర్శి బి. రాము ఈ కార్యక్రమానికి అధ్యక్షత సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ డివిజన్ కార్యదర్శి కాశీనాథ్ అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ రాష్ట్ర నాయకులు బి. రాము మాట్లాడుతూ కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ సి పి ఐ ఎం ఎల్ మాస్ లైన్ పార్టీ కేంద్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్, కేంద్ర కమిటీ సభ్యులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఏఐ పికేఎస్ రాష్ట్ర అధ్యక్షులుగా పని చేస్తూ తేదీ 16-7-2024 నా ట్రైన్ యాక్సిడెంట్ మరణించడం చాలా బాధాకరమైన విషయం అని అన్నారు ఆయన మరణం పార్టీకి రైతన్న ఉద్యమానికి తీరని లోటు కామ్రేడ్ చంద్రశేఖర్ అన్న అతని ఐదు దశాబ్దాల విప్లవ జీవితం ఆటుపోట్లు మధ్య, సిద్ధాంత వైరుధ్యాల మధ్య రాటుదేలిన మనిషి ఎన్నో నిర్బంధాలను జైళ్లను ధిక్కరించి ఉద్యమ జెండాను భుజానమోసిన విప్లవోద్యమ నాయకుడు కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ 68 సంవత్సరాల వయసులో అకాల మరణం పొందడం విషాదకరం బాధాకరమన్నారు. కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామానికి చెందిన కామ్రేడ్ గోపాల కృష్ణయ్య రాం బాయమ్మ గారల నాలుగవ పుత్రుడు ముగ్గురు అన్నలు ఒక అక్క ముగ్గురు చెల్లెలు చంద్రశేఖర్ తో సహా నలుగురు అన్నదమ్ములు ఉన్నారు చంద్రశేఖర్ అన్న 13-2-1957 తేదీన పిండి పోల్ గ్రామంలో జన్మించాడు ఈయన మరణించే నాటికి 68 సంవత్సరాల వయసు తను ఇంటర్ ఇడియట్ చదువుతున్నప్పుడే తన పెద్దన్న రాయల వెంకట నారాయణ గారు అన్న రాయల సుభాష్ చంద్రబోస్ గారి ఉద్యమ నేపథ్యంతో వారి స్ఫూర్తితో విప్లవోద్యమంలో రాజకీయంలోకి ప్రవేశించాడు డిగ్రీ ఖమ్మం ఎస్ ఆర్ అండ్ బి జె ఎన్ ఆర్ కళాశాలలో చదువుతున్నప్పుడు పి డి ఎస్ యు నాయకుడిగా విద్యార్థి సంఘం నాయకుడిగా ఎదిగాడు ఆ క్రమంలోనే కళాశాల ఎన్నికల్లో 1973 -74 ప్రాంతంలో విద్యార్థి సంఘం సహాయ కార్యదర్శిగా ఎన్నికయ్యాడు ఆ తర్వాత 1975 ఎమర్జెన్సీ నాటికి చదువు వదిలేసి విప్లవోద్యమ నిర్మాణం కోసం పార్టీ నిర్మాణం కోసం ఇల్లెందు ఖమ్మం కొత్తగూడెం పాల్వంచ హైదరాబాద్, వరంగల్ ఆంధ్రప్రదేశ్, ప్రాంతాల్లో పనిచేస్తూ పార్టీ నిర్మాణం కోసం కృషి చేసిన వ్యక్తి కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ అన్నారు. కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ 50 ఏండ్ల విప్లవ జీవితం ఎంతో గొప్పది. ఆచరణీయమైనది. రాయల చంద్రశేఖర్ అన్న ఆశయ సాధన కోసం పార్టీ పార్టీ శ్రేణులు పనిచేయాలని పిలుపునిచ్చారు

ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు, ఏం సలీం, కాళేశ్వర్, యాదగిరి, కిరణ్, బోయిన్పల్లి రాము, పార్టీ డివిజన్ నాయకులు, బి నరసింహ, భగవంతు, ప్రశాంత్, కొండ నరసింహులు, చెన్నారెడ్డి, బాలకృష్ణ, నారాయణ, ఏ నరసింహ, అరుణోదయ కృష్ణ, రాములు, సౌజన్య, సునీత, జయ, మంజుల, కెంచనారాయణ, కృష్ణయ్య, హాజీ మలాంగ్, వెంకట రాములు, ఉదయ్, సాయి, వెంకటేష్, చెన్నప్ప, రాజు,తదితరులు పాల్గొన్నారు

ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి.

నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్.

తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జులై 25): ప్రభుత్వ ఆసుపత్రులకు పలు రకాల రోగాలతో వచ్చే ప్రజలకు ఎల్లవేళల అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలను అందించాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ వైద్యులను ఆదేశించారు. గురువారం కల్వకుర్తి పట్టణ కేంద్రంలోని యాభై (50) పడకల ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలో మొత్తం ఎంత మంది వైద్యులున్నారు, విధులకు హాజరైన సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోజు ఎంతమంది రోగులకు వైద్య సేవలు అందిస్తున్నారని హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ శివరాంను వివరాలు అడిగితెలుసు కున్నారు. అనంతరం హాస్పిటల్లోని ఆపరేషన్ థియేటర్, రాజీవ్ ఆరోగ్యశ్రీ సెంటర్ డయాలసిస్ సెంటర్, ఓపి, అత్యవసర వైద్య విభాగాన్ని,పరిశీలించారు. ఆస్పత్రి లోని బ్లడ్ బ్యాంకు ను సందర్శించి రక్త నిల్వలు గురించి అడిగి తెలుసుకొన్నారు. ఎల్లప్పుడు ఆసుపత్రిలో అన్ని రకాల రక్త నిలువలను ఉంచుకోవాలని ఆదేశించారు. పాముకాటుతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న, వెల్దండ మండలం కోనేటి వారి తండా కు చెందిన లోక్య నాయక్, నుండి జ్వరంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తిమ్మాయిపల్లి కి చెందిన సాయి లకు, వివిధ రోగాలతో చికిత్స పొందుతున్న పలువురు రోగులను కలెక్టర్ అందుతున్న చికిత్స వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి సరఫరా కావలసిన మందులు అందుతున్నాయా లేదా అని పూర్తి సమాచారాన్ని అందజేయాలని ఆదేశించారు. ఎప్పుడు ఎలాంటి సమస్యలతో రోగులు వస్తారో తెలియని పరిస్థితి కాబట్టి వైద్యులు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. ఈ సీజన్లో డెంగీ, మలేరియా వంటి జ్వరాలు ప్రబలే అవకాశం ఉన్నందున అంటువ్యాధులు ప్రబలే గ్రామాల్లో అత్యవసర వైద్యసేవలు నిర్వహించి పరిస్థితులు సాధారణ స్థితికి వచ్చే విధంగా వైద్యాధికారులు నిరంతర పర్యవేక్షణ చేయాలని అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా ఇప్పటివరకు ఎంతమందికి వైద్య సహాయం అందించారని కలెక్టర్ వైద్యులను అడిగి తెలుసుకున్నారు. గర్భిణీలకు నార్మల్ డెలివరీలు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఆస్పత్రి పరిసరాలను అత్యంత పరిశుభ్రంగా ఉంచాలని సూపరింటెండెంట్ ని ఆదేశించారు. హాస్పిటల్ లో ఏమైనా సమస్యలు ఉంటే తమకి తెలియజేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ సిబ్బంది కి సూచించారు. కలెక్టర్ వెంట ఆసుపత్రి సూపరిండెంట్ శివరాం, డాక్టర్ అన్నపూర్ణ, డాక్టర్ స్వర్ణలత, డాక్టర్ రోహిత్ తదితరులు ఉన్నారు.

సీజనల్ వ్యాధులు సమర్థవంతంగా ఎదుర్కోవడానికి జిల్లా యంత్రాంగం సమాయత్తమై పనిచేస్తుంది.

- రోగులకు మెరుగైన సేవలు అందించాలి.
- ప్రజా ఆరోగ్య రక్షణ పై వైద్య శిబిరాల ద్వారా నివారణ మార్గాలు అన్వేషించాలి.
- ఇంటింట సర్వే ద్వారా జ్వర పీడితులను గుర్తించి చికిత్సలు అందిస్తున్నాం.
- వ్యాధులు కాలాన్ని దృష్టిలో పెట్టుకుని వైద్యాధికారులు తమ కర్తవ్యం బాధ్యతను చిత్తశుద్ధితో నిర్వహిస్తున్నారు.
- పరిసరాల పరిశుభ్రతపై పగడ్బందీగా చర్యలు.
- వైద్య ఆరోగ్యశాఖ ద్వారా ప్రజలకు అందజేయు వైద్య సేవలు గురించి వివరించిన కలెక్టర్.
- రామాయణపేట మండలం సుతార్ పల్లి లో వైద్య శిబిరాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్.

తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి జూలై 25: సీజనల్ వ్యాధులను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి జిల్లా యంత్రాంగం సమాయత్తమై పనిచేస్తుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. గురువారం రామాయంపేట మండలం సుతార్ పల్లి లో వైద్య ఆరోగ్య శాఖ ద్వారా ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని కలెక్టర్ పరిశీలించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రామాయణపేట మండలంలో ప్రజలు సీజనల్ వ్యాధులతో బాధపడుతున్నారని క్షేత్రస్థాయిలో వైద్య ఆరోగ్యశాఖ ద్వారా హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేసి వైద్యాధికారులతో చికిత్సలు అందించడం జరుగుతుందని ప్రజలు ఎవరు అదే రేపడవద్దని చెప్పారు జ్వరాలు బారిన పడే ప్రజలకు రక్త నమూనాలను సేకరించి టెస్టుల ద్వారా వ్యాధుల నిర్ధారణకు వచ్చి తద్వారా చర్యలు చేపడతామని అన్నారు.

రామాయంపేట మండలంలో ప్రజలకు టైఫాయిడ్ ఉన్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ద్వారా తెలుసుకున్నట్లు చెప్పారు. వాటర్ శాంపిల్స్ కూడా తీసుకుని టెస్ట్ కు పంపించడం జరిగిందని చెప్పారు. శుక్రవారం జిల్లాలో ఫ్రైడే ఫ్రైడే చేపడుతున్నట్లు వివరించారు శనివారం ప్రత్యేక గ్రామసభ శానిటేషన్ పై నిర్వహిస్తున్నట్లు చెప్పారు అన్ని గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు ఫ్రైడే రైడేలో పాల్గొనాలని వివరించారు. జిల్లాలో ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత పై దృష్టి సారించాలని నీళ్లు నిల్వ ఉండకుండా చూసుకోవాలని చేతులు సబ్బుతో శుభ్రంగా కడుకోవాలని ప్రభుత్వ యంత్రాంగం తరపున సీజనల్ వ్యాధుల నుండి ప్రజలను రక్షించడానికి పగడ్బందీగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

పరిసరాల పరిశుభ్రత పై ప్రత్యేక దృష్టి సారించామని చెప్పారు

జ్వర పీడితులు ఇంటింటా సర్వేలో భాగంగా ఆశ, ఏఎన్ఎం ,మెడికల్ ఆఫీసర్ సమన్వయంతో నిర్వహిస్తున్నామన్నారు. ప్రజల రక్త నమూనాల ద్వారా వ్యాధుల తీవ్రతను బట్టి జిల్లా ఆస్పత్రికి రిఫర్ చేసి చికిత్సలు అందిస్తామన్నారు. జిల్లాలో డెంగ్యూ కేసులు తక్కువగా ఉన్నాయని, దోమల నివారణకు పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారించాలన్నారు. ప్రభుత్వానికి మెడికల్ సిబ్బందికి పంచాయతీ అధికారులకు ప్రజలు సహకారం అందించాలన్నారు. ప్లేటిలెట్స్ తగ్గితే డెంగ్యూ అని ప్రజలు భయభ్రాంతులకు గురి కావద్దని ప్రజారోగ్య రక్షణ పై వైద్య ఆరోగ్యశాఖ శాఖ చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీరామ్ సంబంధిత వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలు నెరవేర్చాలి

- దేవాదాయ, ప్రభుత్వ భూములను పరిరక్షించాలి
- బిజెపి ఆధ్వర్యంలో కమిషనర్ కు వినతి పత్రం

తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, జూలై,25 : రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని, కోరుట్ల పట్టణంలోని ప్రభుత్వ భూముల పరిరక్షించాలని కోరుతూ బీజేపీ కోరుట్ల పట్టణ శాఖ ఆధ్వర్యంలో గురువారం మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీల అమలులో భాగంగా కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని, గృహలక్ష్మి పథకం ద్వారా మహిళలకు 2,500 రూపాయల ఆర్థిక సాయం అందించాలని కోరారు. పాత పెన్షన్లు 2,000 పెన్షన్ వచ్చే వారికి 4,000 పెన్షన్ ఇవ్వాలని, గృహ జ్యోతి పథకం రేషన్ కార్డు లేని ప్రతి ఒక్క కుటుంబానికి అమలు చేయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగులకు వెంటనే నాలుగు వేల నిరుద్యోగ భృతి చెల్లించాలని, అర్హులందరికీ బీడీ, వృదాప్య, వితంతు, దివ్యాంగులకు కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని కోరారు. కళ్యాణ లక్ష్మీ పథకంలో భాగంగా లక్ష రూపాయలతో పాటు తులం బంగారం అందించాలని, మహిళలకు స్కూటీలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. కోరుట్ల పట్టణానికి చెందిన దేవదాయ శాఖ భూములు, ప్రభుత్వ భూములను కబ్జాలకు గురి అవుతున్న భూములను కాపాడాలని కోరారు. మున్సిపల్ కి సంబంధించిన 10% భూములను గుర్తించి అక్కడ బోర్డులు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలో భాగంగా ఇచ్చిన ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని అన్నారు. కుమ్మరి కుంట, లక్ష్మణ కుంట, చిలుక చెరువు, తాళ్ళ చెరువు కబ్జాలకు గురి కాకుండా వాటి హద్దులు నిర్మించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే త్వరలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆర్డిఓ, తహసిల్దార్, మున్సిపల్ కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్, పార్లమెంట్ కో కన్వీనర్ నీలి గాయత్రి, మహిళా మోర్చ ఉపాధ్యక్షురాలు మడవేని స్వప్న, మహిళ నాయకులు చెట్టిపెల్లి మమత, గడ్డం సంధ్య, చిట్యాల లత, అధికార ప్రతినిధులు పీసరి నర్సయ్య, తిరుమల వాసు, కస్తూరి లక్ష్మి నారాయణ, సుధవేణి మహేష్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మడవేని

నరేష్, కౌన్సిలర్ పెండెం గణేష్, ప్రధాన కార్యదర్శిలు ఇట్యాల నవీన్, చెట్లపెల్లి సాగర్, సీనియర్ నాయకులు మాసం ప్రసాద్, జక్కుల జగదీశ్వర్, చిరుమల్ల ధనుంజయ్, రాచమడుగు శ్రీనివాసరావు, పట్టణ ఉపాధ్యక్షులు ఎర్ర రాజేందర్, కంటం ఉదయ్, అదిపెల్లి మహేష్, వల్లజి నాగేష్, గుద్దేటి రాజేందర్, చెట్పెల్లి ఓం ప్రకాష్, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు కలల సాయి చందు, ఓబీసీ మోర్చ ఉరుమడ్ల చరణ్, తునికీ భాస్కర్, ఆకుల రంజిత్, బెజ్జారపు ఆంజనేయులు, పిసరి అనిల్, గిన్నెల అశోక్, తులసి కృష్ణ, సడిగే మహేష్, బెక్కమ్ అశోక్, దమ్మ సంతోష్, ఆర్మూర్ వినోద్, తహేర్, యాద గౌడ్, చాంద్ పాషా, గోపాల్, దుర్గ ప్రసాద్, గోనెల రాజశేఖర్, గుగ్గిల అశోక్, గుండెటీ సాయి, సంకు రమేష్, బీజేపీ, బిజేవైయం నాయకులు పాల్గొన్నారు.

వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తూ

- అన్నదాతలకు ఆలంబనగా నిలుస్తూ ప్రజాప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ నూటికి నూరు శాతం రైతు పక్షపాత బడ్జెట్.
- ప్రజలఆకాంక్షలు ,రాష్ట్రాభివృద్ధి
- పేదల సంక్షేమాన్ని సమన్వయం చేసుకుని రూపొందించిన బడ్జెట్ ఇది.
- ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ.

తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జులై 25): వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తూ అన్నదాతలకు అండగా నిలుస్తూ ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ నూటికి నూరు శాతం రైతు పక్షపాత బడ్జెట్ అని ప్రజల ఆంక్షలు రాష్ట్ర అభివృద్ధి పేదల సంక్షేమాన్ని సమన్వయం చేసుకొని బడ్జెట్ రూపొందించారని నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. గురువారం తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ పై ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ ఆరు గ్యారెంటీలకు హామీ పత్రం ఈ బడ్జెట్ అనిఆర్భాటపు అంకెలు కాదు, వాస్తవపు లెక్కల బడ్జెట్ ఇది అని అన్నారు. కేంద్రం వివక్ష వల్ల గత ప్రభుత్వ ఆర్థిక విధ్వంసాల మధ్య తెలంగాణ ఆకాంక్షలు నెరవేర్చేలా ఈ బడ్జెట్ ను డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖమాత్యులు శ్రీ మల్లు భట్టీ విక్రమార్క రూపొందించారని, వారి

బృందానికి నా అభినందనలు తెలిపారు.

దమ్మాయిగూడ ప్రభుత్వ పాఠశాలలో మెదడు వాపు టీకాలు..

– చైర్ పర్సన్ వసుపతి ప్రణిత శ్రీకాంత్ గౌడ్ చేతుల మీదుగా..

కీసర / దమ్మాయిగూడ, జులై 25 (తెలంగాణ కెరటం) మెదడు వాపు రాకుండా దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని దమ్మాయిగూడ ప్రభుత్వ పాఠశాలలో మెదడు వాపు నివారణ నిమిత్తం చైర్ పర్సన్ వసుపతి ప్రణిత శ్రీకాంత్ గౌడ్ చేతుల మీదుగా చిన్నారులకు జే ఈ టీకా కార్యక్రమం నిర్వహించారు. నేటి నుండి ఆగస్టు 14 వరకు జేఈ టీకా కార్యక్రమాలు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ప్రభుత్వ పాఠశాలలో, 6 నుండి 15 సంవత్సరాల విద్యార్థులకు, అంగన్వాడి పాఠశాలలో ఒకటి నుండి ఐదు సంవత్సరాల పిల్లలకు జే ఈ టీకాలు వేయనున్నారు. ప్రతి ఒక్క విద్యార్థి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్, స్థానిక వార్డు కౌన్సిలర్

మెదడు వాపు టీకా వేస్తున్న దృశ్యం..

రామారం శ్రీహరి గౌడ్, సిస్టర్ రేచల్, ఆశవర్కర్స్, సానిటరీ ఇన్స్పెక్టర్ ప్రభు, అధ్యాపకులు పాల్గొన్నారు.

బాల్య స్నేహితుల ఔదార్యం

– మరణించిన మిత్రుడి కుటుంబానికి 30,000 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేత.

తెలంగాణ కెరటం చిగురుమామిడి మండల ప్రతినిధి జులై 25 చిన్ననాటి స్నేహితుడు అనారోగ్యంతో మరణించగా ఆ స్నేహితుడి కుటుంబాన్ని ఆదుకోవాలని మంచి ఉద్దేశంతో తన బాల్య మిత్రులంతా కలిసి కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. చిగురుమామిడి మండలం రామంచ గ్రామానికి చెందిన కందుకూరి యాదగిరి (36) జీవనోపాధికై హైదరాబాద్ లోని ఫార్మ కంపెనీలో ఉద్యోగం చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఈ క్రమంలో కిడ్నీ సంబంధిత వ్యాధికి గురై ఇటీవల మరణించడం జరిగింది. తన 2002 టెన్త్ క్లాస్ బ్యాచ్ బాల్య మిత్రులందరు కలిసి 30,000 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని యాదగిరి కుటుంబ సభ్యులకు అందజేశారు. చిన్న వయసులో తండ్రిని కోల్పోయిన యాదగిరి కుమారులను చూసి బాధపడ్డారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జక్కుల బాబు, ముంజ ప్రకాష్, పోతరాజు మునీందర్, ములుపాల నరసయ్య, మూలపాల శ్రీనివాస్, దొబ్బల కిరణ్ కుమార్, తుంగ సదానందం పాల్గొన్నారు.

మాజీ పీసీసీ అధ్యక్షులు జానారెడ్డిని కలిసిన ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కమిటీ

దుబ్బాక:జూలై25,(తెలంగాణ కెరటం)తెలంగాణ ఉద్యమకారులకి ఇచ్చిన హామీలను అసెంబ్లీ సమావేశాలలో ప్రకటించాలని. మద్దతు ఇవ్వాలని మాజీ పిసిసి కుందూరు జానారెడ్డిని గురువారం హైదరాబాదులో ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కమిటీ అధ్యక్షులు డాక్టర్" చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కలిసి ఉద్యమకారులకు ఇచ్చిన హామీలపై అసెంబ్లీలో ప్రస్తావించే విధంగా మీరు సహకరించాలని కోరగా. వారు స్పందించి నా వంతు సహాయం అందిస్తానని. నేను ఉద్యమకారుడునేనని నా వంతు గా రాష్ట్ర ముఖ్యమంత్రి తో మేనిఫెస్టో చైర్మన్ దుద్దిల్ల శ్రీధర్ బాబు తో మాట్లాడుతానని తెలిపారు. ఈ

కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పటోళ్ల సురేందర్ రెడ్డి, మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు పోతు జ్యోతి రెడ్డి,ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కొంతం యాదిరెడ్డి,ఇంద్ర కుమార్ జానకి రెడ్డి,టఫ్ ఛానల్ ప్రెసిడెంట్ భాస్కర్, నరేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సిపిఐ రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి.

– సిపిఐ నారాయణపేట జిల్లా కార్యదర్శి కొండన్న .

తెలంగాణ కెరీటం నారాయణపేట ప్రతినిధి. జూలై 26 , 27 న రెండు రోజుల పాటు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాల రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని సిపిఐ నారాయణపేట జిల్లా కార్యదర్శి కొండన్న కోరారు. ఇట్టి శిక్షణా తరగతుల కార్యక్రమానికి మండల శాఖ , గ్రామ శాఖ , డివిజన్ శాఖ ల కార్యదర్శులూ/ప్రజా సంఘాల బాధ్యులు తప్పనిసరిగా హాజరుకావాలని ఆయన కోరారు. ఇట్టి శిక్షణా తరగతులు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని జిల్లా రైస్ మిల్ అసోసియేషన్ భవనంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇట్టి కార్యక్రమానికి సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి , ఎమ్మెల్యే కూనం నేని సాంబశివ రావు గారు ముఖ్య అతిథిగా హాజరవుతారని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా సిపిఐ మాజీ రాష్ట్ర కార్యదర్శి , జాతీయ సమితి సభ్యులు , మాజీ

శాసన సభాపక్ష నేత చాడా వెంకటరెడ్డి, మునుగోడు మాజీ ఎంఎల్ఏ పల్లా వెంక రెడ్డి , సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాలనర్సింహ గార్లతో పాటు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాల కార్యదర్శులు హాజరవుతారని ఆయన పేర్కొన్నారు.

ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

అదనపు కలెక్టర్ మయాంక్ మితల్.

తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి: ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ శ్రద్ధ వహించాలని, ఆరోగ్యంగా ఉంటే జీవితంలో ఏదైనా సాధించ వచ్చని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాయాంక్ మిత్తల్ అన్నారు. గురువారం నారాయణపేట జిల్లా కేంద్ర సమీపంలోని సింగారం గేట్ వద్ద గల దామరగిద్ద మండల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల సిబ్బంది, అలాగే దామరగిద్ద మండల కేంద్రంలోని కేజీబీవీ సిబ్బందికి ఏర్పాటు చేసిన వైద్య ఆరోగ్య శిబిరాన్ని గురువారం ఆయన సందర్శించారు.

శిబిరంలో ఆయా పాఠశాలల సిబ్బందికి ఏ ఏ ఆరోగ్య పరీక్షలు చేస్తున్నారని వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. శిబిరంలో అందుబాటులో ఉంచిన మందులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ గరిమా నరుల, జిల్లా వైద్య

ఆరోగ్యశాఖ అధికారి డా. సౌభాగ్య లక్ష్మి, జిసిడిఓ పద్మ నళిని, ఆయా పాఠశాలల హెచ్ ఎం లు, అధ్యాపక బృందం, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బడ్జెట్ అన్ని వర్గాలకు లాభం చేకూర్చే విధంగా ఉంది.

- కుంద మల్లికార్జున్ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి.

తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జులై 25): ఎస్సీ సంక్షేమం కోసం అధిక నిధులు కేటాయించడం హర్షించదగ్గ విషయం అని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కుంద మల్లికార్జున్ అన్నారు.ఆర్థిక మంత్రి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వం లో ప్రవేశ పెట్టిన బడ్జెట్ అన్ని వర్గాలకు ఆమోద యోగ్యం గా ఉంది అని అన్నారు.వ్యవసాయ , విద్య రంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చారు అని అన్నారు.ఎన్ని కల లో ఇచ్చిన హామీలు అమలు చేస్తారని అన్నారు.. రుణ మాఫీ, ఆగస్టు 15 లోపు 2 లక్షల మాఫీ పూర్తీ అవుతుంది అని అన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గారికి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కి.అచ్చంపేట ఎంఎల్ఏ వంశీకృష్ణ గారికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు..ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షుడు చింతల రాజ్ గోపాల్, మండల లోక నాదం పాల్గొన్నారు.

భూసేకరణ పనులు వేగవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.

తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి. పెండింగ్ లో ఉన్న భూసేకరణ పనులు త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో నీటిపారుదల శాఖపై సమీక్ష సమావేశం నిర్వహించారు. 57.44 ఎకరాల భూమి సేకరణ పనులు పెండింగ్ ఉన్నాయన్నారు. 82.35 ఎకరాల భూసేకరణకు సంబంధించిన డబ్బులు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు నారాయణపేట పరిధిలో ఉన్నాయని తెలిపారు. జూరాల డ్యాం పునరావాస కేంద్రాల ప్రాంతాలైన మక్తల్ మండలంలోని అనుగొండ అంకెన్ పల్లి, ధాదన్ పల్లి భూసేకరణ కు సంబ%శీ%దించి డబ్బులు త్వరలోనే వచ్చే ఆస్కారం ఉందని ఆమె తెలిపారు. ఈ సమావేశంలో డి.ఎస్ ఈ బాలరాజు,ఈ ఈ బ్రహ్మానంద, సంజీవప్రసాద్ డి. ఈ. ఈ., ఏ. ఈ. ఈలు తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్లో మైనార్టీల సంక్షేమానికి 3003 ఐఎన్టీయూసీ హర్షం.

తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జులై 25): తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశంలో గురువారం తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ లో మైనార్టీలకు 3003 కోట్లు కేటాయించడంపై అచ్చంపేట ఐ ఎన్ టి యు సి తాలూకా అధ్యక్షులు మహబూబ్ అలీ టౌన్ అధ్యక్షులు గౌస్ పాషా మండలం నేతలు మౌలానా గురువారం ఒక ప్రకటనలో తమ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఐఎన్టీయూసీ నాయకులు మాట్లాడుతూ గత పాలకులు ముస్లిం మైనారిటీలకు ఎలాంటి అభివృద్ధి చేయలేదని, ఆనాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉన్నప్పుడు ముస్లిం మైనారిటీలకు నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించినందుకు ఎంతోమంది యువకులు ఉద్యోగాలు చేసుకుంటున్నారని, ఈనాటి వరకు రాజశేఖర్ రెడ్డిని ముస్లిం మైనారిటీలు గుండెల్లో పెట్టుకున్నారని రాజశేఖర్ రెడ్డి ని జన్మజన్మకు మర్చిపోలేమన్నారు. అదేవిధంగా ఈనాడు యువ నాయకులు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ముస్లిం మైనారిటీలకు అభివృద్ధి కొరకు 3,300కోట్లు కేటాయించడంపై అచ్చంపేట ఐఎన్టియుసి అచ్చం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డికి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క కి అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ కి రుణపడి ఉంటామని చిన్నచిన్న వ్యాపారాలు చేసి బ్రతకడానికి ఇది ఎంతోదోహదపడుతుందని అన్నారు. అచ్చంపేటలో కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనార్టీలు ఎంతో ఆనంద ఉత్సవాలతో సంబరాలుచేసుకుంటున్నామనికాంగ్రెస్ ప్రభుత్వం ఏ పార్టీ వాళ్ళ అని చూడకుండా అన్ని పార్టీల్లో ఉండే మైనారిటీలకు ఇది ఎంతో దోహదపడుతుందని, అందుకనే కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉంటామన్నారు. ముస్లిం మైనారిటీలు పెద్ద ఎత్తున హర్షం వ్యక్తం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి తాలూకా అధ్యక్షులు మహబూబ్ అలీ, అచ్చంపేట టౌన్ ఐ ఎన్ టి సి అధ్యక్షులు గౌస్ పాషా, అచ్చంపేట మండల ఐఎన్టీయూసీ ఉపాధ్యక్షులు మౌలానా, తదితరులు ఉన్నారు.

ఈనెల 26న నిర్వహించాల్సిన కేజీబీవీ సరుకుల టెండర్ ప్రక్రియ వాయిదా.

- డిఈఓ గోవిందరాజులు.

తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూలై 25): జిల్లాలోని కస్తూర్బా బాలికల విద్యాలయాలు(కేజీబీవీ), అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్(యుఆర్ఎస)కు ఈ విద్యా సంవత్సరానికి సంబంధించిన వివిధ సరుకుల సరఫరా కోసం ఈనెల 26న నాగర్ కర్నూల్ కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ కే సీతారామారావు ఆధ్వర్యంలో నిర్వహించనున్న టెండర్లను తెరిచే ప్రక్రియను వాయిదా చేసినట్లు డీఈఓ గోవిందరాజులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని 20కేజీబీవీలకు, ఒక అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలకు 2024-25 విద్యా సంవత్సరానికి సరుకులు పండ్లు, కూరగాయలు, గుడ్లను పంపిణీ చేసేందుకు టెండర్ దాఖలు చేసిన టెండర్దారులు, కేజీబీవీల ప్రత్యేక అధికారులు ఇట్టి విషయాన్ని గమనించాలని ఆయన తెలిపారు.టెండర్లను తెరిచే తదుపరి తేదీని తర్వాత ప్రకటించనున్నట్లు డిఇఓ గోవిందరాజులు తెలిపారు.

చారిత్రాత్మకమైన ప్రగతిశీల బడ్జెట్

- జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు

తెలంగాణ కెరటం పిట్లం ప్రతినిధి జూలై 25 ఈరోజు అసెంబ్లీలో డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రివర్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారు ప్రవేశ పెట్టిన తెలంగాణ రాష్ట్ర 2024-2025 వార్షిక బడ్జెట్ ఎంతో చారిత్రాత్మకమైనదని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు గారు అన్నారు.. ప్రతి ఒక్క రంగానికి ప్రాధాన్యత నిస్తూ కేటాయింపులు చేయడం జరిగిందని , అన్ని వర్గాలకు సమతుల్యమైన, ఆమోదయోగ్యమైన బడ్జెట్ అంటూ హర్షం వ్యక్తం చేశారు.. వ్యవసాయ రంగానికి రంగానికి, విద్యా రంగానికి, నీటి పారుదల రంగానికి మరియు ఎస్సీ ఎస్టీ సంక్షేమానికి పెద్ద పీట వేయడం శుభపరిణామం అని అన్నారు..

అందరికీ ఆమోద యోగ్యమైన తెలంగాణ రాష్ట్ర బడ్జెట్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్.. తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 25: నేను సలహాదారుగా ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వెల్ఫేర్ శాఖలకు తగిన ప్రాధాన్యం లభించేలా ప్రయత్నం చేశాను మైనార్టీ శాఖకు 3003 కోట్లు ఎస్సీ సంక్షేమానికి 33124కోట్లు ఎస్టీ సంక్షేమానికి 17056 కోట్లు బీసీ సంక్షేమానికి 9200 కోట్లు రెండు లక్షల 91,వేల 159 కోట్లతో అన్ని వర్గాలకు సముచిత న్యాయం చేసే విధంగా తెలంగాణ బడ్జెట్ వ్యవసాయ అనుబంధ రంగానికి పెద్ద పీట వేస్తూ 72,659 కోట్లు కేటాయించారు స్త్రీ శిశు సంక్షేమానికి 2736 కోట్లు వైద్య ఆరోగ్య శాఖకు 11,468 కోట్లు విద్య రంగానికి 21292 కోట్లు నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించే ఉద్దేశంతో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామన్నారు. వ్యవసాయ రంగానికి నీటిని అందించడానికి నీటిపారుదల శాఖకి 22301 కోట్లు కేటాయించి రైతు పక్షపాతి ప్రభుత్వంగా ముద్ర వేసుకున్నాం పట్టణాభివృద్ధి తో పాటు పల్లెల అభివృద్ధికి బడ్జెట్లో పెద్దపీట వేశారు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పూర్తిస్థాయి వార్షిక బడ్జెట్లో మహిళల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇచ్చాం

వారిని కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో పలు పథకాలను ప్రాతిపాదించిన రేవంత్ సర్కారు. గ్రామీణ మహిళాభివృద్ధికి ఇందిరా మహిళా శక్తి పథకం తీసుకువస్తున్నట్లు ప్రకటన చేశారు. ఈ పథకం ద్వారా 63 లక్షల మంది మహిళలకు లబ్ది చేకూరాలనేది ప్రభుత్వం లక్ష్యం. స్త్రీ నిధి ఏర్పాటు, బ్యాంకులతో అనుసంధానం సహా వివిధ మార్గాల ద్వారా ఆర్థిక సహాయాన్ని అందజేయనున్నారు. ఈ పథకం ద్వారా మహిళలకు ఆసక్తి ఉన్న రంగాల్లో వృత్తి, నైపుణ్య శిక్షణ ఇప్పించడంతో పాటు బ్రాండింగ్, మార్కెటింగ్‌లలో మెలకువలు నేర్పించేందుకు సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తుంది డ్వాక్రా మహిళ సంఘాలకు బీమా సౌకర్యం కల్పిస్తున్నాం హైదరాబాద్ మెట్రో కు భారీగా నిధులు కేటాయించాం పాతబస్తీ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించారు భూమిలేని నిరుపేద రైతు కూలీలకు సంవత్సరానికి 12,000 రూపాయలు అందించే బృహత్తర కార్యక్రమాన్ని ఈ సంవత్సరంలోనే ప్రారంభించబోతున్నాం. ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి రంగాలకే బడ్జెట్‌లో అధికంగా నిధులు కేటాయించారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీ హామీల అమలుకు దాదాపుగా రూ.50 వేల కోట్లకు పైగా నిధులు ముఖ్యంగా రుణమాఫీకి రూ.30 వేల కోట్లు, రైతు భరోసా పథకానికి రూ.15 వేల కోట్లతో కలిపి ఒక్క వ్యవసాయ శాఖకే అత్యధికంగా రూ.50 వేల కోట్లకు పైగా నిధులు సంక్షేమ శాఖలన్నింటికీ కలిపి రూ.40 వేల కోట్లు, సాగు నీటి రంగానికి రూ.29 వేల కోట్లు, విద్యుత్ శాఖకు రూ.15 వేల కోట్లు, వైద్యశాఖకు రూ.15 వేల కోట్లు, ఇందిరమ్మ ఇండ్ల పథకం కోసం గృహనిర్మాణశాఖకు రూ.8 వేల కోట్ల నిధులు కేటాయించారు

బాల్కొండ చిట్టాపూర్ శ్రీరాంపూర్

- గ్రామాలలో పరిశుభ్రత పారిశుధ్య పనుల పరిశీలన

తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి జులై 25 : నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండలంలోని చిట్టాపూర్, శ్రీరాంపూర్ గ్రామాలలోగురువారం రోజున బాల్కొండ మండల ఎంపిఓ గంగ మోహన్, చిట్టాపూర్, శ్రీరాంపూర్, బాల్కొండ, గ్రామాల కార్యదర్శులు రజనీకాంత్, గణేష్, సాయి కృష్ణలు ఆ గ్రామాలను సందర్శించి పారిశుద్ధం సమస్యలను పరిశీలించారు. అంతేకాకుండా ఆయా గ్రామాలలో పారిశుద్ధ కార్మికులతో, ఉపాధి హామీ కూలీలతో, గ్రామంలోని నీటి నిలువ గుంతలలో మొరం,మట్టి, పోయించి చదును చేయించారు. గ్రామంలోని ప్రధానా వీధుల గుండా నీటి నిల్వ లేకుండా పారిశుద్ధ పనులను శుభ్రం చేయించారు. అలాగే ప్రతి వీధిలో పారిశుద్ధం పనులు చేపట్టారు. ప్రభుత్వ పాఠశాలల్లో, అంగన్వాడి కేంద్రాల్లో, పలు ప్రభుత్వ కార్యాలయాల వద్ద, గ్రామాలలో,చెత్త చెదారం , పిచ్చి మొక్కలు, ముళ్ళ పొదలను తొలగింప చేశారు. మురుగు కాల్వాలలో, సి.సి. డ్రైనేజీలలో చెత్త చెదారాన్ని తొలగింపజేసి, చెత్తని దూర ప్రాంతంలో గల డంపింగ్ యార్డులో పారవేశారు. మురుగు కాల్వలలో, సీ.సీ డ్రైనేజీలలో బ్లీచింగ్ పౌడర్ చల్లించి, పాకింగ్ మిషన్ ద్వారా స్ప్రే చేయించారు. ఇంటింటికి తిరుగుతూ, ఇంటి చుట్టూ చెత్తాచెదారాన్ని బుట్టలలో వేసుకోవాలని, జిపి ట్రాక్టర్ వచ్చినప్పుడు ట్రాక్టర్లలో వెయ్యాలని అధికారులు సూచించారు. అంతేకాకుండా నీటి కుండీలలో నీరు నిలువ ఉండకుండ చూసుకోవాలని ఇంటింటికి తిరుగుతూ అవగాహన కల్పించారు. ఇంటి చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఇంటి కుటుంబ సభ్యులకు ఆయా గ్రామాల కార్యదర్శులు గ్రామస్తులకు, కుటుంబ సభ్యులకు వివరించారు.

ప్రజా సేవకుడు న్యాయవాది జాజాల రమేష్

- పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలిపిన న్యాయవాదులు

తెలంగాణ కెరటం జులై 25 దర్మపురి నియ్జెజక వర్గ ప్రథినిది ఇండియన్ లీగల్ అసోషియేషన్ జగిత్యాల జిల్లా జాయింట్ సెక్రటరీ న్యాయవాది జాజాల రమేష్- అనుష ల పెళ్లి రోజు సందర్భంగా జగిత్యాల జిల్లా ధర్మపురి న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో రమేష్ నివాసంలో పలువురు న్యాయవాదులు నేతలు వేరు వేరుగా కలిసి కేకు కట్ చేయించి దంపతులకు పెళ్ళి రోజు శుభాకాంక్షలు తెలిపారు ఈ సంధర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ కక్షిదరుల కోసం ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం రమేష్ చేస్తున్న సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ రౌతు రాజేష్, ఉపాధ్యక్షుడు రామడుగు రాజేష్, సెక్రటరీ బందెల రమేష్, జాయింట్ సెక్రటరీ మామిడాల శ్రీకాంత్ , సీనియర్ న్యాయవాది గడ్డం లింగారెడ్డి అలుక వినోద్, క్రీడ కార్యదర్శి బత్తిని ఇంద్రకరణ్ , న్యాయవాదులు సాంబరాజుల కార్తీక్, గుడ జితేందర్ రెడ్డి,వడ్లకొండ మహేందర్,సుంకం రాజు , కస్తూరి శరత్ , కలమడుగు కిర్తి తదితరులు పాల్గొన్నారు

బేకరీ ప్రారంభోత్సవం

బేకరీని ప్రారంభిస్తున్న మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్

జవహర్ నగర్, జులై 25 (తెలంగాణ కెరటం) మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్ చేతుల మీదుగా 28వ డివిజన్ వాస్తవ్యులు స్వామి బేకిరిని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో బూడిద వెంకటేష్, కిషోర్, రవి, శ్రీను, స్వామి, అశోక్, పాస్టర్ శ్రీను, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాల ప్రయోజనాలే లక్ష్యంగా బడ్జెట్

తెలంగాణ కెరటం : నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి జులై 25 సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి రాష్ట్ర బడ్జెట్‌లో రైతు , విద్యా, సంక్షేమ రంగాలకు సీఎం రేవంత్ రెడ్డి పెద్దపీట వేశారని గురువారం ఒక ప్రకటనలో కంగ్టి మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర బడ్జెట్ పేద ప్రజలకు సంతృప్తినిచ్చిందని. రాష్ట్ర బడ్జెట్ పేదల బడ్జెట్ , కేంద్ర బడ్జెట్ ధనికుల బడ్జెట్ అని అన్నారు. పేదల కోసం బడుగు బలహీన వర్గాల కోసం అన్ని వర్గాల సంతృప్తి పరిచిన రాష్ట్ర బడ్జెట్ బడ్జెట్లో అన్ని రంగాలకు సంబంధించినటువంటి సమస్యలను అంశాలను పరిగణలో తీసుకొని రూపొందించిన భారీ బడ్జెట్ ను ప్రజలందరూ కూడా ఆనందంగా స్వాగతం పలుకుతున్నట్టు తెలిపారు. నియోజకవర్గంలో రైతులు రుణమాఫీతో చాలా సంతోషంగా ఉన్నారని రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసినటువంటి ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. కానీ కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వంపై క్షపూరితంగా వ్యవహరిస్తూ రాష్టానికి రావాల్సిన బడ్జెట్ను ఇవ్వకుండా తీవ్రమైన నష్టాన్ని కలిగించిందని నిజంగా బిజెపి పార్టీకి తెలంగాణ రాష్ట్రంపై చిత్తశుద్ధి ఉండి ప్రేమ ఉంటే కచ్చితంగా తెలంగాణ రాష్టానికి బడ్జెట్లో ఎందుకు నిధులు కేటాయించలేదని ప్రశ్నించారు నిజంగా బిజెపి పార్టీ లో గెలిచిన ఎంపీలు ఈరోజు తలదించుకోవాల్సిన సమయం వచ్చింది తెలంగాణ ప్రజలపై ప్రేమ నమ్మకం ఉంటే కచ్చితంగా వాళ్ళు బిజెపి పార్టీ సభ్యత్వానికి వాళ్ళు ఎంపీ పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

ఆరు గ్యారంటీ లకు అభయ హస్తం తెలంగాణ బడ్జెట్

తెలంగాణ కెరటం మెదక్ జిల్లా ప్రతినిధి :- ఈ రోజు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం ఆర్థిక శాఖమాత్యులు శ్రీ మల్లు భట్టీ విక్రమార్కులు అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేల ఆరు గ్యారంటీ లకు అభయ హస్త తెలంగాణ బడ్జెట్ మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ అన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను ప్రవేశ పెట్టిన బడ్జెట్...అన్ని రంగాల అభివృద్ధికి, అన్ని వర్గాల సంక్షేమానికి, ఉపయోగపడే విధంగా పూర్తి సమతుల్యతతో ఉన్నది. రాష్ట్ర ఆదాయ వనరులకు, అవసరాలకు, ప్రభుత్వ లక్ష్యాలకు నడుమ సమన్వయాన్ని.. బడ్జెట్ కూర్పు సాధించింది. వ్యవసాయ రంగానికి అత్యధిక నిధులు ప్రతిపాదించడం సంతోషకరం. వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యం ఇస్తూ ఏకంగా రూ. 72,659 కోట్లు కేటాయించింది. అలాగే రూ. 2 లక్షల రుణమాఫీ పథకానికి సైతం మరో 31,000 కోట్లు ప్రతిపాదించింది. ఆ తర్వాత ప్రాధాన్యంగా విద్య, వైద్యం, ఎస్సీ, ఎస్టీ బీసీ, సంక్షేమం, నీటి పారుదల రంగాలకు పెద్దమొత్తంలో కేటాయింపులు ఉన్నాయి. కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకు భరోసా కల్పిస్తూ ఆయా పథకాలకు కేటాయింపులు చేసింది అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పడిన ఇందిరమ్మ రాజ్యంలోని ప్రజా ప్రభుత్వంహొసంక్షేమం- అభివృద్ధి కి సమభాగంలో నిధులు వెచ్చిస్తూ మేలు కలయికతో ముందుకు తీసుకువెళ్తున్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా ప్రభుత్వం వారికి అందించే ప్రోత్సాహకాల వల్ల మహిళలు ఆర్థిక పరిపుష్టి తో ఆర్థిక సాధికారత సాధించి దేశానికి ఆదర్శంగా నిలుస్తారు. ప్రస్తుతం గ్రామాల్లో భూమి లేని రైతులు రోజువారీ కూలీలుగా పనిచేస్తూ వారికి ఆర్థిక సాయం అందించేందుకు తమ ప్రభుత్వం అర్హులైన భూమిలేని నిరుపేద రైతు కూలీలకు ఏటా రూ.12,000 ఆర్థిక సాయం అందించేందుకు కొత్త కార్యక్రమాన్ని ఈ ఏడాది ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు.

డిల్లీ పర్యటన అనంతరం మక్తల్ నియోజకవర్గ పరిధిలోని వివిధ సమస్యలను తీర్చాలని పాలమూరు ఎంపి డి.కే.అరుణమ్మకు వినతి పత్రం ఇచ్చిన...బీజేపీ సీనియర్ నాయకులు

తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి మక్తల్ నియోజకవర్గం బీజేపీ నాయకుల ఢిల్లీ పర్యటన లో భాగంగా ఈ రోజు ఉదయం కెంద్ర హెూమ్ శాఖ సహాయ మంత్రివర్యులు శ్రీ.బండి సంజయ్ కుమార్ గారిని కలిసి అనంతరం పాలమూరు పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి.డీ.కే.అరుణ గారిని మర్యాద పూర్వకంగా కలిసి క్రిష్ణ మండలం లోని రైల్వే స్టేషన్ లో పలు రైళ్లు నిలుపుదల మరియు మక్తల్ మండలంలోని వివిధ గ్రామాలల్లో అంతర్గత రోడ్లు, మాగనూర్ లోని గట్టుమారెమ్మ దేవాలయంను భరత్ మాల్ లో తొలగించకుండా తీసుకోవాల్సిన చర్యలు మరియు ఉజ్జలి.నేరడగం.గార్లపల్లి పునరావాస ప్యాకేజి నిధుల గత ప్రభుత్వం విడుదల చేసిన 26కోట్ల35లక్షల 23వేల 410రూపాలను లబ్ధిదారుల అకౌంట్లో వెంటనే ేయాలని మరియు మక్తల్ మండలంలోని ఏళ్ళు గా పెండింగ్ లో ఉన్న అనుగొండ,అంకెనపల్లి,దాధన్‌పల్లి. బుత్పూర్ గ్రామాలను పునరావాస గ్రామాలుగా ప్రకటించే విదంగా చర్యలు తీసుకోవాలని అలాగే చిట్యాల.మందిపల్ వాగు బ్రిజ్ నిర్మాణానికి కృషి చెయ్యాలని ఎంపి.అరుణను కోరగా వీటన్నిటినీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి త్వరలో తీర్చే విధంగా చర్యలు తీసుకునేలా చూస్తానని హామీ ఇవ్వడం జరిగింది

ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు సోంశేఖర్ గౌడ్, జయనందరెడ్డి, కల్లూరి నాగప్ప,కనకరాజు ప్రతాపరెడ్డి , క్రిష్ణ, మాగనూర్ మండలాల అధ్యక్ష ప్రధానకార్యదర్శిలు ఊళ్ల లక్ష్మణ్, నారాయణ, జి శ్రీనివాస్ లు, నల్లే నర్సప్ప, దండు రాఘవేంద్ర,అశోక్ గౌడ్, వన్నవడ శ్రీకాంత్, కృష్ణయ్య, కొత్తపల్లి తిమ్మప్ప, జనార్దన్ గౌడ్, పిట్టల చంద్రశేఖర్, కుర్వ రాజు, ఐనపూర్ వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పరుగులు మందుతాగి యువతి ఆత్మహత్య..

తెలంగాణ కెరటం,జులై 25 కౌటాల మండలంలోని తుమ్మిడి హెట్టి గ్రామానికి చెందిన పోరెత్ అశ్విని(23) పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంది. కుటుబీకులు తెలిపిన వివరాల ప్రకారం అశ్వినికి ఏడాది క్రితం టేకంగూడ గ్రామానికి చెందిన వ్యక్తితో ప్రేమ వివాహం చేసుకుంది. ఇటీవల తల్లిగారి ఇంటికి వచ్చిన అశ్విని వారం రోజుల క్రితం పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడింది. వెంటనే అమెను కౌటాల ప్రభుత్వ పిహెచ్సి, అక్కడ నుండి సిర్పూర్ ప్రభుత్వ దవాఖాన, మెరుగైన చికిత్స కోసం మంచిర్యాల ప్రభుత్వ దవాఖానకు తరలించి వైద్యం అందిస్తున్న క్రమంలో పరిస్థితి విషమించి బుధవారం రాత్రి మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు. మృతుడి తండ్రి మారుతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై మధుకర్ తెలిపారు.

సిద్ధిపేటలో బిఆర్ఎస్ ను భూస్థాపితం చేస్తాం

- ఇద్దరు మునిసిపల్ కౌన్సిలర్లు కాంగ్రెస్ లో చేరిక
- కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మైనంపల్లి హనుమంతరావు
- టచ్ లో మరో 15 మంది కౌన్సిలర్లు ఉన్నారు
- అతి కొద్ది రోజుల్లోనే మునిసిపల్ పై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెడతాం
- మునిసిపల్ లో మాజీ చైర్మన్ రాజనర్సు చేసిన అవినీతిని బట్టబయలు చేస్తాం
- రుణమాఫీకి కట్టుబడి ఎమ్మెల్యే హరీష్ రావు రాజీనామా చేయాలి
- సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పూజాల హరికృష్ణ

సిద్ధిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి సిద్ధిపేటలో బిఆర్ఎస్ పార్టీని భూస్థాపితం చేస్థామని అలాగే కాంగ్రెస్ పార్టీ కంచుకోట సిద్ధిపేటలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకువచ్చేలా కృషి చేస్తానని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు పూజాల హరికృష్ణ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. హైదరాబాద్ లోని మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మైనంపల్లి హనుమంతరావు సమక్షంలో గురువారం సిద్ధిపేట మునిసిపల్ కౌన్సిలర్ లు ఆలకుంట కవిత పయ్యావుల పూర్ణిమ కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి మైనంపల్లి హనుమంతరావు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పూజాల హరికృష్ణ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ మాట్లాడుతూ గత 30 ఏళ్ల నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులను కెసిఆర్ హరీష్ రావులు బిఆర్ఎస్ పార్టీలో చేర్పించుకొని కాంగ్రెస్ పార్టీకి మనుగడ లేకుండా చేద్దామని ఆలోచించారని అన్నారు. కానీ కొంతమంది కాంగ్రెస్ వాదులు ఇతర పార్టీలకు వెళ్లకుండా పార్టీని నమ్ముకుని ఇన్నేళ్ల నుంచి కాంగ్రెస్ పార్టీ ఏ పిలుపునిచ్చిన సిద్ధిపేటలో ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేశామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ విధి విధానాలు నచ్చే బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్లకు పార్టీలో స్వచ్ఛందంగా చేరుతున్నారని అన్నారు. గత కొన్నేళ్లుగా సిద్ధిపేట మునిసిపల్ లో మాజీ చైర్మన్ రాజనర్సు చేసిన అవినీతిని బట్టబయలు చేస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి నాయకున్ని పార్టీ అధిష్ఠానం గుర్తిస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరుతామని మునిసిపల్ కౌన్సిలర్లు 15 మంది వరకు టచ్ లో ఉన్నారని అన్నారు. వారంతా త్వరలోనే కాంగ్రెస్ పార్టీలో చేరుతారని అన్నారు. వారు చేరిన వెంటనే మునిసివల్ పై అవిశ్వాన తీర్మానం ప్రవేశపెడతామని అన్నారు. రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానన్న హరీష్ రావు మాటకట్టుబడి తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి చూపెట్టాలని అన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవంతో సిద్ధిపేటలో కళకళలాడుతుందని అన్నారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ తోని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సాకీ ఆనంద్ రియాజ్ బుచ్చిరెడ్డి ఆలకుంట మహేందర్ సందీప్ యాదవ్ గుర్రం శ్రీనివాస్ రెడ్డి నంగునూరు మండల అధ్యక్షులు తప్పేట శంకర్ గేదారీ మధు రాషద్ దుర్గాప్రసాద్ నర్సింగ్ యాదవ్ చిన్న తదితరులు పాల్గొన్నారు

ముదిరాజులను బిసిఏ లో చేర్చాలి.

- ముదిరాజ్ రాష్ట్ర కార్యదర్శి కొరివి నరసింహులు.

తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా జూలై 25: తెలంగాణ రాష్ట్రంలో ప్రథమ స్థానంలో ఉన్న ముదిరాజ్ కులస్తులను బీసీ డీ నుండి ఏలోకి మార్చాలని ముదిరాజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొరివి నర్సింలు ముదిరాజులను బీసీడీ నుంచి ఏలకు మార్చాలని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రం ఉన్నప్పుడు అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఏలకు మారుస్తామని ముదిరాజులపై అన్ని సౌకర్యాలు ఉండాలని అప్పటి గవర్నమెంటు జీవో పాస్ చేశారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉండంగా మాకు రిజర్వేషన్లు మారిపోతుండొచ్చని కొన్ని శక్తులు సుప్రీంకోర్టు లో పిటిషన్ వేయడం జరిగింది. అప్పటినుంచి ఇప్పటివరకు 55% ఉన్నాయా ముదిరాజ్ సోదరులకు కనీసం పార్లమెంట్లో ధర్నాలు చేసిన అనుకూలమైన తీర్పు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పటి కలెక్టర్ లు పట్టించుకోలేదని అన్నారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు మాపైన ఎలాంటి ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా ఓట్లు వేయించుకొని గద్దెనెక్కారని విమర్శించారు. ఇప్పటికైనా సమయం ఉంది కాబట్టి వెంటనే బీసీ డీ నుండి ముదిరాజులను ఏలోకి చేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఇంకా సమయం ఉంది ఇప్పుడు కూడా మీరు లేవర్ ఎత్తకపోతే ముద్రాలపై హత్య ఎలక్షన్లో ఎంపీటీసీ జెడ్పిటిసి ఎలక్షన్లో ముద్రాజ్ సోదరులకు 2011 ప్రస్తుత జనాభా ప్రకారం, జనగణన ప్రకారం చట్టసభల్లో అత్యధిక సీట్లు కేటాయించడంలో రాజకీయ పార్టీలు ముదిరాజులను అనుగదొక్కారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. చేతగాని ప్రభుత్వం రాష్ట్రంలో ఒక్క మంత్రి పదవి కూడా ముదిరాజులకు ఇవ్వలేదని దుయ్యబట్టారు. ఓసీలకు సైతం పేదవారనే సాకుతో 10 శాతం రిజర్వేషన్ కల్పించిన ప్రభుత్వాలు అత్యధికంగా ఉన్న రాష్ట్రంలోనే ముదిరాజులను అన్ని రంగాలలో తొక్కివేయడం అణిచివేయడం చేతకాని పనానికి నిదర్శనమని ఆయన విమర్శించారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు సుప్రీంకోర్టులో సైతం కేసు వేసినా నేటికీ పూర్తిస్థాయిలో న్యాయం జరిగే విధంగా తీర్పు ఇవ్వడం లేదని ఆయన అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే ముదిరాజులను బిసి–డి నుండి ఏ లో మార్చే విధంగా కృషి చేయాలని లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపట్టడం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ముదిరాజులు తలుచుకుంటే 20 సీట్లు ఎమ్మెల్యే సీట్లు గెలిచామని స్వయానా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు సందర్భాల్లో ఇంటర్వ్యూలలో ఎన్నికలకు ముందు ఆయన ముదిరాజులపై వ్యాఖ్యలు చేశారని అన్నారు. ప్రస్తుతం ముదిరాజుల ఊసే ఎత్తని ఆయన ప్రత్యేక కార్పొరేషన్ తో పాటు ఫైనాన్స్ కార్పొరేషన్ కేటాయించి 5000 కోట్ల రూపాయలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 40 గుండంలా ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. సంఖ్యాపారంగా చూసి అన్న రిజర్వేషన్ ఇవ్వాలని అలాగే మత్స్య కార్మికుల కూడా సంఖ్య పెరుగుతున్నందున సభ్యతలు కూడా పెంచాలని ముదిరాజ్ సోదరులకు ఎక్కడైతే ముద్రాజ్ సోదరులకు చాపల్ పట్టే వీలు లేక సభ్యతలు కలిగి లేకపోవడంతో ఆ గ్రామానికి సభ్యతలు కల్పించాలి ప్రభుత్వం లెక్కలకు తీసుకొని ఒక్క సభ్యత్వానికి విస్తీర్ణ ప్రకారం ప్రభుత్వం అప్పుడు రెండు ఎకరాలకు ఒక సభ్యత్వం ఉండే ఇప్పుడు ఒక్క ఎకరానికి సభ్యత్వం ఇవ్వడం వల్ల ప్రభుత్వం ముదిరాజ్ సోదరులకు

జీవో నంబర్ సిక్స్ను అమలు చేయాలని కామారెడ్డి జిల్లా ముదిరాజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొరివి నరసింహులు మాట్లాడుతూ చెందిన ఆయన చెరువులలో కుంటలలో కనీసం మాకు అశ్విని చేసుకోవడానికి ప్రభుత్వం కూడా సహకరిస్తా లేదని ఒక ప్రకటనలో ఆయన తెలుపడం కావున ప్రభుత్వం ముద్రాలకు రిజర్వేషన్ అనుకూలంగా ముద్రాలకు ఎక్కువ శాతం కేటాయించాలని వార్డ్ నెంబర్ నుంచి సర్పంచ్ ఎంపీటీసీ జెడ్పిటిసి ఎమ్మెల్సీ వరకు కూడా మాకు ప్రభుత్వం అత్యధికంగా సీట్లు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు.

భారీ వర్షాలు కురుస్తున్నందున మండలలోని అధికారుల సమావేశం

తెలంగాణ కెరటం పిట్లం ప్రతినిధి జులై 25 కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సమక్షంలో మండలంలోని అధికారులకు జిల్లా ఆదేశానుసారం సమావేశం నిర్వహించినట్లు ఎంపీడీవో కమలాకర్ తెలిపారు. గత వారం రోజుల నుండి విపరీతంగా భారీ వర్షాలు కురుస్తున్నందున మండలంలోని అధికారులను అప్రమత్తం చేస్తూ వారు తీసుకోవాల్సిన చర్యలపై సమావేశం నిర్వహించారు. మండలంలోని 24 గ్రామపంచాయతీలలోగల ప్రజలకుఅంటూ వ్యాధులు ప్రబలకుండా, చెరువులు మరియు కుంటలు వర్షపు నీటికి నిండటంతో తీసుకోవాల్సిన చర్యల గురించి, నివాసపు ఇండ్లు కూలిపోవడం గురించి ముందు జాగ్రత్తలు చర్యలు తీసుకొనుటకు గ్రామపంచాయతీ కార్యదర్శులకు ఎంపీడీవో మరియు ఎమ్మార్వో పలు సూచనలు సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ వేణుగోపాల్, ఎంపీడీవో కమలాకర్, పంచాయతీరాజ్ అసిస్టెంట్ ఇంజనీర్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ, ఇరిగేషన్ ఏఈ, ఏఎస్ఐ, ఎంపీ ఓ, నయాబ్ తహసిల్దార్, గిర్దవర్, మండలంలోని 24 గ్రామ పంచాయతీల కార్యదర్శి లు పాల్గొన్నారు.

పాపన్నపేట మండలంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు.

తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి జులై 25: మెదక్ జిల్లా పాపన్నపేట్ మరియు టేక్మల్ మండలంలో అడిషనల్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు చేశారు. ఇందులో భాగంగా మీసేవ పనితీరును అక్కడ ఉన్న ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా, ఈఎస్డీ నూతనంగా ప్రవేశపెట్టిన క్యూఆర్ కోడ్ పేమెంట్ విధానాన్ని పరిశీలించి ప్రజలందరూ క్యాష్లెస్ డిజిటల్ పేమెంట్ చేయాలని సూచించారు. దీనివలన ప్రజలు ఎలాంటి అదనపు రుసుము చెల్లించకుండా ఉపయోగపడుతుందని తెలిపారు. మీసేవ నిర్వాహకులు ఈఎస్డీ ఆదేశాల మేరకు రెవెన్యూ సర్వీసులకు సంబంధించి సరియైన పత్రాలు మాత్రమే జతపరచాలని, లేదంటే నూతనంగా ప్రవేశపెట్టిన విధానం ద్వారా తిరిగి మీ లాగిన్ లోకి వస్తాయని తెలిపారు. ఇకముందు నేను మరియు సంబంధిత అధికారులు ఏ సమయంలోనైనా ఆకస్మిక తనిఖీలు చేస్తామని, జిల్లాలో ఉన్న అన్ని మీసేవ సెంటర్లు ఈఎస్డీ గైడ్లైన్స్ ప్రకారం నడుచుకుంటూ ప్రజల దగ్గర మీసేవ మరియు ప్రత్యేకంగా ధరణి సర్వీసులకు ఎలాంటి అదనపు రుసుము తీసుకోకుండా నడపాలని హెచ్చరించారు. లేకపోతే వారిపై తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మేనేజర్ సందీప్, టేక్మల్ మండల ఎమ్మార్వో టీజీటీఎస్ఎస్ మీసేవ జిల్లా మేనేజర్ శశికాంత్ పాల్గొన్నారు.

బిజెపి ఆధ్వర్యంలో సీఎం దిష్టిబొమ్మ దగ్ధం.

తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి జులై 25 మెదక్ పట్టణంలోని రాందాస్ చౌరస్తా వద్ద మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ లో తెలంగాణ ప్రజలకు గాడిద గుడ్డు మెదక్ ప్రజలకు గుండు సున్న నిధులు కేటాయించారని హేళన చేశారు. పట్టణం అభివృద్ధి చేయడానికి కేటాయిస్తానన్న నిధులు ఎక్కడని, నిజం షుగర్ ఫ్యాక్టరీ తెరిపిస్తానని ఎన్నికల హామీల ఇచ్చిన సంగతే మర్చిపోయారన్నారు. మెదక్ ఖిల్లాను అభివృద్ధి చేస్తామని, ఏడుపాయల వన దుర్గ మాత దేవస్థానాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానన్న మాటలు పోచారం పర్యటక కేంద్రంగా తీర్చిదిద్దుతానన్న మాటలు ఏమయ్యా అని గుర్తు చేశారు. మెదక్ జిల్లా పై రేవంత్ రెడ్డికి చిన్నచూపు. మెదక్ రింగ్ రోడ్డు నిధులు ఎక్కడ. మంజీరా ఎత్తిపోతలకు కోమటూరు చెరువు, గుండు వాగు కు ఎన్ని నిధులు ఇచ్చారు. నిజం షుగర్ ఫ్యాక్టరీ పున ప్రారంభం కు నిధులు ఏవి. మెదక్ సర్వీస్ రోడ్లకు మోక్షం కలిగేనా..? మెదక్ కూడలిలా సుందరీకరణ ఎక్కడ..? మెదక్ రింగురోడ్ ఎక్కడ. అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మెదకు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్యేన్ రెడ్డి పట్టణ అధ్యక్షుడు నాయిని ప్రసాద్ ప్రభాకర్ రంజిత్ రెడ్డి రాములు సత్యనారాయణ శ్రీనివాస్ చంద్రశేఖర్ రాములు చైతన్య కుమార్ శివ వంశీ రాహుల్ విట్టల్ సాయికిరణ్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి స్థలం కేటాయించాలి

కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చిన జువ్వాడి కృష్ణారావు

తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, జూలై,25 : కాంగ్రెస్ పార్టీ జిల్లా (డిసిసి)కార్యాలయ నిర్మాణం కోసం జగిత్యాల జిల్లా కేంద్రంలో స్థలం కేటాయించాలని సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు జువ్వాడి కృష్ణారావు గురువారం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు. జగిత్యాల జిల్లా కలెక్టర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సత్యప్రసాద్ కు పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు. కోరుట్ల నియోజకవర్గంలో గత పది సంవత్సరాలుగా అపరిష్కృతంగా ఉండి పేరుకుపోయిన సమస్యలు వాటి పరిష్కారం కోసం కలెక్టర్ తో విపులంగా చర్చించారు. గతంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం కోసం స్థలాన్ని కేటాయించాల్సిందిగా అప్పటి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయగా ఆ ప్రభుత్వం టిఆర్ఎస్ పార్టీ కార్యాలయం కోసం స్థలం కేటాయించి, కానీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి స్థలం కేటాయించలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి, కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం, కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకుడు ఏలేటి మహిపాల్ రెడ్డి, సిరిపురం సత్తయ్య తదితరులు ఉన్నారు.

సి. ఎస్. సి. హెల్త్ కేర్ సంస్థ లో

- ప్లే బోటామిస్ట్ ఉద్యోగాల కొరకు దరఖాస్తులు చేసుకోవాలి

తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి జులై 25 : నిజామాబాద్ జిల్లాలోని ఆయా గ్రామాలలో గల నిరుద్యోగ యువతీ, యువకులు ఉద్యోగాల కొరకు దరఖాస్తు చేసుకోవాలని సి.ఎస్.సి. హెల్త్ కేర్, వెల్నెస్ సెంటర్ సర్వీస్ లిమిటెడ్, లేబర్ కమిషనర్ ఆధ్వర్యంలో సి .ఎస్ .సి. హెల్త్ కేర్ సంస్థ లో ఉద్యోగాలు నియమించబడతాయని, సి. ఎస్. సి. హెల్త్ కేర్ సెంటర్, వెల్నెస్ సెంటర్ డివిజన్ మేనేజర్ శశికాంత్ పులి వెంట్ల గురువారం మోర్తాడ్ మండల కేంద్రం లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలిపారు. సి ఎస్ సి , హెల్త్ కేర్, వెల్నెస్ సంస్థ ఆధ్వర్యంలో ఎం.ఎల్టి, డి. ఎం.ఎల్. టి, బి.ఎస్.సి. ఎం. ఎల్. టి, ఏ.ఎన్.ఎం, జి.ఎన్.ఎం, ఉద్యోగాలకై, ఈనెల 26న, ఈనెల 27న, జిల్లా కేంద్రానికి అతి సమీపంలో గల ముబారక్ నగర్ గ్రామంలో గల సి.ఎస్ .సి. హెల్త్ కేర్ వెల్నెస్ సెంటర్ నందు ఉద్యోగాల నియమకాలకై ఇంటర్వ్యూలు నిర్వహించబడతాయని డివిజన్ మేనేజర్ శశికాంత్ పులివెంట్ల తెలిపారు. ఉద్యోగాల పై ఆసక్తిగల అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లు, ఒక సెట్ జిరాక్స్ తీసుకొని ఇంటర్వ్యూలకు హాజరుకావాలని ఆయన కోరారు. ఇంటర్వ్యూలు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు కొనసాగుతాయని ఆయన పేర్కొన్నారు. అభ్యర్థులకు ఏమైనా అనుమానాలు, లేదా ఇతర సమస్యల కోసం ఈ క్రింది ,9505658871,8919672293,సెల్ నెంబర్ల కు ఫోన్ చేసిసంప్రదించి పూర్తి సమాచారం తెలుసుకోవాలని డివిజన్ మేనేజర్ శశికాంత్ కోరారు. లేబర్ కమిషనర్ ఆధ్వర్యంలో ఉద్యోగ సేవలకు ఉద్యోగాలను నియామకం చేయడమే కాకుండా, సర్వీసు లేబర్ కమిషన్ వారు అందిస్తున్నారని ఆయన తెలిపారు. ఇట్టి అవకాశాన్ని నిరుద్యోగ యువతీ ,యువకులు సద్వినియోగం చేసుకోవాలని డివిజన్ మేనేజర్ శశికాంత్ పులి వెంట్ల కోరారు.

మక్తల్ లో ఏసిబి దాడి

- లంచం తీసుకుంటూ పట్టుబడ్డ సర్వేయర్ బాలరాజ్
- ఉలిక్కిపడ్డ మక్తల్

మీడియాతో మాట్లాడుతున్న డిఎస్పి శ్రవణ్ కృష్ణ గౌడ్.

తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి మక్తల్ పట్టణానికి చెందిన గాసం వెంకటేష్ సంబంధించిన భూముల విభజనలో సర్వే నా 107 .121 .. 17 ఎకరాల భూమిలో నలుగురు భాగస్తులు రిజిస్ట్రేషన్ చేసుకోగా వాటికి సంబంధించిన సరిహద్దులు నిర్ణయించేందుకుగాను ఏప్రిల్ 22న మీ సేవలో డబ్బులు చెల్లించి సర్వే చేయమని బాలరాజుకును అప్లికేషన్ చేయగా జూన్ 26న స్పాట్ కు వెళ్లి హద్దులు నిర్ణయించేందుకు సర్వే చేయగా మళ్లీ అద్దులు నిర్ణయించేందుకుగాను తర్వాత వస్తా అని చెప్పడంతో ఇప్పటికి రాకపోవడంతో ఈనెల ఈనెల 6న కార్యాలయానికి వచ్చి సర్వే చేయమని కోరగా 12,000 డిమాండ్ చేయగా అందులో మూడు వేల రూపాయలు ఇచ్చి ఇంకా 9000 ఇచ్చేంతవరకు రానని చెప్పడంతో ఈ విషయాన్ని యాంటీ కరప్షన్ వారికి తెలియపరచడంతో వారి సూచనల మేరకు ఈరోజు సాయంత్రం మిగతా తొమ్మిది వేల రూపాయలు కార్యలంలో ఇస్తుండగా రెడ్ హ్యాండ్ గా పట్టుకోవడం జరిగింది ఈదాడులలో .శ్రావణ కృష్ణ గౌడ్ %ఐ.ౡా% సయ్యద్ అబ్దుల్ ఖాదర్ జిలాని ఇన్స్పెక్టర్ . లింగయ్య ఇన్స్పెక్టర్ 6 గురు సిబ్బంది పాల్గొన్నారు

డబుల్ బెడ్ రూమ్ లలో సర్వే నిర్వహించిన రెవెన్యూ మున్సిపల్ అధికారులు.

- లాబ్ధదారుల ఆధార్ పట్టా కాగితాల పరిశీలన.

తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూలై 25): నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలో తెలంగాణ రాష్ట్రం గత ప్రభుత్వ హయాంలో నిర్మించి లాటరీల ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేసి 150 మందికి పట్టాలు అందించి డబుల్ బెడ్ రూమ్ ఇంటి నంబర్లను డబుల్ బెడ్ రూమ్ పిల్లను లబ్ధిదారుల కు కేటాయించారు. ఇల్లు లేని నిరుపేదలకు ఇవ్వాలన్న ప్రభుత్వ లక్ష్యంతో ఆర్డీవో ఆదేశాల మేరకు గురువారం ఆర్ఐ మరియు మున్సిపల్ అధికారులు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో సర్వే నిర్వహించారు. లబ్ధిదారుల ఆధార్ కార్డు, పట్టా కాగితాలను పరిశీలించారు. ఈ సర్వే ఇంకా సర్వే కొనసాగుతుందని లబ్ధిదారులు లాటరీ ద్వారా ఎంపికైన వారు ఉన్నారా? ఇంకా ఇతరులు ఎవరైనా ఉన్నారా? అని సర్వే నిర్వహించామని, తాళాలు ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు డోర్ లాక్ అని ఎంట్రీ చేసుకోవడం జరిగిందన్నారు

ప్రజలు మెచ్చేలా రాష్ట్ర బడ్జెట్

- కాంగ్రెస్ నాయకులు మహంఖాలి రాజన్న

తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, జూలై,25 : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ సామాన్యుల పాలిట వరమణి, ప్రజలు మెచ్చే బడ్జెట్ అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహంఖాలి రాజన్న అన్నారు. అన్ని వర్గాలకు ప్రాధాన్యత ఇస్తూ బడ్జెట్ ను రూపొందించారని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలు దిశగా ముందుకు సాగుతుందని అన్నారు.

వ్యవసాయం రంగానికి కేటాయించిన బడ్జెట్ గత ప్రభుత్వం కన్న మూడింతలు పెరిగిందని, అందుకే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతు పక్షపాతి అయ్యిందని తెలిపారు. నిరుపేదలకు భారంగా మారిన విద్యుత్ బిల్, గృహజ్యోతి పథకాలకు కేటాయించిన బడ్జెట్ తో కొంత ఉపాశమనం లభించినట్టు అయిందని రాజన్న అన్నారు.

ప్రభుత్వ భూములు అక్రమంగా ప్రవేట్ స్కూల్ లను నిర్మించడం జరిగింది.

- వెంటనే తొలగించాలి.

- కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు సురేష్ నాయక్.

తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి జూలై 25: ప్రభుత్వ భూములలో అక్రమంగా ప్రైవేట్ స్కూళ్లను నిర్మించడం జరిగిందని దీనిపై స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లడం జరుగుతుందని ఆయన అన్నారు. తన దగ్గర కావాల్సిన పూర్తి ఆధారాలు నా వద్ద ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ కి ఇవ్వడం జరుగుతుంది. ప్రభుత్వ భూములు కబ్జా చేసినవారిని ఎట్టి పరిస్థితుల్లో వదిలేది ఏదన్నారు. మాజీ ఎమ్మెల్యే వాళ్లకు సపోర్ట్ చేయడం జరుగుతుందన్నారు. అన్ని ఆధారాలతో సహా ముందుకు వస్తానన్నారు.

సిసి రోడ్లు వెయ్యమని అడిగితే సాంక్షన్ కాలేదన్నా అధికారులు

తెలంగాణ కెరటం మర్కుక్ మండల ప్రతినిధి జూలై 25 సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం చేబర్తి గ్రామంలో గత 20 సంవత్సరాల నుండి వర్షాకాలంలో రోడ్లు బురద మయంగా మారాయి. కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు గ్రామంలోని ఒకటో వార్డులో రోడ్డు పూర్తిగా బురదమయం కావడంతో, ప్రజలకు ఇబ్బందిగా మారింది. వృద్ధులు చిన్నారులు ఆ దారి వెంట నడవాలంటే ఇబ్బంది పడుతున్నారని వీధిలో ప్రజలు వాపోతున్నారు. మా బాధ ఇప్పటికైనా ఈ ప్రభుత్వం అధికారులు అర్థం చేయనుకోవాలని, వెంటనే స్పందించి ఒకటో వార్డులో సిసి రోడ్లు మరమ్మతు చేయాలని గ్రామస్తులు రోడ్ల పైన వరి నాటువేస్తూ నిరసన వ్యక్తం చేశారు.

వర్షాకాలం లో విద్యుత్ సమస్యలు తలెత్తదు.

- గ్రామాల్లో పరిశుభ్రత కార్యక్రమాలను నిర్వహించాలి.

- అంటూ వ్యాధుల పట్ల ప్రజలను అప్రమత్తంగా ఉంచాలి.

- గురుకుల విద్యాలయాల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య, పౌష్టికరమైన ఆహారాన్ని అందించాలి.

- గురుకుల విద్యాలయాల్లో ఎప్పటికప్పుడు విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలి.

- అంగన్వాడీలను మరింత బలోపేతం చేసి విద్యార్థులకు గర్భిణులకు పౌష్టికరమైన ఆహారం అందించాలి.

- అమ్మ ఆదర్శ పాఠశాలలో పెండింగ్ పనులు పూర్తి చేయాలి.

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.

తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి జూలై 25: స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో గురువారం జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ వర్షాకాలంలో జిల్లాలో విద్యుత్ సమస్య తలెత్తకుండా చూడాలన్నారు. విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలన్నారు. విద్యుత్ సరఫరా లో ఏదైనా సమస్యలుంటే త్వరితగతిన పరిష్కరించాలన్నారు. గ్రామాల్లో పరిశుద్ధ కార్యక్రమం నిర్వహించాలని, ప్రజలకు అంటువ్యాధుల పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, వర్షాకాలం లో ప్రజల ఆరోగ్య విషయంలో చైతన్యవంతం చేయాలని అధికారులకు సూచించారు. అనారోగ్యనికి గురైన ప్రజలకు సరైన వైద్య పరీక్షలు నిర్వహించి ,సరైన మందులు పంపిణీచేయాలన్నారు. గురుకుల విద్యాలయాల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య, పౌష్టికరమైన ఆహారాన్ని అందించాలనీ,గురుకుల విద్యాలయాల్లోనీ విద్యార్థులందరికీ ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలునిర్వహించాలాన్నారు. అంగన్వాడీలను మరింత బలోపేతం చేసి విద్యార్థులకు గర్భిణులకు పౌష్టికరమైన ఆహారం అందించానీ పేర్కొన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలలో పెండింగ్ పనులు పూర్తి చేయాలనీ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు జెడ్పి సీఈవో ఎల్లయ్య వైద్యాధికారి శ్రీరామ్ జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తప్పుడు పత్రాలు సృష్టించిన వారిపై కేసు నమోదు

ఇంటి నెంబర్ వేరే వేసి శివాజీ నగర్ లో ఉన్న ఓపెన్ ప్లాట్ ను కాజేయాలని ప్లాన్ తప్పుడు పత్రాలు సృష్టించి మోసం ఆరుగురు వ్యక్తులపై కేసు నమోదు సిద్దిపేట వన్ టౌన్ ఇన్స్పెక్టర్ లక్ష్మీ బాబు

తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి: ఇన్స్పెక్టర్ నిందితుల వివరాలు తెలుపుతూ 1 బాదరవేణి యాదవ్వ భర్త గుండయ్య, 2 మిద్దె రవీందర్ తండ్రి రామయ్య, 3 మరుపల్లి శ్రీనివాస్ గౌడ్ తండ్రి నర్సయ్య, 4 నాయకం లక్ష్మణ్ తండ్రి చంద్రయ్య, 5 మర్రిపల్లి యాదగిరి తండ్రి శంకరయ్య, 6 మార్కంటి శ్వేత భర్త భరత్ కుమార్ అందరి నివాసం సిద్దిపేట పట్టణం ఫిర్యాదురాలు అయిన శ్రీమతి విశ్వంత్ నందీశ్వరి నివాసం. %ఎ.చీశీ%. 8-2-67, శివాజీ నగర్, భర్త దివంగత విశ్వంత్ నాగేశ్వర్ మరియు దొమ్మాట మధుసూధన్ రెడ్డి 744 చదరపు గజాల విస్తీర్ణంలో ఓపెన్ హౌస్ ప్లాట్ను కొనుగోలు చేశారు, బిల్డింగ్ కట్టుకోవడానికి మున్సిపాలిటీ పర్మిషన్ కూడా తీసుకున్నారు పై నిందితులు ఆరుగురు కలిసి బాధర వేణి యాదవ పేరు పై కారు షెడ్ పై ఇంటి నెంబర్ వేరే వేసి 325 గజాల స్థలాన్ని కాజేయాలని నకిలీ పత్రాలు సృష్టించి పై ఆరుగురు పేర్లు పై రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. తరువాత పై అయిదుగురు కలిసి మార్కంటి శ్వేత భర్త భరత్ కుమార్ పేరుపై రిజిస్ట్రేషన్ చేసినారు. పై ఆరుగురు నిందితులు ఫిర్యాదిరాలు ప్లాట్ కాజేయాలని నకిలీ ధ్రువపత్రాలు సృష్టించి మోసం చేసినారని ఫిర్యాదులు దరఖాస్తు ఇవ్వగా వన్ టౌన్ ఇన్స్పెక్టర్ లక్ష్మీ బాబు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు.

నేడు పిట్లం గ్రామపంచాయతీ ప్రత్యేక సమావేశం



గ్రామ పంచాయతీ కార్యాలయము,పిట్లం

మండలం: పిట్లం జిల్లా: కామారెడ్డి.

గ్రామ సభ ఎజెండా

ఎజెండా అంశములు:-

1) ఓ.డి.యఫ్ ప్లస్ O.D.F PLUS (Open Defecation Free) గల గ్రామము.

2) హర్ ఘర్ జల్ H.G.L (ప్రతి ఇంటా నీరు) గల గ్రామము.

3) కమ్యూనిటి మరియు వ్యక్తిగత మరుగుదొడ్లు మరియు ఇంకుడు గుంతల నిర్మాణము మరియు ఉపయోగం గల గ్రామము.

Panchayath Secretary,
G.P. PITLAM,

Sd/-
ప్రత్యేక అధికారి
గ్రామ పంచాయతీ-పిట్లం.

తెలంగాణ కెరటం పిట్లం ప్రతినిధి జూలై 25 కామారెడ్డి జిల్లా పిట్లూ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో శుక్రవారం ఉదయం 11 గంటలకు ప్రత్యేక గ్రామసభ ఎంపీడీవో కమలాకర్ అధ్యక్షతన ప్రత్యేక గ్రామసభ నిర్వహిస్తున్నట్లు గ్రామపంచాయతీ కార్యదర్శి యాదగిరి తెలిపారు. ఈ సమావేశంలో ఓడిఎఫ్ ప్లస్ గల గ్రామం, హర్ ఘర్ జల్ గల గ్రామం కమ్యూనిటీ మరియు వ్యక్తిగత మరుగుదొడ్లు ఇంకుడు గుంతలు నిర్మాణం మరియు ఉపయోగం గల గ్రామం గురించి, గ్రామ ప్రజలు, గ్రామస్థాయి అధికారులు పాల్గొని సమావేశంలో పలు సూచనలు ఇవ్వాలని ఆయన తెలిపారు.

భారత్‌కు తిరిగొచ్చేసిన 6700 మంది విద్యార్థులు

ప్రధాని షేక్ హసీనా ప్రభుత్వ సహకారంతో 6700 మంది భారతీయ విద్యార్థులు బంగ్లాదేశ్ నుంచి తిరిగి వచ్చారని విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ తెలిపారు. భారత హైకమిషన్ సురక్షిత ప్రయాణాన్ని ఏర్పాటు చేసిందని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్ల విధానాన్ని సంస్కరించి.. ప్రతిభకు పట్టం కట్టాలని డిమాండు చేస్తూ నిరసనలు వ్యక్తమయ్యాయి.

స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి విజయానికి ప్రతి కార్యకర్త పాటుపడాలి

తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి జులై 25 : నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలోని ఆర్.ఎన్. బి.ఫంక్షన్ హాలులో మోర్తాడ్ మండల బిజెపి అధ్యక్షులు పుప్పల నరేష్ అధ్యక్షతన బిజెపి మండల నాయకుల, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల విజయానికి కృషిచేసిన పార్టీ కార్యకర్తలకు మండల బిజెపి అధ్యక్షులు పుప్పల నరేష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అప్పుడు దేశం కోసం తమ పనులను సైతం వదులుకొని పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి పార్లమెంట్ అభ్యర్థుల విజయానికి కృషి చేసిన మాదిరిగానే ఈ స్థానిక సంస్థ ఎన్నికల్లో తమ బిజెపి అభ్యర్థులు అధిక సంఖ్యలో గెలిచేలా పాటుపడాలని ఆయన కోరారు. లేనిపోని సాధ్యం కానీ హామీలను రైతులకు, మహిళలకు, ఉద్యోగులకు, నిరుద్యోగులకు, యువతకు ఉచిత హామీలు గుప్పించి కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. గత బి.ఆర్.ఎస్ .పార్టీ సైతం అవినీతి అక్రమాలపై, బిజెపి నాయకులు, కార్యకర్తలు రోడ్లపైకి వచ్చి అప్పటి ప్రభుత్వ పాలనపై వ్యతిరేక ఉద్యమాలను కొనసాగించడమే కాకుండా, పోలీస్ స్టేషన్లో సైతం కేసులు నమోదు కావడం, జైలులకు సైతం భయపడకుండా పోరాటాలు చేసిన ఘనత బిజెపి కార్యకర్తలదే నని కొనియాడారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సైతం బిఆర్ఎస్ పార్టీ మాదిరిగానే ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేసిందని, రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటాలు చేసి బిజెపి అభ్యర్థులు స్థానిక సంస్థ ఎన్నికల్లో గెలిచేలా ప్రతి కార్యకర్త సైనికుడిలా కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో బిజెపి మండల నాయకులు జె.డి. గంగారెడ్డి, భోగ దేవేందర్, పాలెం కుంట శ్రీనివాస్, పాలెం వి గంగారెడ్డి , మాజీ ఎంపీటీసీ వడ్డం ప్రశాంత్, కోరం ప్రకాష్, కస్పాలక్ష్మీనరసయ్య, గోపిడి గంగారెడ్డి, రాము గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, ,కే రంజిత్. వినాయక్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాజేశ్వర్, రాడే మోహన్, సవీన్, నవీన్, మోహన్, పలువురు బిజెపి కార్యకర్తలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ సాయి సచ్చరిత్ర పారాయణ సప్తాహం ముగింపు

తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, జూలై,25 : సామూహిక శ్రీ సాయి సచ్చరిత్ర పారాయణ సప్తాహం ముగింపు సందర్భంగా గురువారం సాయి సచ్చరిత్ర పారాయణం చేసిన భక్తులతో సాయినాధునికి అభిషేకము, అర్చన నిర్వహించారు. కార్యక్రమానికి పుర ప్రముఖులు, భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. మొదటి రోజు గురువారం గణపతి పూజ, పుణ్యాహవచనము, గోపూజ, రక్షాబంధనం, నవగ్రహ, వాస్తు, అష్టోత్తర శతకలశ స్థాపన, బ్రహ్మ కలశస్థాపన, అనఘాష్టమి వ్రతం, దత్తాత్రేయ స్వామి వారి హెూమము మొదలు కొని గురువారం వరకు ప్రతి రోజు భక్తులతో వివిధ రకాల ఫల, పంచామృతాభిషేకములు, స్థాపిత దేవత పూజ, ఆవాహిత మండపారాధన,వివిధ రకాల హెూమములు, శ్రీ లలితా సహస్రనామ స్తోత్ర పారాయణము, శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణము, సూర్య మూలమంత్ర హెూమము, ఏకాదశ రుద్రాభిషేకహెూమం, అష్టోత్తర శత మన్యుసూక్త హెూమము, అష్టోత్తర శత లలిత సహస్రనామ స్తోత్ర పారాయణహెూమము, కల్లూరు (నిర్మల్) భజన మండలి వారిచే అఖండ (24గంటలు) సాయి రామ నామ సంకీర్తనం అంగరంగ వైభవంగా నిర్వహించారు. గురువారం పూర్ణాహుతి, మండప ఉద్వాసన, సాయినాథుని ఉత్సవమూర్తికి అష్టోత్తర శత (108) కలశాభిషేకం నిర్వహించారు. భక్తులకు కలశం ప్రసాదం, బాబా వారి సచ్చరిత్ర గ్రంథ వితరణ చేశారు. పూర్ణాహుతి కార్యక్రమం దేవాలయ కార్యనిర్వహణ అధికారి కాంతారెడ్డి జ్ఞానేశ్వరి దంపతులు, అర్చకులు నారంభట్ల రమేష్ శర్మ, శివపురం వినయ్ శర్మల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

రేణిగుంట ఎయిర్‌పోర్టులో ప్రయాణికుల ఆందోళన

తిరుపతి జిల్లాలోని రేణిగుంట అంతర్జాతీయ విమానాశ్రయంలో ప్రయాణికులు నిరసనకు దిగారు. తిరుపతి నుంచి హైదరాబాద్‌కు రాత్రి 8.35 గంటలకు బయలుదేరాల్సిన స్పైస్ జెట్ విమానాన్ని రద్దు చేశారు. దీంతో తమకు ప్రత్యామ్నాయం ఏర్పాటు చేయకుండా విమానాన్ని రద్దు చేయడంపై 65 మంది ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేశారు.

హార్దిక్ పాండ్యా కెప్టెన్సీ వేటు వెనుక భారీ కుట్ర!

టీ20 ప్రపంచకప్ 2024 అనంతరం టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ టీ20 ఫార్మాట్‌కు వీడ్కోలు పలికిన విషయం తెలిసిందే. రోహిత్ వారసుడిగా హార్దిక్ పాండ్యా టీ20 సారథ్య బాధ్యతలు చేపడుతాడని అంతా అనుకున్నారు. కానీ కొత్త హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ మాత్రం హార్దిక్‌ను కాకుండా సూర్యకుమార్ యాదవ్‌ను కెప్టెన్‌గా ఎంపిక చేశారు. హార్దిక్ ఫిట్‌నెస్ సమస్యల కారణంగానే ఈ నిర్ణయం తీసుకున్నామని చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ తెలిపారు. అయితే అగార్కర్ వివరణపై టీమిండియా మాజీ కెప్టెన్ కృష్ణమాచారి శ్రీకాంత్ అసహనం వ్యక్తం చేశారు. హార్దిక్ పాండ్యా కెప్టెన్సీ వేటుపై చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ చెప్పిన కారణాలు అస్సలు నమ్మశక్యంగా లేవని, ఇతర కారణాలతోనే వేటు వేశారని కృష్ణమాచారి శ్రీకాంత్ పేర్కొన్నారు. శ్రీకాంత్ తన యూట్యూబ్‌లో మాట్లాడుతూ.. 'హార్దిక్ పాండ్యాను కెప్టెన్సీ బాధ్యతల నుంచి తప్పించాలని భారత డ్రెస్సింగ్ రూమ్ నుంచి వచ్చిన ఫిర్యాదుతోనే బీసీసీఐ సెలెక్టర్లు ఈ నిర్ణయం తీసుకొని ఉండొచ్చు. బహుశా ఐపీఎల్ 2024 నుంచే ఇది ఆరంభం అయుంటుంది. కెప్టెన్సీ వేటుకు గల కారణం ఫిట్‌నెస్ ఏ మాత్రం కాదు. దీన్ని నేను అంగీకరించను. ఐపీఎల్ 2024 మొత్తం ఆడాడు. బౌలింగ్ కూడా చేశాడు. అయితే అతడు బాగా రాణించలేదన్నది మాత్రం వాస్తవం' అని అన్నారు. 'టీ20 ప్రపంచకప్ 2024లో హార్దిక్ పాండ్యా వైస్ కెప్టెన్. మెగా టోర్నీలో అద్భుతంగా రాణించాడు. ఇప్పుడు పాండ్యాను కెప్టెన్సీ నుంచి తొలగించడం ఆశ్చర్యానికి గురి చేసింది. సూర్యకుమార్ యాదవ్‌కు కెప్టెన్ అయ్యేందుకు అన్ని అర్హతలు ఉన్నాయి. అయితే పాండ్యాను తొలగించిన విధానం మాత్రం నచ్చలేదు. అతనికి సూటిగా విషయం చెప్పాల్సింది. ఫిట్‌నెస్ అని కారణాలు చెప్పాల్సింది కాదు. నేను సెలెక్షన్ కమిటీ ఛైర్మన్‌గా చేశాను. ఏ ఆటగాడికైనా సరైన వివరణ ఇవ్వాలి' అని కృష్ణమాచారి శ్రీకాంత్ చెప్పుకొచ్చారు.

త్వరలో శ్రీలంక, భారత్ మధ్య మూడు టీ20, వన్డే సిరీస్ ప్రారంభంకానుంది. అయితే, భారత జట్టు ఎంపికలో కొంతమంది ఆటగాళ్ల ఎంపిక చర్చనీయాంశంగా మారింది. ఇటీవల జింబాబ్వేతో టీ20 సిరీస్‌తో అరంగేట్రం చేసిన రియాన్ పరాగ్‌ను లంకతో రెండు సిరీస్‌కు ఎంపిక చేయడం ఆశ్చర్యాన్ని కలిగించింది. పరాగ్‌కు బదులు తిలక్ వర్మను కోచ్ గంభీర్ భారత జట్టులోకి తీసుకోవాలని భావించాడట. అయితే, ఐపీఎల్ లో తిలక్ వర్మ చేతికి గాయం కావడం పరాగ్‌కు కలిసొచ్చింది.

మరోసారి ఐఓసీ సభ్యురాలిగా నీతా అంబానీ!

అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ (ఐఓసీ) సభ్యురాలిగా రిలయన్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నీతా ముఖేష్ అంబానీ మరోసారి ఎన్నికయ్యారు. బుధవారం జరిగిన ఐఓసీ 142వ సెషన్ సందర్భంగా 100 శాతం ఓట్లతో నీతాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 2016 ఒలింపిక్స్ సందర్భంగా నీతా అంబానీ తొలిసారి ఐఓసీ సభ్యురాలిగా ఎన్నికయ్యారు. మరికొన్ని గంటల్లో పారిస్ 2024 ఒలింపిక్స్ ఆరంభం కానున్నాయి. ఐఓసీ సభ్యురాలిగా ఎన్నికైన నీతా అంబానీ మాట్లాడుతూ.. 'ఐఓసీ సభ్యురాలిగా తిరిగి ఎన్నిక కావడాన్ని ఎంతో గౌరవంగా భావిస్తున్నా. నాపై నమ్మకముంచిన అధ్యక్షుడు థామస్ బాక్, ఐఓసీలో నా సహచరులందరికీ ధన్యవాదాలు. ఇది కేవలం నా వ్యక్తిగత మైలురాయి మాత్రమే కాదు.. ప్రపంచ క్రీడా రంగంలో భారతదేశం ప్రభావం పెరుగుందని గుర్తించడం కూడా. ఈ సంతోషం, గర్వాన్ని నేను ప్రతి భారతీయుడితో పంచుకుంటున్నాను. భారతదేశం, ప్రపంచవ్యాప్తంగా ఒలింపిక్ ఉద్యమాన్ని బలోపేతం చేయాలి' అని అన్నారు.

14 ఏళ్లకే ఒలింపిక్స్‌లో చోటు సంపాదించిన భారత స్విమ్మర్..

పారిస్ ఒలింపిక్స్ 2024లో పాల్గొనే భారత జట్టులో 117 మంది ఆటగాళ్లు ఉన్నారు. ఈ ఒలింపిక్ జట్టులో అతి పిన్న వయస్కురాలైన ధినిధి దేశింగు ఒకటి. స్విమ్మర్ ధినిధి కేవలం 14 సంవత్సరాల వయస్సులో అతిపెద్ద క్రీడల వేదికపై దేశానికి ప్రాతినిధ్యం వహించనుంది. యూనివర్సాలిటీ కోటా సహాయంతో ధీనిధికి పారిస్ వెళ్ళే అవకాశం వచ్చింది. ఒకప్పుడు నీళ్లలో కాలు పెట్టాలంటే కూడా భయపడే ధినిధి పారిస్ ప్రయాణంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంది. ధీనిధి కేవలం మూడు సంవత్సరాల వయస్సులో ఈత కొట్టడం మొదలు పెట్టింది. ఆ సమయంలో ధినిధికి మాట్లాడటం కూడా కష్టంగా ఉంది.

ముఖేష్ అంబానీకి భారీ షాక్ ఇచ్చిన బడ్జెట్

బడ్జెట్ రోజున స్టాక్ మార్కెట్ స్వల్ప పతనంతో ముగిసినప్పటికీ, ట్రేడింగ్ సెషన్‌లో పెద్ద పతనం కనిపించింది. కొన్ని షేర్లలో భారీ క్షీణత కనిపించగా, కొన్ని షేర్లలో పెరుగుదల కూడా కనిపించింది.దీని కారణంగా దేశంలోని అతిపెద్ద బిలియనీర్ల సంపదపై గణనీయమైన ప్రభావం పడింది. ఇక ముఖేష్ అంబానీ గురించి మాట్లాడితే నెట్ వర్త్ పరంగా పెద్ద షాక్ ఎదురైంది. ఆయన సంపదలో రూ.9200 కోట్లకు పైగా క్షీణత ఉంది. మరోవైపు దేశంలోనే రెండో అత్యంత సంపన్నుడైన వ్యాపారవేత్త గౌతమ్ అదానీ సంపద పెరిగింది. అంబానీ-అదానీలతో పాటు దేశంలోని ఇతర బిలియనీర్ల సంపదలో ఎంత పెరుగుదల, ఎంత క్షీణత కనిపించిందో కూడా తెలుసుకుందాం. గత కొద్ది రోజులుగా ముఖేష్ అంబానీ సంపద భారీగా తగ్గింది. బడ్జెట్ రోజున రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు పెరగడం వల్ల వారి సంపద కూడా పెరుగుతుందని అంతా భావించారు. కానీ ఇది కనిపించలేదు. బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ గణాంకాల ప్రకారం.. ముఖేష్ అంబానీ నికర విలువ 1.10 బిలియన్ డాలర్లు అంటే రూ.9200 కోట్లకు పైగా క్షీణించింది. ఆ తర్వాత అతని మొత్తం నికర విలువ 112 బిలియన్ డాలర్లకు తగ్గింది. అయితే, ప్రస్తుత సంవత్సరంలో అతని సంపద 16 బిలియన్ డాలర్లు పెరిగింది. ముకేశ్ అంబానీ ప్రస్తుతం ప్రపంచంలోని అత్యంత సంపన్న వ్యాపారవేత్తలలో 11వ స్థానంలో ఉన్నారు.

ముఖేష్ అంబానీ మొత్తం నికర విలువ 7 బిలియన్ డాలర్ల కంటే ఎక్కువ క్షీణించింది. జూలై 19న ముఖేష్ అంబానీ మొత్తం నికర విలువ 119 బిలియన్ డాలర్లు. ప్రస్తుతం 112బిలియన్ డాలర్లకి చేరుకుంది. అంటే ఈ కాలంలో ముఖేష్ అంబానీ సంపద భారత రూపాయల పరంగా రూ.58 వేల కోట్లకు పైగా క్షీణించింది. రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లలో బుధవారం కూడా క్షీణత కనిపిస్తోంది. ముకేశ్ అంబానీ సంపద రానున్న రోజుల్లో మరింత క్షీణించే అవకాశం ఉంది. మరోవైపు గౌతమ్ అదానీ సంపదలో పెరుగుదల కనిపిస్తోంది. గౌతమ్ అదానీ నికర విలువ 751 మిలియన్ డాలర్లు అంటే రూ.63 కోట్లు పెరిగింది. ఆ తర్వాత అతని మొత్తం నికర విలువ 102 బిలియన్ డాలర్లుగా మారింది. ప్రస్తుత సంవత్సరంలో 17.8 బిలియన్ డాలర్ల పెరుగుదల కనిపించింది.

దేశంలో కోటి కుటుంబాలకు 300 యూనిత ఉచిత విద్యుత్!

రూఫ్‌టాప్ సోలార్ ప్లాంట్ల ద్వారా భారతదేశంలో కోటి కుటుంబాలకు నెలకు 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించనున్నట్లు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో స్పష్టం చేసింది.ప్రధానమంత్రి సూర్య ఘర్ బిజిలీ యోజన పథకం కింద భారతదేశంలోని కోటి గృహాలు ప్రతి నెలా 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను పొందవచ్చని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. జూలై 23న పార్లమెంట్‌లో బడ్జెట్ సందర్భంగా ఈ విషయాన్ని స్పష్టం చేశారు.ఈ పథకం ద్వారా గృహాలు విద్యుత్ బిల్లులను ఆదా చేయడంతోపాటు మిగులు విద్యుత్‌ను డిస్కమ్‌లకు విక్రయించడం ద్వారా అదనపు ఆదాయాన్ని పొందగలుగుతారు.సీతారామన్ తన బడ్జెట్ ప్రసంగంలో ఫిబ్రవరిలో మధ్యంతర బడ్జెట్‌లోని ప్రకటనకు అనుగుణంగా 1 కోటి గృహాలు ప్రతి నెలా 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను పొందేందుకు వీలుగా రూఫ్‌టాప్ సోలార్ ప్లాంట్‌లను ఏర్పాటు చేయడానికి ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన ప్రారంభించారు. ఈ పథకం 1.28 కోట్ల కంటే ఎక్కువ రిజిస్ట్రేషన్లు, 14 లక్షల దరఖాస్తులతో విశేషమైన స్పందన వచ్చింది. అలాగే దీనిపై మరింత ప్రోత్సాహం ఉంటుందని ఆమె అన్నారు. బడ్జెట్ తర్వాత మన ప్రాజెక్ట్స్ సీఎండీ కిషోర్ రెడ్డి మాట్లాడుతూ.. భారతదేశం రియల్ ఎస్టేట్, మౌలిక సదుపాయాల రంగాలకు బడ్జెట్ 2024 విజన్‌ని అందజేస్తుందని, పీఎం హౌసింగ్ స్కీమ్ కోసం రూ.10 లక్షల కోట్ల కేటాయింపు 1 గృహ అవసరాలను తీర్చడానికి ఒక ముఖ్యమైన అడుగు అని అన్నారు. కోటి కుటుంబాలు, భారతదేశ రియల్ ఎస్టేట్ మార్కెట్ 2030 నాటికి %వి%1 ట్రిలియన్‌కు

చేరుకుంటుందని అంచనా వేశారు. పారిశ్రామిక కార్మికులకు అద్దె గృహాలపై దృష్టి పెట్టడం, 100 నగరాల్లో 'ప్లగ్ అండ్ ప్లే' పారిశ్రామిక పార్కుల అభివృద్ధి కొత్త అవకాశాలను సృష్టిస్తుంది. ఆర్థిక వృద్ధికి తోడ్పడుతుంది. ప్రధాన మంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన ద్వారా సుస్థిర అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ, 1 కోటి గృహాలకు రూఫ్‌టాప్ సోలార్‌ను లక్ష్యంగా చేసుకుందని అన్నారు. బడ్జెట్ ప్రకటనకు కొద్ది రోజుల ముందు జూలై 19న కొత్త, పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖ ఈ పథకం కింద కాంపోనెంట్ 'స్థానిక సంస్థలకు ప్రోత్సాహకాల' అమలు కోసం కార్యాచరణ మార్గదర్శకాలను విడుదల చేసింది. అంతకుముందు ఫిబ్రవరి 2024లో మధ్యంతర బడ్జెట్ తర్వాత సోలార్ రూఫ్‌టాప్ సామర్థ్యంలో వాటాను పెంచడానికి, నివాస గృహాలకు విద్యుత్‌ను ఉత్పత్తి చేయడానికి ఈ పథకానికి కేంద్రం ఆమోదం తెలిపింది.

కియా సెల్టోస్‌పై అదిరే ఆఫర్..

కియా కంపెనీ కార్లకు మన దేశంలో చాలా డిమాండ్ ఉంది. ఈ కంపెనీ విడుదల చేసే వాహనాల కోసం ప్రజలు ఎదురు చూస్తూ ఉంటారు. కియా లేదా కియా మోటార్ కార్పొరేషన్ అనేది దక్షిణ కొరియాకి చెందిన సంస్థ.అయినప్పటికీ మన దేశంలో మంచి ఆదరణ పొందింది. కియా కంపెనీ తన ఖాతాదారులకు శుభవార్త చెప్పింది. సెల్టోస్ కారుపై రూ.60 వేల ప్రయోజనం అందిస్తున్నట్టు ప్రకటించింది. భారతీయ మార్కెట్ లోకి కియా కంపెనీ వచ్చి ఐదేళ్ల పూర్తయ్యింది. ఈ సందర్భంగా ఐదేళ్ల వార్షికోత్సవం కూడా జరుపుకొంది. ఈ నేపథ్యంలో సెల్టోస్ కారుపై రూ. 60 వేల ప్రయోజనాలు, ఐదేళ్ల వారెంటీ ఉంటుందని కియా ప్రకటించింది. అయితే అవి ఏమిటో స్పష్టంగా తెలియజేయలేదు. అధీకృత డీలర్లను అడిగి ఖాతాదారులు తెలుసుకోవాలి. కియా నుంచి విడుదలైన ప్రీమియ ఎస్ యూవీలలో సెల్టోస్ బాగా సక్సెస్ అయ్యింది. భారతీయ మార్కెట్లో అత్యంత ప్రజాదరణ పొందింది. అందుకే కియా ఐదేళ్ల వేడుకలలో భాగంగా ఈ కారుపై ప్రయోజనాలు అందజేస్తున్నట్టు ప్రకటించింది. కియా సెల్టోస్ కారు ధర రూ. 10.90 లక్షల నుంచి రూ. 20.37 లక్షల వరకూ ఉంది. అలాగే టెక్ లైన్, జీటీ లైన్, ఎక్స్ లైన్ అనే మూడు రకాల ట్రిమ్ లలో అందుబాటులో ఉన్నాయి. ఇంకా ఈ మోడల్ కు సంబంధించి పది రకాల వేరియంట్లు ఉన్నాయి. కియా కంపెనీ ఈ నెలలో 'ఎక్స్‌చేంజ్ యువర్ కార్' అనే అవకాశం కల్పించింది. కొత్త కియా కస్టమర్లు ఈ ఆన్‌లైన్ ఛానెల్‌ని ఉపయోగించి తమ ఎగ్జిటింగ్ కార్ల విలువను అంచనా వేయడానికి

ఉపయోగపడుతుంది. కియా కంపెనీ 2023లో ఒక ముఖ్యమైన అప్ డేట్ చేసింది. 1.4 లీటర్ టర్బో పెట్రోల్ ఇంజిన్ ను కొత్త 1.5 లీటర్ కు మార్చింది. దాని నుంచి 158 బీహెచ్పీ, 253 ఎన్‌ఎమ్ టార్క్ విడుదలవుతుంది. ఇది కారుకు మరింత శక్తిని అందిస్తుంది. అదే సమయంలో 1.5 లీటర్ డీజిల్, 1.5 లీటర్ పెట్రోల్ ఇంజిన్లు మారలేదు. ఈ రెండు ఇంజిన్లూ 115 బీహెచ్ పీ గరిష్ట శక్తిని ఉత్పత్తి చేస్తాయి. సెల్టోస్ మిడ్ సైజ్ ఎస్‌యూవీని లాంచ్ చేయడంతో కియా 2019లో భారతీయ మార్కెట్లోకి ప్రవేశించింది. సోనెట్ సబ్ కాంపాక్ట్ ఎస్ యూవీతో పాటు క్రాస్ ఓవర్ వంటి ఇతర మోడళ్లను కూడా పరిచయం చేసింది. అయినా వాటన్నింటిలో సెల్టోస్ అత్యంత ప్రజాదరణ పొందిన కారుగా గుర్తింపు పొందింది. కార్నివాల్ ప్రీమియం ఎంపీవీ ఈ సంవత్సరం తిరిగి రావడానికి సిద్ధంగా ఉంది. అలాగే కియా కంపెనీ మన దేశంలో ఈవీ6 ఆల్-ఎలక్ట్రిక్ మోడల్‌ను అందిస్తుంది.

ఒక్కరోజులోనే భారీగా పతనమైన బంగారం, వెండి ధరలు

గత ఏడాది భారత్ 744 మెట్రిక్ టన్నుల బంగారాన్ని దిగుమతి చేసుకుంది. ఇప్పటిదాకా ఉన్న 15 శాతం ట్యాక్స్‌ను బట్టిచూస్తే.. అటూఇటూగా 2.8 లక్షల కోట్ల రూపాయల విలువ అన్నమాట.ఈ మొత్తంలో 40వేల కోట్ల రూపాయల మొత్తాన్ని దిగుమతి సుంకం రూపంలో భారత్ చెల్లించింది. ఇప్పుడు ఈ మొత్తంలో కాస్త తగ్గే అవకాశం ఉంది. ఎందుకంటే బంగారంపై దిగుమతి సుంకాన్ని బడ్జెట్‌లో 15 శాతం నుంచి 11 శాతానికి తగ్గించారు. ఇందులో వ్యవసాయ-మౌలిక రంగాల సెస్ 5 శాతంగా ఉంది. ఈ సెస్ కాకుండా బంగారంపై ఆరుశాతం కస్టమ్స్ డ్యూటీ ఇప్పుడు అమల్లోకి వస్తుంది. ఈ లెక్కన కస్టమ్స్ సుంకం తగ్గించిన తొలి ఫలితం బంగారం వర్తకులకు మేలు జరగనుంది.పార్లమెంట్‌లో కేంద్ర బడ్జెట్ ప్రవేశ పెట్టిన ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, బంగారం, వెండిపై కస్టమ్స్ డ్యూటీని తగ్గిస్తున్నట్టు ప్రకటించారు. గోల్డ్, సిల్వర్‌పై 15 శాతంగా ఉన్న కస్టమ్స్ డ్యూటీని ఏకంగా 6 శాతానికి తగ్గించారు. ప్లాటినంపై కస్టమ్స్ డ్యూటీ 6.4 శాతంగా ప్రకటించారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటనతో బంగారం, వెండి ధరలు భారీగా తగ్గాయి. మల్టీ కమాడిటీ ఎక్స్ఛేంజ్‌లో గోల్డ్ రేట్ భారీగా పడిపోయింది. ఎంసీఎక్స్‌లో గోల్డ్ ధర ఏకంగా 5.36 శాతం అంటే 3,897 తగ్గి 68,821 ధరకు పడిపోయింది. సిల్వర్ 4.21 శాతం అంటే 3,753

పడిపోయి 85,450 కి చేరుకుంది. హైదరాబాద్ మార్కెట్‌లో బంగారం ధరలు భారీగా పడిపోయాయి. 22 క్యారట్ గోల్డ్ ధర 10 గ్రాములపై 2,750 తగ్గింది. దీంతో 67,700 నుంచి 64,950 ధరకు చేరుకుంది. 24 క్యారట్ గోల్డ్ ధర 10 గ్రాములపై ఏకంగా 2,990 తగ్గింది. 73,850 నుంచి 70,860 ధరకు చేరుకుంది. బంగారం ధర తులంపై 3,000 ధర తగ్గడం పసిడిప్రేమికులకు శుభవార్తే. ఇంకా గోల్డ్ రేట్స్ భారీగా తగ్గే అవకాశాలు కనిపిస్తున్నాయి. మరోవైపు వెండి ధరలు కూడా తగ్గుముఖం పట్టాయి. వెండి ధర చూస్తే హైదరాబాద్ మార్కెట్‌లో కిలో వెండిపై ఏకంగా 3.500 తగ్గింది. దీంతో 99వేల నుంచి 88,000 ధరకు చేరుకుంది.

వేతన జీవులకు బడ్జెట్‌లో ఊరట..

ఆ విధానం ద్వారా రూ.17,500 ఆదా

బీజేపీ ప్రభుత్వం వరుసగా మూడోసారి కేంద్రంలో అధికారం చేపట్టాక కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలాసీతారామన్ మంగళవారం 2024-25 ఆర్థిక సంవత్సర పూర్తి బడ్జెట్‌ను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు. ఈ బడ్జెట్‌లో ప్రజలకు మేలు చేసేలా ఎన్నో నిర్ణయాలు తీసుకున్నారు. ముఖ్యంగా గతేడాది అమల్లోకి తీసుకొచ్చిన కొత్త పన్ను విధానంలో కీలక మార్పులు చేశారు. వేతన జీవులకు మేలు కల్పించేలా ఉద్యోగులు గరిష్టంగా రూ.17,500 ఆదా చేసుకోవచ్చని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా ఆదాయపు పన్ను శ్లాబ్‌లను సర్దుబాటు చేస్తూ తీసుకున్న నిర్ణయం వల్ల ఉద్యోగులకు మేలు జరుగుతుందని వివరిస్తున్నారు. ఈ నేపథ్యంలో కొత్త బడ్జెట్ ద్వారా వేతన జీవులకు కలిగే మేలు గురించి వివరాలను తెలుసుకుందాం.

బడ్జెట్ 2025లో ప్రతిపాదించిన మార్పుల కారణంగా కొత్త పన్ను విధానంలో ఉద్యోగులు సంవత్సరానికి రూ. 17,500 వరకు పన్నులను ఆదా చేస్తారని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం ప్రకటించారు. కొత్త ఆదాయపు పన్ను విధానంలో కొత్త పన్ను స్లాబ్‌లు ఏప్రిల్ 1, 2024 నుండి అమలులోకి వస్తాయని స్పష్టం చేశారు. ముఖ్యంగా ఉద్యోగులకు స్టాండర్డ్ డిడక్షన్ రూ.50,000 నుంచి రూ.75,000కి పెంచారు. అలాగే కొత్త పన్ను విధానంలో ఆదాయపు పన్ను శ్లాబ్‌లను కూడా సర్దుబాటు చేశారు. 0-రూ 3 లక్షలు ఆదాయం వరకు ఎలాంటి ఆదాయపు పన్ను చెల్లించాల్సిన అవసరం ఉండదు. అలాగే రూ 3-రూ.7 లక్షల మధ్య సంపాదిస్తే 5 శాతం, రూ.7 లక్షల నుంచి రూ.10 లక్షల మధ్య 10 శాతం, రూ.10 లక్షల నుంచి రూ.12 లక్షల వరకు 15 శాతం, రూ.12 లక్షల నుంచి రూ.15 లక్షల వరకు 20 శాతం, రూ.15 లక్షలు ఆ పైన సంపాదిస్తే 30 శాతం ఆదాయపు పన్ను చెల్లించాల్సి ఉంటుంది. కేంద్రం తీసుకున్న నిర్ణయం కారణంగా స్లాబ్ రేటు తగ్గింపు ప్రభావం రూ.10,000గా ఉంటుంది. స్టాండర్డ్ డిడక్షన్ రూ. 25,000 అదనంగా మరో 30 శాతం అంటే రూ. 7,500 కలిపి రూ. 17,500గా ఉంటుంది. అయితే రూ. 3 లక్షల బేస్ మినహాయింపు పరిమితి మారలేదని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇది స్వల్పంగా పెరుగుతుందని అంచనా వేస్తున్నారు.

ఆస్తి కొనుగోళ్లపై టీడీఎస్ బాదుడు

కేంద్ర ఆర్థిక మంత్రి బడ్జెట్‌ను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన విషయంలో అందరికీ తెలిసిందే. ఈ బడ్జెట్‌లో ఉద్యోగులకు ఊరటనిచ్చే అనేక అంశాలు ఉన్నాయి. అదే సమయంలో వివిధ నిబంధనలపై కేంద్రం సీరియస్‌గా ఉందని, బడ్జెట్ ప్రకటనలో పేర్కొన్నారు. ముఖ్యంగా స్థిరాస్తి కొనుగోళ్లపై పన్ను నిబంధనలను ఇకపై పౌరులు కచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు. హౌస్ ప్రాపర్టీ అమ్మకంపై టీడీఎస్ తగ్గింపు పరిమితిని నిర్ణయించడానికి ఇప్పుడు ఇంటి ఆస్తిని కొనుగోలు చేయడానికి చెల్లించిన మొత్తం మొత్తాన్ని పరిగణనలోకి తీసుకుంటామని వివరించారు. స్థిరాస్తికి సంబంధించి ఒకటి కంటే ఎక్కువ మంది బదిలీదారులు ఉంటే ఆ మొత్తాన్ని పన్ను చెల్లింపు శ్లాబ్‌లోకి తీసుకొస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో స్థిరాస్తి కొనుగోళ్లపై బడ్జెట్‌లో పేర్కొన్న కీలక విషయాల గురించి ఓ సారి తెలుసుకుందాం. ముఖ్యంగా స్థిరాస్థి కొనుగోళ్లల్లో కీలక పాత్ర పోషించే ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 194-1(ఏ)లోని సబ్-సెక్షన్ (2)ని సవరించాలని ప్రతిపాదించారు. యూనియన్ బడ్జెట్ 2024 కి సంబంధించిన మెమోరాండం ప్రకారం ఆస్తి బదిలీకి సంబంధించిన పన్ను చెల్లింపుల్లో తప్పనిసరిగా కొనుగోలు విధివిధానలు పాటించాలని వివరించారు. స్థిరాస్తికి మొత్తం స్టాంప్

డ్యూటీ విలువ రూ. 50 లక్షలకు మించి ఉంటే స్థిరాస్తికి సంబంధించిన కొనుగోలు చేసిన మొత్తంతో సంబంధం లేకుండా సెక్షన్ 194-1(ఏ) ప్రకారం టీడీఎస్ వర్తిస్తుంది. కొనుగోలుదారు లేదా సంబంధిత విక్రేత ద్వారా స్వీకరించింది రూ. 50 లక్షలకు మించకపోతే ఎలాంటి పన్ను ఉండదు. సెక్షన్ 194-1(ఏ) సెక్షన్‌లోని సబ్-సెక్షన్ (1) ప్రకారం ఏదైనా స్థిరాస్తి బదిలీకి సంబంధించి ఏదైనా మొత్తాన్ని రెసిడెంట్‌కు చెల్లించడానికి బాధ్యత వహించే ఏ వ్యక్తి అయినా క్రెడిట్ సమయంలో లేదా ఆ మొత్తాన్ని నివాసికి చెల్లించాల్సింది తీసేయాల్సి ఉంటుంది. ఈ మొత్తం ఒక శాతానికి సమానంగా ఉంటుంది.

రాష్ట్ర బడ్జెట్‌పై కేటీఆర్ కవితాత్మక విమర్శలు

రాష్ట్ర బడ్జెట్‌పై బీఆరెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ట్విటర్ వేదికగా కవితాత్మక శైలిలో యతిప్రాసలతో అల్లికతో కూడిన విమర్శలు గుప్పించారు. ఆకాంక్షలను పట్టించుకోని ఆంక్షల పద్దు..! అని, గ్యారెంటీలను గంగలో కలిపేసిన కోతల..ఎగవేతల బడ్జెట్ అని, వాగ్దానాలను గాలికొదిలిన..వంచనల బడ్జెట్ అని విమర్శలు చేశారు. డిక్లరేషన్లను బుట్టదాఖలు చేసిన దోకేబాజ్ బడ్జెట్ అని, విధానం లేదు..విషయం లేదు..విజన్ లేదు..పేర్ల మార్పులతో ఏమార్చిన డొల్ల బడ్జెట్ అని, రైతులకు కత్తిరింపులు.అన్నదాతలకు సున్నం అని, ఆడబిడ్డలకు అన్యాయం..మహాలక్ష్ములకు మహామోసమని పేర్కొన్నారు. అవ్వాతాతలకు..దివ్యాంగులకు.. నిరుపేదలకు నిస్సహాయులకు మొండిచేయి..! పెన్షన్ల పెంపు మాటెత్తలేదన్నారు. దళితులకు దగా..గిరిజనులకు మోసం అంబేద్కర్ అభయహస్తం ఊసులేదు..శూన్యహస్తమే మిగిలిందని, బడుగు..బలహీన వర్గాలకు భరోసాలేదు..వృత్తి కులాలపై కత్తికట్టారని విమర్శంచారు. మైనార్టీలకు ఇచ్చిన మాటలన్నీ..నీటి మూటలైనయని, నిరుద్యోగుల ఆశలపై నీళ్లు..4 వేల భృతి జాడా పత్తా లేదని, విద్యార్థులపై కూడా వివక్షే..5 లక్షల భరోసా కార్డు ముచ్చట లేదన్నారు. హైదరాబాద్ అభివృద్ధిపై శ్రద్ధలేదు..మహానగర మౌలిక వసతులకు నిధుల్లేవని విమర్శించారు. నేతన్నకు చేయూత లేదు..ఆటో అన్నలను అండదండ లేదు.. ఆత్మహత్యపాలైన కుటుంబాలకు ఆదుకోవాలన్న మానవీయ కోణమేలేదన్నారు. మొత్తంగా పసలేని..దిశలేని..దండగమారి బడ్జెట్ అని కేటీఆర్ దుయ్యబట్టారు.

మీకు టిఫిన్‌కు డబ్బులు కావాలంటే నన్ను అడగండి

కోల్‌కతా: పశ్చిమ బెంగాల్ గవర్నర్ సీవీ ఆనంద బోస్ ఆదేశాలపై ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మండిపడ్డారు. కొత్తగా అసెంబ్లీకి హాజరైన ఇద్దరు తృణమూల్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ప్రమాణస్వీకార సమయంలో రాజ్యాంగాన్ని ఉల్లంఘించారని మంగళవారం గవర్నర్ ఆరోపించారు. అందుకుగాను వారు అసెంబ్లీ కార్యక్రమాల్లో పాల్గొనాలన్నా, సభలో ఓటింగ్‌లో పాల్గొనాలన్నా రోజుకు రూ.500 జరిమానా చెల్లించాల్సిందిగా ఆదేశించారు. ఈ విషయంపై బుధవారం మమతా బెనర్జీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ''నీట్ కుంభకోణంలో నేరస్థులకు జరిమానా విధించని గవర్నర్ అసెంబ్లీకి ఎన్నికైనవారికి మాత్రం జరిమానా విధిస్తారా? మీ దగ్గర డబ్బులు లేవా? టిఫిన్ చేయడానికి డబ్బులు కావాలంటే నన్ను అడగండి. నేను ఏర్పాటు చేస్తాను" అని మమత గవర్నర్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. కాగా తాను డిప్యూటీ స్పీకర్ ఆశిష్ బెనర్జీకి ప్రమాణ స్వీకార బాధ్యతలు అప్పగించానని, తన ఆదేశాలకు వ్యతిరేకంగా స్పీకర్ బిమన్ బెనర్జీ ప్రమాణ స్వీకారోత్సవానికి అధ్యక్షత వహించారని గవర్నర్ రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు లేఖ రాశారు. ఎమ్మెల్యేలతో ప్రమాణం చేయించేందుకు గవర్నర్ ఎవరినైనా నియమించినప్పుడు స్పీకర్‌కు ఆ విషయంలో అధికార పరిధి ఉండదని లేఖలో ఆయన పేర్కొన్నారు. పశ్చిమబెంగాల్ గవర్నర్ సి.వి.ఆనంద బోస్‌కు పరువు నష్టం కలిగించే లేదా ఆయనపై అసత్య ఆరోపణలు చేయకూడదంటూ తనను ఆదేశిస్తూ ఏకసభ్య ధర్మాసనం ఇచ్చిన ఆదేశాలను ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సవాలు చేశారు. ఈ మేరకు ఆమెతో సహా మరో ముగ్గురు కోల్‌కతా డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించారు. ఆ ఆదేశాలను నిలుపుదల చేయాలంటూ విజ్ఞప్తి చేశారు. జస్టిస్ పి.ముఖర్జీ నేతృత్వంలోని ధర్మాసనం ముందు మమత తరఫు న్యాయవాది ఎస్.ఎన్.ముఖర్జీ తన వాదనలు వినిపిస్తూ..గవర్నర్‌కు పరువునష్టం కలిగించేలా ముఖ్యమంత్రి ఎప్పుడూ విమర్శలు చేయలేదని తెలిపారు. దీనిపై తదుపరి విచారణ గురువారం కొనసాగనుంది.

ప్రత్యర్థుల్ని టార్గెట్ చేస్తే ఒంటరిగా మిగిలిపోతారు

చెన్నై: పాలనపై దృష్టి పెట్టకుండా ప్రత్యర్థుల్ని టార్గెట్ చేస్తే ఒంటరిగా మిగిలిపోతారని ప్రధాని మోదీని తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ హెచ్చరించారు. ఈ మేరకు బుధవారం ఆయన ట్వీట్ చేశారు. "ఎన్నికలు అయిపోయాయి. ఇప్పుడు దేశం గురించి ఆలోచించాలి. 2024 బడ్జెట్- మీ ప్రభుత్వాన్ని కాపాడుతుంది. కానీ, ఈ దేశాన్ని కాదు. ప్రభుత్వాన్ని నిష్పక్షపాతంగా నడపండి. మిమ్మల్ని ఓడించిన వారిపై ప్రతీకారం తీర్చుకోవాలని అనుకోవద్దు. రాజకీయాల కోసం ప్రభుత్వాన్ని నడిపితే మీరు ఒంటరిగా మిగిలిపోతారు" అని తెలిపారు. కేంద్ర బడ్జెట్?పై స్టాలిన్ అసంతృప్తి వ్యక్తం చేశారు. చెన్నై మెట్రో రైల్ సెకండ్ ఫేజ్, కోయంబత్తూరులో ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టుల ప్రస్తావన బడ్జెట్‌లో లేదన్నారు. స్టాలిన్ వ్యాఖ్యలపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు అన్నామలై స్పందిస్తూ.. కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ-1, యూపీఏ-2 ప్రభుత్వాలు గతంలో సమర్పించిన 10 బడ్జెట్లలో ఆరింటిలో తమిళనాడు ప్రస్తావనే లేదని గుర్తుచేశారు.

రాత్రంతా అసెంబ్లీలోనే బీజేపీ ధర్నా

ముడా స్కాం కర్ణాటక అసెంబ్లీని కుదిపేస్తోంది. ఉభయసభల్లో ఈ అంశంపై చర్చకు పట్టుబట్టింది భారతీయ జనతా పార్టీ. కానీ విపక్షాలను అసెంబ్లీ స్పీకర్, మండలి చైర్మన్ అనుమతించలేదు. దీంతో సభ్యులు విధానసభలోనే ధర్నాకు దిగారు. మైసూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ-ముడాలో భూములు కోల్పోయిన వారికి స్థలాల కేటాయింపులో అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు చేశారు. 4వేల కోట్ల కుంభకోణం దీని వెనుక దాగి ఉందని బీజేపీ సభ్యులు ఆరోపణలు చేశారు. స్వయంగా ముఖ్యమంత్రి సిద్ధరామయ్య భార్యకు అప్పనంగా భూములు ఇచ్చేశారంటూ మండిపడ్డారు. ఉభయ సభల్లో ఈ అంశంపై చర్చించేందుకు విపక్షాలు పట్టుబట్టాయి. కానీ.. గందరగోళం మధ్యే ఆర్థిక బిల్లుకు అమోదం తెలిపి సభను వాయిదా వేశారు కర్ణాటక అసెంబ్లీ స్పీకర్. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తన భార్య పార్వతికి 14 స్థలాలను చట్టబద్ధంగా ఇచ్చారని నిరూపించాలని, బీజేపీ పక్ష నేత ఆర్ అశోక డిమాండ్ చేశారు. దళితుల భూములను లూటీ చేసి, తన భార్యకు అప్పగించారని ఆరోపించారు. స్పీకర్ అధికార పక్షానికి వత్తాసు పలుకుతూ తమను మాట్లాడనివ్వడం లేదని మండిపడ్డారు. తమ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అసెంబ్లీలోనే పగలూ రాత్రి ధర్నాకు కూర్చుంటున్నామని ఆర్ అశోక తెలిపారు. నిజానికి ముడా సీఎం సతీమణి పార్వతికి సంబంధించిన మూడు ఎకరాల స్థలాన్ని తీసుకుని, 50:50 నిష్పత్తిలో భూములను కేటాయించింది కర్ణాటక ప్రభుత్వం. అయితే ఆమె దగ్గర్నుంచి తీసుకున్న భూమి ధరకన్నా.. ఇచ్చిన ప్లాట్ల ధర ఎంతో ఎక్కువ అని ఆరోపించింది బీజేపీ. దీనిపై విచారణ జరిపించాలని డిమాండ్ చేసింది. మరోవైపు, ముడా స్కాం ఆరోపణలపై రిటైర్డ్ జడ్జ్‌తో విచారణకు ఆదేశించింది కాంగ్రెస్ ప్రభుత్వం. పీఎన్ దేశాయ్ నేతృత్వంలో ఈ విచారణ జరుగుతుందని సిద్ధరామయ్య ప్రభుత్వం ప్రకటించింది. అయితే బీజేపీ ఎమ్మెల్యేలు మాత్రం అసెంబ్లీలోనే ఉండి రాత్రంతా ధర్నా నిర్వహించారు.

కెనడాను ఖలిస్తానీలు కలుషితం చేస్తున్నారు

ఖలిస్తానీ తీవ్రవాదుల వల్ల కెనడా కలుషితమవుతోందని భారత సంతతి ఎంపీ చంద్ర ఆర్య అన్నారు. వారంతా స్థానిక చట్టాలు అందించిన స్వేచ్ఛను దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపణలు చేశారు. ఇటీవల వేర్పాటువాద నేత గురుపత్వంత్ సింగ్ పన్నూన్ ఓ వీడియోలో తనతో పాటు సన్నిహితులను భారత్‌కు వెళ్లిపోవాలని చేసిన వ్యాఖ్యలపై చంద్ర ఆర్య స్పందిస్తూ పైవ్యాఖ్యలు చేశారు. దీనికి సంబంధించిన వీడియోను ఎక్స్‌లో ట్వీట్ చేసిన ఆయన, ఖలిస్తానీ వేర్పాటువాదుల చర్యలను వ్యతిరేకించారు.

ఇదే సమయంలో ఎడ్మంటన్‌లో హిందూ దేవాలయంపై ఖలీస్తాని మద్దతుదారుల దాడిపై ఆయన మండిపడ్డారు. ప్రపంచం నలుమూలల నుంచి హిందువులు కెనడాకు వచ్చి దేశ సామాజిక-ఆర్థిక అభివృద్ధికి కృషి చేశారన్నారు. దక్షిణాసియాలోని ప్రతి దేశంతో పాటు కరేబియన్, ఆఫ్రికా దేశాల నుంచి, అనేక ప్రాంతాల నుంచి ఇక్కడికి వచ్చిన స్థిరపడ్డాం.

కెనడా మా స్వస్థలం. ఇక్కడ మా సేవలు కొనసాగుతాయి. చరిత్ర కలిగిన భారత సంస్కృతి, వారసత్వం ద్వారా బహుళ సాంస్కృతిక సంప్రదాయాలను కొనసాగిస్తున్నామని చంద్ర ఆర్య పేర్కొన్నారు

ఈ-కోర్టుల్లో ట్రైబ్యునళ్లను భాగం

- చేసేందుకు సుప్రీం నిరాకరణ

న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా ఉన్న కోర్టులకు డిజిటల్ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడానికి తీసుకువచ్చిన ఈ-కోర్టు ప్రాజెక్టులో ట్రైబ్యునళ్లను సైతం చేర్చాలంటూ దాఖలైన పిటిషన్‌ను స్వీకరించేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. పాక్షిక న్యాయ ప్యానెల్ అయిన సాయుధ బలగాల ట్రైబ్యునల్, జాతీయ హరిత ట్రైబ్యునళ్లను సైతం జాతీయ న్యాయ సమాచార గ్రిడ్(ఎన్‌జేడీజీ)లో భాగం చేయాలంటూ దాఖలైన పిల్‌ను బుధవారం సుప్రీంకోర్టు విచారించింది.

ప్రాజెక్టు పరిధిపై తాము జోక్యం చేసుకోలేమంటూ ఈ సందర్భంగా భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై. చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఈ ప్రాజెక్టు కోసం రూ.7వేల కోట్లు కేటాయించారని, ఒకవేళ ట్రైబ్యునళ్లు కూడా ఎన్‌జేడీజీ కిందకు వస్తే ఆ డబ్బును వాటికి కూడా ఖర్చు చేయాల్సి ఉంటుందని అభిప్రాయపడింది. ట్రైబ్యునళ్లకు ప్రస్తుతం ఎటువంటి పాలనాపరమైన అనుమతులు లేవని, వీటిని ఎన్‌జేడీజీ పరిధిలోకి తీసుకురాలేమని తెలిపింది. 'ఎన్‌జేడీజీ ఈ-కోర్టు ప్రాజెక్టులో భాగం. ఇది జిల్లా, హైకోర్టు, సుప్రీంకోర్టులను మాత్రమే పర్యవేక్షిస్తుంది. ట్రైబ్యునళ్లను కాదు. కావాలంటే ఈ అంశంపై మీరు సంబంధిత న్యాయ శాఖను సంప్రదించవచ్చు' అని సీజేఐ పిటిషనర్లకు స్పష్టంచేశారు.

ఎంఎస్‌పీకి చట్టబద్ధత కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తాం

న్యూఢిల్లీ: ఎంఎస్‌పీకి చట్టబద్ధత కోసం ఎన్డీయే ప్రభుత్వంపై ఇండియా కూటమి ఒత్తిడి తెస్తుందని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ అన్నారు. బుధవారం ఆయనను పార్లమెంట్ కాంప్లెక్స్‌లో పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్నాటక రాష్ట్రాలకు చెందిన 12 మంది రైతు నాయకుల బృందం కలిసింది. వారు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను రాహుల్ కు వివరించారు. అనంతరం రాహుల్ మాట్లాడుతూ.." ఇండియా కూటమి మేనిఫెస్టో ఎంఎస్‌పీకి చట్టపరమైన హామీ ఇచ్చింది. మేం పూర్తి అంచనాతోనే ఆ హామీ ఇచ్చాం. అది కచ్చితంగా సాధ్యమవుతుంది. దీనిపై ఇండియా బ్లాక్ నాయకులతో మరోసారి చర్చించి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తాం. ఎంఎస్‌పీకి చట్టబద్ధత అనేది రైతుల హక్కు. రైతులు ఈ హక్కును పొందేలా ఇండియా కూటమి పార్లమెంట్ లో పోరాడుతుంది" అని రాహుల్ పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ మాట్లాడుతూ..కోట్లాది మంది రైతులకు ఇప్పుడు రాహుల్ గాంధీ ఆశాకిరణమని అన్నారు. రైతులను మోదీ సర్కార్ లాఠీలతో కొట్టిందని..వారిపై తూటాలు పేల్చిందని గుర్తుచేశారు. దాంతో ప్రభుత్వంపై రైతులు విశ్వాసం కోల్పోయారని తెలిపారు. రైతుల సమస్యలను పార్లమెంట్ లో వినిపిస్తామని పేర్కొన్నారు. రాహుల్ ను కలిసిన తర్వాత రైతు నేతలు మాట్లాడుతూ.. "మేం రాహుల్ గాంధీని కలిశాం. ఎంఎస్‌పీకి చట్టబద్ధత డిమాండ్‌పై చర్చించాం. ఇండియా బ్లాక్ భాగస్వాములు పార్లమెంట్?లో రైతుల సమస్యలను లేవనెత్తుతామని హామీ ఇచ్చారు. ఎంఎస్‌పీ అనే దీర్ఘకాలిక డిమాండ్ పరిష్కారం కోసం ప్రైవేట్ మెంబర్స్ బిల్లును ప్రవేశపెట్టాలని రాహుల్?ను కోరాం. ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైంది. స్వామినాథన్ నివేదిక తప్పనిసరిగా అమలు చేయాలి. లేకుంటే ఢిల్లీ మార్చ్ నిరసన చేపడతాం" అని పేర్కొన్నారు. రైతులతో జరిగిన ఈ సమావేశంలో పంజాబ్ మాజీ సీఎం చరణ్‌జిత్ సింగ్ చన్నీ, పంజాబ్ కాంగ్రెస్ చీఫ్ అమరీందర్ సింగ్ రాజా వారింగ్, సుఖ్‌జీందర్ సింగ్ రంధావా తదితరులు పాల్గొన్నారు.

సోషల్ మీడియాలో పాకిస్తాన్ వ్యక్తితో ప్రేమ-పెళ్లి..

ప్రేమ ఎల్లలు దాటుతోంది. మహారాష్ట్రలోని థానే ప్రాంతానికి చెందిన మహిళ ప్రియుడి కోసం పాకిస్తాన్ వెళ్లొచ్చింది. అయితే తాను వెళ్లి రావడంపై పెద్ద దుమారం రేగుతోంది. నకిలీ పాస్‌పోర్టుపై పాక్ వెళ్లి రావడం ఇప్పుడు కలకలం రేపుతోంది. థానేకు చెందిన నగ్మా.. ప్రియుడి కోసం నకిలీ పాస్‌పోర్టు, నకిలీ డాక్యుమెంట్స్ సృష్టించింది. నకిలీ వీసాను ఉపయోగించి పాకిస్తాన్‌కు వెళ్లొచ్చింది. ఈ విషయం గమనించిన థానే పోలీసులు ఆమెను పిలిపించి విచారణ చేస్తున్నారు. థానేకు చెందిన నగ్మా.. ఫేస్‌బుక్ ద్వారా పాకిస్తాన్‌లోని అబోటాబాద్‌కు చెందిన బాబర్ బషీర్ అహ్మద్‌తో పరిచయం ఏర్పడింది. ఒకరినొకరు ఇష్టపడ్డారు. వారిద్దరి మధ్య ఇష్టం కాస్తా ప్రేమగా మారింది. ఈ క్రమంలోనే నగ్మా పాకిస్తాన్ వెళ్లేందుకు ట్రై చేసింది. పాస్‌పోర్టు తిరస్కరణకు గురికావడంతో .. ఫిబ్రవరి 2024లో నగ్మా.. బాబర్‌ను ఆన్‌లైన్‌లో వివాహం చేసుకుంది. తర్వాత బాబర్ కోసం పాకిస్తాన్ వెళ్లేందుకు వీసీలో నగ్మా నూర్ మక్సూద్ అలీ సనమ్ ఖాన్ రూఖ్‌గా పేరు మార్చుకుంది. అలాగే ఆధార్ సహా పలు పత్రాల్లో పేరు మార్చుకుని పాస్ పోర్టు సంపాదించింది. హ్యాపీగా పాక్ వెళ్లిపోయిది. తిరిగి జూలై 17న థానేకు చేరుకుంది. లోకమాన్య నగర్‌లోని ఒక కేంద్రం నుంచి నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి వీసా సంపాదించినట్లుగా పోలీసులు గుర్తించారు. నకిలీ పత్రాలను ఉపయోగించి పాస్‌పోర్ట్, వీసా పొందడంలో నగ్మాకు సహాయం చేసిన వారికోసం పోలీసులు గాలిస్తున్నారు. పోలీసుల విచారణలో నగ్మా పాకిస్తాన్‌కు చెందిన వ్యక్తిని ఇన్‌స్టాగ్రామ్ ద్వారా పరిచయం చేసుకున్నానని, అతనిని పాకిస్తాన్‌లో పెళ్లి చేసుకున్నానని చెప్తోంది. ఆమె మ్యారేజ్ సర్టిఫికేట్‌ను స్వాధీనం చేసుకున్నారు.

అందుకే అధ్యక్ష రేసు నుంచి తప్పుకున్న.

- తొలిసారి బైడెన్ ప్రసంగం..

అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఇటీవల అధ్యక్ష రేసు నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే తాను ఈ నిర్ణయం ఎందుకు తీసుకోవాల్సి వచ్చిందో ఇటీవల ప్రసంగంలో వివరించారు. అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేయడం లేదని ప్రకటించిన తర్వాత బుధవారం తొలిసారి బైడెన్ అమెరికన్లతో మాట్లాడుతూ, డెమోక్రటిక్ పార్టీని, దేశాన్ని ఏకం చేయడానికి, అలాగే తర్వాత తరానికి బాధ్యతలను అప్పగించడమే మేలైన మార్గమని భావించి 2024 ఎన్నికల నుండి తప్పుకున్నట్లు చెప్పారు. బైడెన్ తన ప్రసంగంలో అమెరికా రాజకీయాల్లో విభజనను అంతం చేయాలని పిలుపునిచ్చారు. దేశం, నియంత లేదా నిరంకుశల కంటే శక్తివంతమైనదని, కొత్త తరాలకు ఇక్కడ మాట్లాడటానికి సమయం, స్థలం ఉందని చెప్పారు. ఆరోగ్యం, ఇతర కారణాల రీత్యా రాబోయే ఆరు నెలలు క్రియాశీలకంగా పనిచేయరని వస్తున్న వార్తలను బైడెన్ కొట్టి పారేశారు. తన పదవిలో ఉన్నంత కాలం ఆర్థిక వ్యవస్థ, కీలకమైన విదేశాంగ విధాన సమస్యలపై పని చేస్తూనే ఉంటానని నొక్కి చెప్పారు. రాబోయే ఆరు నెలల్లో అధ్యక్షుడిగా పని చేయడంపై దృష్టి పెడతాను అని స్పష్టం చేశారు. గత కొంత కాలంగా బైడెన్ ఆరోగ్య పరిస్థితుల దృష్ట్యా అధ్యక్ష రేసు నుంచి వైదొలగాలని బయటి నుంచే కాకుండా సొంత పార్టీ నేతల నుంచి తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొన్నారు. అయితే తాను పోటీ నుంచి తప్పుకోనని పలు మార్లు ప్రకటించినప్పటికీ పరిస్థితులు మరింత కఠినంగా మారడంతో రేసు నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. దీంతో ఆయనకు బదులుగా డెమోక్రటిక్ పార్టీ నుంచి ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ అధ్యక్ష రేసులో ఉన్నారు. ప్రస్తుతం ఆమె తన ప్రచారాన్ని విస్తృతంగా కొనసాగిస్తున్నారు. బైడెన్ ఉపసంహరణతో ఇప్పుడు 78 ఏళ్ల ట్రంప్ అమెరికా చరిత్రలో అత్యంత వృద్ధ అభ్యర్థిగా ఉన్నారు.

ఆరోగ్యం

ఉదయాన్నే వేపాకు తినడం వల్ల కలిగే ప్రయోజనాలు ఏంటో తెలుసా?

ఉదయాన్నే వేపాకును ఎలా తింటారు?అందులోనూ చేదుగా ఉంటుంది? ఏ స్ట్రాంగ్ కాఫీ, టీ అయితే తాగుతాము.అందులోనూ ఉదయాన్నే వేపాకును తినాలి అంటే చాలా కష్టం బాబోయ్. అనే ఆలోచనలో మీరు వడ్డారా? నిజవే ఉదయాన్నే అందులోనూ పరగడుపున వేపాకు తినాలంటే కష్టమే.కానీ పరగడుపునే వేపాకులు తినడం వల్ల ఎన్నో ఆరోగ్య సమస్యలకు చెక్ పెట్టవచ్చునని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.

ఆ ఆరోగ్య ప్రయోజనాలు ఏంటో? ప్రత్యేకంగా ఆరోగ్య నిపుణులు ఎందుకు చెప్పవలసి వచ్చిందో? ఇప్పుడు ఇక్కడ చదివి తెలుసుకుందాం.

వేపాకు సర్వరోగ నివారిణి. ఈ వేపాకులో 50 జాతులకు పైగా రకాలు ఉన్నాయి. అంతేకాకుండా గత నాలుగు వేల సంవత్సరాల నుంచి వేపాకును ఔషధంగా వాడుతున్నారు.ఉదయాన్నే వేప పుల్లలతో పళ్ళు తోముకోవడం వల్ల పళ్ళు శుభ్రం అవడమే కాకుండా, చిగుళ్ళు కూడా గట్టిపడతాయి. దీర్ఘకాలిక పంటి నొప్పి వంటి సమస్యలు ఉంటే త్వరగా ఉపశమనం కలుగుతుంది.

నోటినుంచి దుర్వాసన రావడాన్ని అరికడుతుంది.చర్మం మీద ఏదైనా గాయాలు,పుండ్లు, సెప్టిక్ లాంటివి అయినప్పుడు వేప రసాన్ని రాయడం వల్ల త్వరగా మానుతాయి.వేపకాయల నుంచి తీసిన నూనెను మెడిసిన్స్,సబ్బులు,షాంపూలు, హ్యాండ్ వాష్ లాంటివి తయారు చేయడానికి ఉపయోగిస్తారు.వేపాకులను చూర్ణాన్ని చిన్న గుళికలుగా చేసుకొని రోజూ పరగడుపున తినడం వల్ల కాలేయ సంబంధిత వ్యాధులు దరిచేరవు. అంతేకాకుండా రక్తంలోని చక్కెర స్థాయిలను సమానంగా ఉంచడంలో ఎంతో సహాయపడుతుంది. ప్రేగులకు ఏదైనా పుండ్లు అయినప్పుడు ఈ వేపాకు రసం మంచి ఔషధంలా పనిచేస్తుంది. అంతే కాకుండా ముఖంపైన వచ్చే మొటిమలు కూడా తగ్గించడానికి ఎంతగానో ఉపకరిస్తుంది. గజ్జి, ఆటలమ్మ లాంటి వ్యాధులు వచ్చినప్పుడు వేపాకుల చూర్ణానికి,పసుపు, ఒక చిటికెడు ఉప్పు కలిపి శరీరమంతటా మర్దనా చేస్తే ఒకటి రెండు రోజుల్లోనే ఉపసమనం కలుగుతుంది.ఇన్ని మంచి ఔషధ గుణాలు కలిగిన వేపాకును రోజు తినడం వల్ల రోగాల బారిన పడకుండా ఉంటాము. చేదు వినాశనానికి కారణం అన్నట్టు వేపాకులు మన శరీరానికి మంచి ఔషధంగా ఉపయోగపడతాయి.

చలికాలంలో పెరుగు మానేస్తున్నారా..!

వేడి వేడి అన్నంలో తియ్యటి గడ్డపెరుగేసుకుని తింటే ఆ మజానే వేరు. అయితే చలికాలంలో చాలామంది పెరుగును తినడానికి ఇష్టపడరు. చలికాలంలో పెరుగు తింటే జలుబు, దగ్గు వంటి శ్వాసకోశ సమస్యలు వస్తాయని భయపడతారు. దాంతో కూరలతో తినేసి భోజనం కానిచ్చేస్తారు. అయితే ఇది ఆరోగ్యానికి మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. పెరుగు వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని, ఎట్టిపరిస్థితుల్లో పెరుగన్నం తినకుండా భోజనాన్ని పూర్తి చేయకూడదని హెచ్చరిస్తున్నారు. పెరుగు వల్ల శరీరంలోని రోగనిరోదక శక్తి పెరిగుతుందని, దీనివల్ల ఎన్నో అనారోగ్య సమస్యలు మన శరీరం ఎదుర్కోగలదని చెబుతున్నారు. ముఖ్యంగా ఏ ఆరోగ్య సమస్యల నుంచి తప్పించుకోడానికి మనం పెరుగు తినడం మానేస్తామో.. వాటిని ఎదుర్కోడానికి పెరుగే సరైన ఔషధామని అంటున్నారు. జలుబు, దగ్గు వంటి సమస్యల మీద పోరాటం చేసే శక్తి పెరుగు వల్ల శరీరానికి కలుగుతుందని నిపుణులు చెబుతున్నారు. పెరుగులో ఉన్న పోషకాలు మలబద్ధకం వంటి జీర్ణ సంబంద సమస్యల నుంచి కూడా ఉపశమనం కల్పిస్తుందని వివరిస్తున్నారు.పెరుగువల్ల శరీరంలోని కండరాలకు చాలా మంచి జరుగుతుందట. అంతేకాకుండా ఇందులో ఉండే కాల్షియం వల్ల ఎముకలు పెళుసుబారకుండా దృఢంగా తయారవుతాయి. దంత సమస్యలు కూడా దూరమవుతాయట.అంతే కాదు పెరుగు రోజూ తినడం వల్ల మన రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయి క్రమంగా తగ్గుతుందట. దీనివల్ల గుండె ఆయుష్షు పెరిగి హార్ట్ అటాక్ వంటి సమస్యలు దరిచేరవని, రక్తపోటు(బీ.పీ)ని సైతం పెరుగు కంట్రోల్ చేస్తుందని హైపర్ టెన్షన్ ను తగ్గిస్తుందని కూడా నిపుణులు చెబుతున్నారు.అయితే పెరుగును కుదిరినంత వరకు పగటిపూట మాత్రమే తీసుకోవాలని సూచిస్తున్నారు. రాత్రిళ్ళు పెరుగు తింటే మ్యూకస్ పెరుకునే ప్రమాదం ఉందని, అందుకని రాత్రిళ్ళు పెరుగుకు దూరంగా ఉండడమే మంచిదని అంటున్నారు. ముఖ్యంగా ఆస్తమా ఉన్నవారు రాత్రిళ్ళు పెరుగు ముట్టుకోవద్దని సూచిస్తున్నారు. రాత్రిళ్ళు పెరుగు తింటే ఆస్తమా రోగుల సమస్య మరింత పెరుగుతుందని హెచ్చరిస్తున్నారు. పెరుగు వల్ల ఎన్ని లాభాలున్నాయో చూసారా.. ఇకనైనా ప్రతిరోజూ మీ భోజనంలో పెరుగుండెలా చూసుకోండి.

చలికాలంలో జలుబు, దగ్గుతో బాధపడుతున్నారా ?

దేశవ్యాప్తంగా ఇప్పటికే కరోనా వైరస్ ఇంకా విజృంభిస్తూనే ఉంది. దీనికి తోడు చలికాలంలో భారీగా ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. గత కొన్ని రోజులుగా చలి తీవ్రత చాలా పెరగడంతో పలు ఆరోగ్య సమస్యలు ఇబ్బంది పెడుతున్నాయి. జలుబు, దగ్గు, జ్వరం వంటివి అందిరిలోనూ వచ్చే సమస్యలు. వీటి నుంచి మన వంటింట్లో ఉండే పదార్థాలతో సులభంగా బయటపడవచ్చు. అదేలా అంటారా.. అయితే ఈ విషయాలు తెలుసుకోండి. సాధరణంగా మన వంటగదిలో ఉండే పదార్థం వెల్లుల్లి. దీనిలో ఉండే ఆంటి వైరల్, ఆంటి బాక్టీరియల్, ఆంటీ ఫంగల్ కారకాలు జలుబుని తగ్గించడమే కాక రోగనిరోధక శక్తిని పెంచుతుంది. రోజు ఉదయం ఒక గ్లాస్ నీటిలో ఒక వెల్లుల్లి రెబ్బ వేసుకొని తాగితే జలుబు తొందరగా తగ్గుతుంది. దీంతోపాటు అల్లం కూడా మన శరీరానికి చాలా మేలు చేస్తోంది. దీనిలో క్యాన్సర్ నిరోధక పదార్థాలు ఉన్నాయి. రోజులో ఒక్కసారైన అల్లం టీ తాగితే జర్వం వాంతులు తగ్గడంతోపాటు, అలసట తగ్గుతుంది. తేనేలో ఉండే పదార్థాల వలన యాంటీ బాక్టీరియల్?గా పనిచేస్తుంది. రోగ నిరోధక శక్తిని పెంచడంతోపాటు శరీరంలో నీటి శాతాన్ని పెంచుతుంది. అంతేకాకుండా చలికాలంలో గొంతునొప్పితో బాధపడేవారు గోరు వెచ్చని నీటిలో నిమ్మరసం, తేనె కలుపుకుని తాగితే మంచిది. వీటితోపాటు అరటి పండు కూడా మంచిదే. జలుబు చేసినప్పుడు అరటి పండు తింటే మరింత ఎక్కువ అవుతుందంటారు. కానీ అరటి పండులో ఉండే పోషక పదార్థాలు జలుబును తగ్గించడంలో సహాయపడతాయి.

కొత్త దుస్తులకు పసుపు రాయడం వెనుక రహస్యం ఇదే..!

కొత్త దుస్తులు కొన్నామంటే చాలు.. వాటిని ఇంటికి తీసుకురాగానే ఇంట్లో పెద్ద వారు వెంటనే అంచులకు పసుపు అద్దుతుంటారు. ప్రతి ఇంట్లోనూ దీనిని మనం గమనిస్తుంటాం. అయితే ఇలా పసుపు రాయడం భారతీయ హిందూ ధర్మంలో ప్రాచీన కాలం నుంచి సనాతన ఆచారంగా పాటిస్తున్నారు. ప్రధానంగా ఏదైనా పండుగ వచ్చినప్పుడు, పుట్టిన రోజు సమయంలో, పెళ్లి రోజుల నాడు, ఇలా ఇంట్లో ఏదైనా శుభకార్యం వచ్చినా.. కొత్త దుస్తులను కొనడం, వేసుకోవడం మనకు అలవాటు. ఇక పిల్లల విషయానికి వస్తే కొత్త దుస్తులను చూడగానే వాటిని ఎప్పుడెప్పుడు వేసుకుంటామా..? ఫ్రెండ్స్‌కు ఎప్పుడు చూపించుకుందామా..? అని అనుకుంటూ ఉంటారు. అయితే పసుపు పూసే వరకు వాటిని వేసుకునేందుకు కుటుంబంలోని పెద్దలు అంగీకరించరు. అసలు కొత్త దుస్తులకు పసుపు ఎందుకు రాస్తారు..? దాని వెనక మర్మమేమిటి..? అనే విషయాలు ఇప్పుడు తెలుసుకుందాం.

హిందూ ధర్మంలో చేసే పూజా కార్యక్రమాలు, పుణ్య కార్యాల్లో పసుపుకు ఎంతో మహత్యం ఉంటుంది. అంతేకాదు.. హిందువులు పసుపుని మంగళప్రదమైనదిగా భావిస్తారు. ఈ విధంగా పసుపునకు ఎంతో ప్రాధాన్యం ఇస్తారు. అయితే బట్టలు తయారయ్యేటప్పుడు ఎన్నో దశలలో ఎక్కడెక్కడో తయారవుతాయి. అంతేకాకుండా ఈ దుస్తులు తయారు చేసే క్రమంలో ఎన్నో రకాల సూక్ష్మజీవులు వాటి పై చేరి ఉంటాయి. ఫలితంగా ఆ దుస్తులను ధరించడం వల్ల కొంత వరకు అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదముంది. ఈ సూక్ష్మ క్రిముల వల్ల ఆ దుస్తులను నేరుగా ధరిస్తే అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంటుంది.

దీనినుంచి కాపాడుకునేందుకే ప్రాచీన కాలం నుంచి కొత్త దుస్తులకు కొద్దిగా పసుపు రాస్తుంటారు. ఎన్నో ఔషధ గుణాలున్న పసుపు ఈ సూక్ష్మ క్రిములను నాశనం చేస్తుంది. ఇక శుభకార్యాల విషయానికి వస్తే పసుపును సాక్షాత్తు లక్ష్మీదేవి నివాసంగా భావించడం వల్ల ఎక్కువగా వినియోగిస్తుంటారు. అయితే శుభకార్యాలలో వాడే దుస్తులకు మాత్రం పసుపు వాడ కూడదని పండితులు చెబుతున్నారు. ఇక నుంచి మీ ఇంట్లో ఎవరైనా ఇలా పసుపు రాస్తుంటే అడ్డుకోకండి. అది మీ ఆరోగ్యం కోసమేనని తెలుసుకోండి.

చూయింగ్ గమ్ నమలడం వలన కలిగే లాభాలు

చూయింగ్ గమ్ నమలడం వల్ల కలిగే లాభాలు నష్టాలు గురించి తెలుసుకోండి.. రోజూ చూయింగ్ గమ్ నమలడం వల్ల దంత క్షయాన్ని నివారించవచ్చుట. చూయింగ్ గమ్ నోటి నుంచి వచ్చే దుర్వాసన సైతం అరికడుతుంది. చూయింగ్ నమలడం వల్ల ఒత్తిడి తగ్గుతుందట. నమిలేప్పుడు పదే పదే దవడలను కదలిస్తారు. దీనివల్ల దవడలకు మంచి వ్యాయామం లభిస్తుందట. మీరు తినే చూయింగ్ గమ్‌లో చక్కెర స్థాయిలు ఎక్కువగా ఉంటే ఆరోగ్యానికి మంచిది కాదు. కాబట్టి.. షుగర్ లెస్ చూయింగ్ గమ్‌ను ఎంపిక చేసుకోండి. చూయింగ్ గమ్ నమలడం వల్ల ఏకాగ్రత పెరుగుతుది.

ఫలితంగా పని మీద ధ్యాస పెట్టడం వీలవుతుంది. బరువు తగ్గడానికి కూడా చూయింగ్ గమ్ ఉపయోగపడుతుంది. షుగర్‌లెస్ చూయింగ్ గమ్ నమలేవారిలో ఆహారం ఎక్కువగా తీనే అలవాటు తగ్గినట్లు తెలిసింది. దీనివల్ల సులభంగా బరువు తగ్గుతారట. చూయింగ్ గమ్ నములుతూ ఏదైనా పనిచేస్తున్నప్పుడు చాలా జాగ్రత్తగా ఉంటామట. ఇక చూయింగ్ గమ్ వల్ల కలిగే నష్టాలు చూడండి..చూయింగ్ గమ్ నమిలేవారు అసంకల్పితంగా గాలిని మింగేస్తారట. దీని వల్ల కూడా కొన్ని సమస్యలు వస్తాయంటున్నారు. చూయింగ్ గమ్‌లో తీపి కోసం వాడే రసాయనాల వల్ల దంతాలకు హాని కలుగుతుంది. కాబట్టి షుగర్ లెస్ చూయింగ్ గమ్‌లు మాత్రమే నమలండి.మింట్ ఫ్లేవర్ చూయింగ్ గమ్ నమిలేవారు ఎక్కువగా జంక్‌ఫుడ్ తింటారట.ఎందుకంటే.. ఆ ఫుడ్ మాత్రమే వారి నోటికి రుచిగా అనిపిస్తుందట.చూయింగ్ గమ్‌ను ఎక్కువసేపు నమలడం వల్ల దవడ నొప్పి వస్తుందట. చూయింగ్ అతిగా నమిలితే దవడకు అనుసంధానంగా ఉండే కండరాల వల్ల తలనొప్పి వచ్చే అవకాశం ఉందట.ఇక ఇలాంటి మరెన్నో ఆరోగ్యకరమైన విషయాలు కోసం ఇండియా హెరాల్డ్ గ్రూప్ ని ఫాలో అవ్వండి. ఇంకా మరెన్నో విషయాలు గురించి తెలుసుకోండి...

ఆ స్టెప్స్ వాడితే పార్లర్ కి వెళ్లాల్సిన అవసరం ఉండదు!

ప్రస్తుతం చాలా మంది మగవలు తమ ముఖఅందం కోసం పార్లర్ల చుట్టూ తిరుగుతూ ఎన్నో రకాలైన క్రీములు వాడుతూ వేలకొద్ది డబ్బులు ఖర్చు చేస్తుంటారు.కానీ ఎలాంటి ఫలితం ఉండదు.ఇప్పుడు మేము చెప్పబోయే స్టెప్స్ పాటిస్తే సెలూన్ స్టైల్ ఫేషియల్ మీ ఇంట్లోనే తయారు చేసుకోవచ్చు. అయితే ఎలాంటి పద్ధతులు వాడితే ముఖ సౌందర్యాన్ని పెంచుకోవచ్చో ఇప్పుడు ఇక్కడ చదివి తెలుసుకుందాం.

1. ముఖం శుభ్రపరచడం:ముందుగా ముఖాన్ని బాగా శుభ్రపరచుకోవాలి. మంచి నీటితో ముఖం కడుక్కోవడం, తుడవడం లాంటివి మేకప్ అవశేషాలను తొలగించి వేస్తాయి. ముఖం మీద ఉండే దుమ్ము,ధూళి కణాలను శుభ్రపరచుకోవడానికి చల్లని నీటితో కడిగితే మంచి ఫలితం ఉంటుంది. 2. స్క్రబ్బింగ్ చేయడం:ఇక రెండవ దశ స్క్రబ్బింగ్ చేయడం. దీనినే ఎక్స్ పోలియట్ అని కూడా అంటారు. స్క్రబ్బింగ్ చేయడం వలన చనిపోయిన చర్మ కణాలను తొలగించి, చర్మం ప్రకాశవంతంగా తయారవుతుంది.ఇందుకోసం జిడ్డు చర్మం కలవారు కొద్దిగా కాఫీ పొడి, కొద్దిగా చక్కెర, ఒక టేబుల్ స్పూన్ నిమ్మరసం, ఒక టేబుల్ స్పూన్ బాదం నూనె లను మిశ్రమంలా చేసి ముఖం మీద మునివేళ్లతో వృత్తాకారంలో మర్దన చేయాల్సి ఉంటుంది. ఇలా చేయడం వలన ముఖం మీద ఉన్న మృతకణాలు తొలగిపోయి చర్మం రంధ్రాలు తెరుచుకుంటాయి. అంతేకాకుండా బ్లాక్ హెడ్స్,వైట్ హెడ్స్ తో పాటు మలినాలను కూడా శుభ్రం చేయవచ్చు. 3. మర్దన చేయడం: ముఖాన్ని మసాజ్ చేయకుండా ఫేషియల్ ని పూర్తి చేయలేం. ముఖాన్ని మసాజ్ చేయడం వల్ల ప్రశాంతంగా ఉండడంతో పాటు రక్త ప్రసరణను పెంచి, కండరాల టోన్లను మెరుగుపరచడంలో ఉపయోగపడుతుంది. మసాజ్ చేయడం అంటే మొదటగా గడ్డం కింది భాగం నుండి మొదలుపెట్టి నుదిటి వరకు వ్యతిరేక దిశలో మసాజ్ చేయడం. 4. ఆవిరి పట్టడం: ఒక గిన్నెలో నీటిని పోసి బాగా మరిగించి, అందులో నుండి వస్తున్న ఆవిరిని మన ముఖమంతా పట్టేలా చూడాలి.ఇలా చేయడం వల్ల చర్మం లో నుండి వైట్ హెడ్స్, బ్లాక్ హెడ్స్ ఇంకా ఏమైనా మిగిలి ఉంటే బయటికి రావడం తోపాటు చర్మం తేలికపడుతుంది. 5. మాస్క్ వేయడం:ఈ మాస్క్ వేసుకోవడం వల్ల మలినాలను బయటకు తీసి,ప్రకాశవంతంగా మెరిసేలా చేస్తుంది.మీకు ఇష్టమైన ఫేస్మాస్క్ వేసుకోవచ్చు. మీ వంటగదిలో దొరికే సహజ పదార్థాలను ఉపయోగించి ఫేస్ మాస్కులు తయారు చేసుకోవచ్చు. ఉదాహరణకు: టొమోటోఫేస్ మాస్క్, అలోవెరా, ఓటు మిల్క్, అరటి, బొప్పాయి లాంటి ఫేస్ మాస్కులు మంచిది. 6. టోనింగ్ చేయడం:ముఖంలో టోనింగ్ చాలా ముఖ్యమైనది.టోనింగ్ చేయడం వలన ముఖంపైన రంధ్రాలు మూసుకుపోయి ముఖం నునుపుగా తయారవుతుంది. దీనికి మార్కెట్లో దొరికే టోనర్ లు వాడితే సరిపోతుంది. 7. మాయిశ్చరైజ్ చేయడం:మాయిశ్చరైజ్ లో ముఖానికి చాలా అవసరం.ముఖాన్ని శుభ్రపరిచి,ఆవిరి చేసిన తర్వాత చర్మం ఎండిపోతుంది. తద్వారా ముఖానికి తేమ అవసరం.చివరి దశగా చర్మాన్ని మాయిశ్చరైజ్ చేయడం వల్ల తగిన తేమను నిలుపుకుంటుంది. చేతులను శుభ్రం చేసుకొని ల్యాక్మే పీచ్ మిల్క్ క్రీములు తీసుకొని చేతివేళ్ళతో ముఖమంతా అప్లై చేయాలి. దీనితో ముఖానికి కావలసిన తేమ అంది, ముఖం ప్రశాంతంగా తయారవుతుంది.కళ్లకు కూడా తగినన్ని కంటి క్రీమ్ వాడితే చూడచక్కని అందం మీ సొంతం.

యూనివర్సరీ గిఫ్ట్‌గా..'మూన్' ల్యాండ్



'చుక్కల తెమ్మన్న తీసుకురానా..జాబిల్లిని కూడా నీ ముంగిట్లో నిలబెట్టనా' అంటూ కుర్రకారు ప్రేయసిని ఫిదా చేయడానికి బోలెడు మాటలు చెబుతారు. కానీ, పెళ్లైన తర్వాత ఏదైనా అడిగితే.. కనప్పబుసప్పమనడం సర్వసాధారణమే. అయితే ఓ భర్త మాత్రం తమ పెళ్లిరోజును పురస్కరించుకుని తన భార్య ఎప్పటికీ మర్చిపోలేని బహుమతి ఇచ్చి సర్‌ప్రైజ్ చేశాడు. చుక్కలను, జాబిల్లిని తీసుకు రాకపోయినా..వాటి చెంతనే స్థలం కొని తన బెటరాఫ్‌కు గిఫ్ట్‌గా ఇచ్చాడు. ఇంతకీ ఆ లక్కీ పర్సన్ ఎవరంటే.. రాజస్థాన్‌లోని అజ్మీర్ ప్రాంతానికి చెందిన ధర్మేంద్ర అనీజా, సప్నాఅనిజ 2012, డిసెంబర్ 24న వివాహబంధంతో ఒక్కటయ్యారు. కాగా, ఈ ఏడాది తమ మ్యారేజ్ యానివర్సిరీ సందర్భంగా తన భార్యకు ఏదైనా స్పెషల్ గిఫ్ట్ ఇవ్వాలని భావించిన ధర్మేంద, అందుకోసం ఏకంగా చంద్రమండలంలో మూడు ఎకరాలను కొనేసి ఆమెకు బహుమతిగా ఇచ్చాడు. 'కార్లు, నగలు, బంగ్లాలు అందరూ కొనిస్తారు, కానీ నేనిచ్చే బహుమతి సమ్‌థింగ్ స్పెషల్ ఉండాలనుకున్నాను. నా కానుక నా భార్యకు చిరకాలం గుర్తుండిపోవాలనే ఉద్దేశంతోనే చంద్రుడి మీద ప్లాట్ కొనిచ్చాను. బహుశా చంద్రమండలం మీద స్థలాన్ని కొన్న మొదటి రాజస్థాన్ వ్యక్తిని నేనే అనుకుంటాను. లూనా సొసైటీ ఇంటర్నేషనల్ ద్వారా ఈ స్థలాన్ని కొన్నాను. దీనికి అవసరమైన ప్రక్రియ పూర్తి కావడానికి ఒక సంవత్సరం పట్టింది' అని ధర్మేంద్ర చెప్పుకొచ్చాడు. 'నా భర్త ఇంత గొప్ప బహుమతి ఇస్తారని ఊహించలేదు. చంద్రమండలం స్థలానికి సంబంధించిన సర్టిఫికెట్ చూస్తుంటే నాకిప్పుడు చంద్రుడి మీదే ఉన్నట్లుగా అనిపిస్తోంది. నిజంగా మాటల్లో చెప్పలేనంత ఆనందంగా ఉంది ' అని సప్నా తెలిపింది.

ఇటీవల కాలంలో చంద్రుని మీద స్థలం కొనడం చాలా సాధారణమైంది. 2020లోనే బోధ్ గయాకు చెందిన నీరజ్ కుమార్ అనే బిజినెస్‌మ్యాన్ తన పుట్టినరోజు సందర్భంగా చంద్రునిపై ఓ ఎకరం భూమిని కొన్నాడు. బాలీవుడ్ బాద్‌షా షారుఖ్, దివంగత నటుడు సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ చంద్రమండలంపై భూమిని కొనగా, హైదరాబాద్‌కు చెందిన వ్యాపారవేత్త రాజీవ్ బగాడి 2003లోనే 140 అమెరికా డాలర్లు చెల్లించి ఆన్‌లైన్‌లో చంద్రునిపై 5 ఎకరాల స్థలాన్ని కొనుగోలు చేశారు. మరికొంతమంది సెలెబ్రిటీలు, వ్యాపారవేత్తలు కూడా కొన్నట్లు సమాచారం. అమెరికాలోని న్యూయార్క్‌కు చెందిన 'లూనార్ రిజిస్ట్రీ, లూనార్ ల్యాండ్స్' అనే రెండు కంపెనీలు చంద్రమండలంపై స్థల విక్రయాలు చేస్తున్నాయి. ఈ రెండు కంపెనీలనే కాదు..చంద్ర మండలంపై స్థలాలు, అనేక ఖగోళ పదార్థాలను అమ్ముతామనే వెబ్‌సైట్లు ఎన్నో ఉన్నాయి. అమ్మకాలపై ఇవన్నీ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లను అందిస్తున్నాయి. మరి వాటికి చట్టబద్ధత ఉంటుందా? అంటే చంద్రమండలంపై ఏ దేశానికి హక్కులు ఉండవని 'ఔటర్ స్పేస్ ట్రీటీ' పేర్కొంటోంది.

పెన్నీ ఫార్మింగ్ సైకిల్ రైడ్.. కేరళవాసి రికార్డ్

సైకిల్ అందరికీ తెలిసిన సాధనమే. కానీ పెన్నీ ఫార్మింగ్ సైకిల్ లేదా హై వీలర్ అంటే తెలుసా. ముందు చక్రం చాలా పెద్దదిగా, వెనక చక్రం చిన్నదిగా ఉండే సైకిల్‌నే 'పెన్నీ ఫార్మింగ్' అంటారు. వీటిని మనం ఎక్కువగా 'సర్కస్'లో చూస్తాం. సైకిల్‌కు మొదటి రూపం కూడా ఇదే. 1870–80 కాలంలో వీటి హవా ఉండేది. దీన్ని నడపడం అంతా ఈజీ కాదు. అయితే ఈ హై వీలర్‌ను అవలీలగా నడుపుతూ, గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించాడు తిరువనంతపురానికి చెందిన పీకే కుమార్.

కూతురుకు సైకిల్ కొనివ్వడానికి వెళ్లిన కుమార్, అక్కడి షాపులో షోకేస్‌గా పెట్టిన పెన్నీ ఫార్మింగ్ సైకిల్‌ను చూసి ముచ్చటపడ్డాడు. 1870ల నాటి ఆ సైకిల్‌ను నడిపేందుకు ఏకంగా మేనేజర్‌కు మెయిల్స్ పెట్టి..చివరకు దాన్ని నడపడమే కాకుండా, దాన్ని సొంతం చేసుకున్నాడు కుమార్. 2019లో మొదలైన ఆయన ఫెన్నీ ఫార్మింగ్ రైడింగ్.

.రికార్డుల దిశగా సాగుతోంది. కొద్ది వారాల్లోనే ఆ సైకిల్‌ను నేర్చుకున్న కుమార్, ప్రపంచ రికార్డు సాధనే లక్ష్యంగా..సముద్ర ఉపరితలానికి 1,100 మీటర్ల ఎత్తులో ఉన్న కేరళలోని పొన్‌ముడి హిల్ నుంచి కిందకు దిగుతూ హై వీలర్ రైడింగ్ ప్రాక్టీస్ చేశాడు. అలా కొండ నుంచి కింది వరకు మొత్తంగా 12.7 కిలోమీటర్ల దూరాన్ని కేవలం గంట 13 నిముషాల్లో దిగి ఇటీవలే గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం పొందాడు కుమార్.

ఒకే నిమిషంలో 226 క్లాక్ వైస్, యాంటి క్లాక్ వైస్ హ్యాండ్ రోటేషన్స్ చేసి గతంలోనే ఓ ప్రపంచ రికార్డ్ నెలకొల్పిన కుమార్.. 21.3 కిలోమీటర్లు బ్యాక్ వర్డ్ బ్రెయిన్ సైకిల్(హ్యాండిల్ రైట్‌కు తిప్పితే లెఫ్ట్‌కు వెళుతుంది.. లెఫ్ట్‌కు తిప్పితే రైట్‌కు వెళుతుంది) నడిపి మరో రికార్డు తన ఖాతాలో వేసుకున్నాడు. కుమార్ ఒక్కడే కాదు..కుమార్ భార్య విజయ లక్ష్మి, కూతుర్లు కార్తీక, దేవిక కూడా 'హ్యాండ్ రోటేషన్స్'లో ప్రపంచ రికార్డ్‌లు నెలకొల్పారు. కుమార్ ఫ్యామిలీ కేరళ వాసుల్లో లైఫ్ స్టైల్ డిజార్డర్స్(డయాబెటిస్, కొలెస్ట్రరాల్) రాకుండా ఉండేందుకు రన్నింగ్, హ్యాండ్ రోటేషన్స్, సైక్లింగ్ చేయాలని అవగాహన కల్పిస్తున్నారు.

Edited, Printed Published & Owned by **KUKKLA RAJU**, Printed at: **VARNITHA PRINTING PRESS**, 6 49/99, BEEDI WORKS COLONY, ADLOOR, KAMAREDDY DISTRICT 503111. TELANGANA STATE, Published at 3 22/76, ANNARAM VILLAGE, RAMAREDDY MANDAL, KAMAREDDY DISTRICT 503144, TELANGANA STATE, EDITOR: **KUKKLA RAJU. RNI NO TELTEL/2022/82307** Cell: 9032191112 **Email:** telanganakeratamnewspaper@gmail.com https://telanganakeratam.net



సినిమా



ఆ సీన్స్ చేసేటప్పుడు గందరగోళానికి గురయ్యా

'కథను బట్టి పాత్రలుంటాయి. పాత్రలు పండితేనే కథ పండుతుంది. కాబట్టే పాత్రధారులు సాహసాలకు సిద్ధపడాలి, త్యాగాలు చేయాలి. అలా చేయలేనివాళ్లు ఆర్టిస్టులుగా పనికిరారు.' అంటూ నిర్మొహమాటంగా చెప్పేసింది అందాలభామ అంజలి. తాజాగా 'బహిష్కరణ' వెబ్‌సిరీస్‌తో ప్రేక్షకుల ముందుకొచ్చిన అంజలి.. ఓ ఇంటర్వ్యూలో కథలో పాత్రల ప్రాముఖ్యం గురించి, తన కెరీర్ గురించి, 'బహిష్కరణ'లో చేసిన ఇంటిమేట్ సీన్స్ గురించి ఆసక్తికరంగా మాట్లాడింది.'సినిమా మీద ప్రేమతో ఈ రంగంలోకి వచ్చాను. నటన నాకు చాలా నేర్పింది. పాత్ర ప్రాధాన్యతను బట్టి నేను చేసిన హోమ్ వర్క్ నన్ను మనిషిగా మరోస్థాయిలో నిలబెట్టింది. ఓ పాత్ర కోసం మార్షల్ ఆర్ట్స్ నేర్చుకున్నాను. ఓ పాత్ర కోసం డ్యాన్స్ నేర్చుకున్నాను. రీసెర్చ్ చేస్తూ ఉంటే జ్ఞానం ఆటోమేటిగ్గా పెరుగుతుందికదా. అందులో భయంకరమైన కష్టాలను అనుభవించిన సందర్భాలూ ఉన్నాయి. 'నవరస' అనే సిరీస్ చేసినప్పుడు కాస్ట్యూమ్స్ కారణంగా కొన్ని గంటలపాటు వాష్‌రూమ్‌కు కూడా వెళ్లలేదు. ఆ నరకం వర్ణనాతీతం.' అని తెలిపింది అంజలి. 'బహిష్కరణ'లో ఇంటిమేట్ సీన్స్ గురించి మాట్లాడుతూ 'నా లైఫ్‌లో అలాంటి సీన్స్ చేయడం ఇదే ప్రథమం. చేసేటప్పుడు కొంచెం గందరగోళానికి గురయ్యాను. నా పరిస్థితిని గమనించి, లొకేషన్‌లో ఉన్న వాళ్లందర్నీ బయటకు పంపి ఆ సీన్స్ తీశారు. పాత్రకోసం చేశాను. అది నటిగా నాధర్మం. అలాగే 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి'లోని నా పాత్ర కోసం కూడా చాలా కష్టపడ్డా. పాత్రకైతే న్యాయం చేయగలంకానీ.. ఫలితం మన చేతిలో ఉండదు కదా.' అంటూ చెప్పకొచ్చింది అంజలి.

భాగ్యనగరి నుంచి పొల్లాచ్చికి పయనం!

వెంకటేశ్ కథానాయకుడిగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఓ చిత్రం రూపొందుతోంది. 'ఎఫ్ 2', 'ఎఫ్ 3' సినిమాల తర్వాత ఈ ఇద్దరి నుంచి వస్తున్న హ్యాట్రిక్ సినిమా ఇది. దిల్‌రాజు సమర్పణలో శిరీష్ నిర్మిస్తున్నారు. మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేశ్ కథానాయికలు. రాజేంద్ర ప్రసాద్, సాయికుమార్, విటి గణేశ్ తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమా ఇటీవలే హైదరాబాద్‌లో తొలి షెడ్యూల్‌ను పూర్తి చేసుకున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు రెండో షెడ్యూల్‌ను ప్రారంభించేందుకు చిత్ర బృందం సన్నాహాలు చేస్తోంది. ఈ కొత్త షెడ్యూల్ ఆగస్టు 9 నుంచి పొల్లాచ్చిలో మొదలు కానుందని సమాచారం. దాదాపు నెల పాటు సాగే ఈ షెడ్యూల్‌లో వెంకటేశ్‌తో సహా ప్రధాన తారాగణమంతా పాల్గొననుంది. హీరో.. అతని మాజీ ప్రేయసి.. అందమైన భార్య.. ఈ మూడు పాత్రల చుట్టూ తిరిగే ఆసక్తికర కథాంశంతో ట్రయాంగిల్ క్రైమ్ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా రూపొందనుంది. ఇది వచ్చే ఏడాది సంక్రాంతి సందర్భంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. శరవేగంగా 'రానా నాయుడు 2': అమెరికన్ టీవీ సిరీస్ 'రే డోనోవన్'కి రీమేక్‌గా భారతీయ ప్రేక్షకులను అలరించిన సిరీస్ 'రానా నాయుడు'. క్రైమ్ యాక్షన్ డ్రామాగా మంచి విజయాన్ని అందుకున్న ఈ సిరీస్‌లో తండ్రీకొడుకులుగా అగ్రకథానాయకుడు వెంకటేశ్, రానా కనిపించి ఆకట్టుకున్నారు. పది ఎపిసోడ్స్‌తో విడుదలైన ఈ సిరీస్‌ని కరణ్ అన్షుమాన్, సుపర్ణ్ వర్మ రూపొందించారు. గతేడాది నెట్‌ఫ్లిక్స్‌లో విడుదలైన ఈ సిరీస్‌కి కొనసాగింపుగా 'రానా నాయుడు సీజన్ 2'ను ప్రకటించిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ ప్రాజెక్టు చిత్రీకరణ శరవేగంగా జరుగుతున్నట్లు ఓ వీడియో ద్వారా ప్రకటించింది నెట్‌ఫ్లిక్స్ సంస్థ.

ఈ సినిమా నాకు ఓ అరుదైన అవకాశం

'మన ఆలోచనల్లోని అంతర్యుద్ధాన్ని ఇప్పటివరకూ ఎవ్వరూ తెరపై చూపించలేదు. తొలిసారి ఆ తరహా ప్రయత్నం మేం చేశాం" అన్నారు రక్షిత్ అట్లూరి. నన్ను ప్రేక్షకులకు మరింత దగ్గర చేసే చిత్రం అవుతుందన్నారు. ఆయన కథానాయకుడిగా రూపొందిన చిత్రం 'ఆపరేషన్ రావణ్'. ఆయన తండ్రి వెంకట సత్య దర్శకత్వం వహించారు. ధ్యాన్ అట్లూరి నిర్మాత. ఈ చిత్రం ఈ నెల 26న ప్రేక్షకుల ముందుకొస్తోంది. ఈ సందర్భంగా రక్షిత్ అట్లూరి మంగళవారం హైదరాబాద్‌లో విలేకర్లతో ముచ్చటించారు. "తండ్రి దర్శకత్వంలో నటించే అవకాశం ఎంతమంది పిల్లలకి వస్తుంది? ఆ అరుదైన అవకాశం ఈ సినిమాతో నాకు దొరికింది. 'పలాస' చేస్తున్నప్పటి నుంచీ నాన్నకు దర్శకత్వం అంటే ఆసక్తి. సినిమా అంటే తపన. అన్నీ తెలుసుకునే దర్శకత్వంలోకి వచ్చారు. 'పలాస' తర్వాత మా సంస్థలో ఎలాంటి సినిమా చేయాలనే చర్చ మొదలైనప్పుడు వచ్చిన ఆలోచనే 'ఆపరేషన్ రావణ్'. నేటితరం ప్రేక్షకులకు నచ్చే ఓ మంచి థ్రిల్లర్ సినిమా నిర్మిస్తే బాగుంటుందని రంగంలోకి దిగాం. కథ అనుకున్న తర్వాత సెట్స్‌పైకి వెళ్లడానికి కావల్సినంత సమయం దొరికింది. పక్కాగా స్క్రిప్ట్ సిద్ధం అయ్యాక సెట్‌కి వెళ్లాం. నేను ఇందులో ఆనంద్ శ్రీరామ్ అనే టీవీ రిపోర్టర్ పాత్రలో కనిపిస్తా. ఒకే సినిమాలో కథానాయకుడిగా, ప్రతినాయకుడిగా నటించాలనే కోరిక ఉండేది. ఆ ప్రయత్నం ఈ సినిమాతో ఏ మేరకు నెరవేరిందనేది తెరపై చూసి తెలుసుకోవల్సిందే". "పలాస' తర్వాత అన్నీ సీరియస్ పాత్రలే వస్తున్నాయేమిటనే భయం నాలోనూ కలిగింది. కానీ 'ఆపరేషన్ రావణ్', 'శశివదనే' సినిమాలు నన్ను కొత్తగా చూపించబోతున్నాయి. వీటిలో భిన్నమైన ప్రేమకోణం కూడా ఉంటుంది.

మాకు ఎప్పుడో పెళ్లైపోయింది!

అవికా గోర్.. చిన్నారి పెళ్లి కూతురు సీరియల్ తో విపరీతముగా పాపులర్ అయ్యింది ఈ చిన్నది. హిందీతో పాటు తెలుగులోనూ ఈ సీరియల్ సూపర్ హిట్ అవ్వడంతో మన దగ్గర కూడా మంచి క్రేజ్ సొంతం చేసుకుంది ఈ చిన్నది.అవికా గోర్.. చిన్నారి పెళ్లి కూతురు సీరియల్ తో విపరీతముగా పాపులర్ అయ్యింది ఈ చిన్నది. హిందీతో పాటు తెలుగులోనూ ఈ సీరియల్ సూపర్ హిట్ అవ్వడంతో మన దగ్గర కూడా మంచి క్రేజ్ సొంతం చేసుకుంది ఈ చిన్నది. అవికా గోర్.. హీరోయిన్ గా ఉయ్యాలా జంపాల అనే చేసింది. రాజ్ తరుణ్ హీరోగా నటించిన ఈ మంచి విజయం సాధించింది. ఆతర్వాత మరోసారి రాజ్ తరుణ్ తో చూపిస్త మామ అనే చేసి హిట్ అందుకుంది. ఆతర్వాత వరుసగా లు చేస్తూ తెలుగులో మంచి క్రేజ్ తెచ్చుకుంది. ప్రస్తుతం తెలుగుతో పాటు బాలీవుడ్ లోనూ లు చేస్తుంది ఈ చిన్నది. ఈ క్రమంలో అవికా గోర్ పెళ్లి గురించి ఓ ఆసక్తికర వార్త చక్కర్లు కొడుతోంది. గతంలో అవికా ఓ కుర్రాడితో చట్టపట్టాలేసుకు తిరిగింది. దాంతో ఈ అమ్మడి పెళ్లి పై చాలా రూమర్స్ వచ్చాయి. వీటి పై తాజాగా స్పందించింది అవికా. ఆమె మాట్లాడుతూ.. మిలింద్ , నేను 4 సంవత్సరాలుగా డేటింగ్‌లో ఉన్నాం అని తెలిపింది. అలాగే అతను ఓ కామన్ ఫ్రెండ్ ద్వారా పరిచయం అయ్యాడు.. ఇండస్ట్రీవాడు కాదు. . ముందు మేము ఫ్రెండ్స్ లా ఉన్నామా ఆతర్వాత అతను నాకు ప్రపోజ్ చేశాడు. మా ఇద్దరి అభిప్రాయాలు ఒక్కటి కావడంతో నేను కూడా ఓకే చెప్పాను. మిలింద్ చాలా మంచి వాడు. నా దృష్టిలో మానసికంగా మా ఇద్దరికి పెళ్లైంది. మేము ఎప్పుడైనా పెళ్లి చేసుకుంటాం అని తెలిపింది.

Edited, Printed Published & Owned by **KUKKLA RAJU**, Printed at: **VARNITHA PRINTING PRESS**, 6 49/99, BEEDI WORKS COLONY, ADLOOR, KAMAREDDY DISTRICT 503111. TELANGANA STATE, Published at 3 22/76, ANNARAM VILLAGE, RAMAREDDY MANDAL, KAMAREDDY DISTRICT 503144, TELANGANA STATE, EDITOR: **KUKKLA RAJU**. **RNI NO TELTEL/2022/82307** Cell: 9032191112 **Email:** telanganakeratamnewspaper@gmail.com https://telanganakeratam.net